PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 330 | విజయవాడ, శనివారం 1 జులై 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Saturday 1 July 2023 | Rs

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా 1.17 కోట్ల మందికి సేవలు

- మూడేళ్లలో 19 లక్షల గిరిజనులకు సికెల్ సెల్ పరీక్షలు
- నాలుగు లక్షల ర్యాపిడ్ కిట్లు కొనుగోలు
- 'ప్రజాశక్తి'తో కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్

లోపలి పేజీలో..

బుట్టాయగూడెం నుంచి జంగారెడ్డిగూడెనికి వస్తున్న మహా పాదయాత్ర అగ్ర భాగాన సిపిఎం నాయకులు గఫూర్, శ్రీనివాసరావు, సీతారాం, నాగేశ్వరరావు, జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.ఈశ్వరయ్య

లోపలి పేజీలో..

మహా ధర్నాలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు. చిత్రంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, మధు, కృష్ణయ్య తదితరులు

'పంటల బీమా'ను సక్రమంగా అమలు చేయాలి

సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేదెన్నడు?
మహాధర్నాలో ఎపి రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో అధిక వర్షాలతో లక్షల ఎకరాల్లో పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన ప్రతి రైతుకూ పంటల బీమా పథకాన్ని వర్తింపజేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న, పొగాకుతోపాటు అనేక రకాల పంటలు దెబ్బతిన్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేలకోట్ల మేర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం నామ్‌కే వాస్తేగా రూ.1,117 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుంటే కుదరదని రైతు సంఘం పేర్కొంది. ఇన్‌పుట్ సబ్సిడీ ఆహార పంటలకు ఎకరాకు రూ.10వేలు, వాణిజ్య పంటలకు రూ.25వేలకు పెంచాలని నేతలు డిమాండ్ చేశారు. భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం, పంట నష్టపరిహారాలు, సాగునీటి ప్రాజెక్టులు, విత్తనాలు, ఎరువులు, పంటరుణాలు, వడ్డీ రాయితీలతో పాటు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడలో జరిగిన మహా ధర్నా డిమాండ్ చేసింది.

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన మూడు నల్లచట్టాలను రైతులు వీరోచితంగా తిప్పికొట్టారన్నారు. ఉద్యమాల ద్వారానే రైతు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్పొరేట్లకు మేలు చేయడం కోసమే స్మార్ట్ మీటర్లను తీసుకొస్తున్నారని అన్నారు. సిఎం గతంలో హామీ ఇచ్చిన ప్రకారం సొసైటీల పరిధిలోని పాడిరైతులకు లీటరుకు రూ.4 చొప్పున బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అఖిలభారత కిసాన్‌సభ సహాయ కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించని జగన్ ప్రభుత్వానికి ప్రజలు, రైతులు త్వరలోనే బుద్ధిచెబుతారన్నారు. అన్ని రకాల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యాన పంటలకు సబ్సిడీపై పరికరాలు, నష్టపరిహారాలు, మద్దతు ధర, పంటల బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాజ్యసభ మాజీ సభ్యులు పి మధు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పాలన గొంతు కోసి మంచి చొక్కా తొడిగినట్లుగా ఉందన్నారు. వ్యవసాయ, మోటార్లకు మీటర్లు బిగించి, రైతులపై విద్యుత్తు ఛార్జీల అధిక భారం మోపుతున్నారన్నారు. కేంద్రం, రాష్ట్రం రెండూ కలిసి రాష్ట్ర ప్రజలపై వేలకోట్ల భారాన్ని మిగతా 2లో

చిన్న మొత్తాలపై వడ్డీ రేట్ల పెంపు

హైదరాబాద్ : చిన్న మొత్తాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగియనున్న త్రైమాసికానికి గాను చిన్న మొత్తాలపై వడ్డీ రేట్లను సవరించింది. ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్ల (ఆర్‌డి)పై గరిష్టంగా 0.3 శాతం మేర పెంచింది. పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన లాంటి కీలక పథకాలపై వడ్డీ రేట్లను పెంచకపోవడం గమనార్హం. పోస్టు ఆఫీసుల్లో అందించే ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్‌పై వడ్డీ రేటు 6.2 శాతం నుంచి 6.5 శాతానికి పెరిగింది. ఏడాది కాలవ్యవధి కలిగిన టర్మ్ డిపాజిట్‌పై వడ్డీ రేటు 0.1 శాతం పెంచడంతో 6.9 శాతానికి చేరింది. రెండేళ్ల టర్మ్ డిపాజిట్ పైనా 0.1 శాతం వడ్డీ పెంచారు. దీంతో వడ్డీ రేటు 7 శాతానికి పెరిగింది. మూడేళ్ళు, ఐదేళ్ల కాలపరిమితి డిపాజిట్లపై ఇచ్చే వడ్డీ రేట్లను మార్చలేదు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్‌ఎస్‌సి) డిపాజిట్లపై వడ్డీ రేట్లను యథాతథంగా 7.7 శాతంగా, సుకన్య సమృద్ధిపైనా ప్రస్తుతమున్న 8 శాతాన్ని కొనసాగించాలని ఆర్థిక శాఖ నిర్ణయించింది. సీనియర్ సిటిజన్స్ పథకం, కిసాన్ వికాస్ పత్ర (కెవిఎస్)లపై వరుసగా 8.2 శాతం, 7.5 శాతం వడ్డీ రేటు అమల్లో ఉండనుంది. నెలసరి ఆదాయ పథకాలపై వడ్డీ రేటును మార్చకుండా.. 7.4 శాతంగా కొనసాగించారు. ఇంతక్రితం జనవరి - మార్చి, ఏప్రిల్ - జూన్ త్రైమాసికాల్లోనూ వడ్డీ రేట్లలో పెంపుదల ఉంది.

సాహితీ ఫార్మాలో పేలుడు

ఇద్దరు కార్మికులు దుర్మరణం
సాయంత్రం వరకు అదుపులోకి రాని మంటలు

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి, రాంబిల్లి విలేకరి, అమరావతి బ్యూరో

సాహితీ ఫార్మాలో పేలుడుతో ఎగిసిపడుతున్న మంటలు

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని సాహితీ ఫార్మా యూనిట్-1లో శుక్రవారం ఉదయం రియాక్టర్ పేలిన ఘటనలో ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. ఐదుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మిగిలిన 28 మంది కార్మికులూ పరుగున బయటకు రావడంతో ప్రాణాలతో బయటపడ్డారు. క్షతగాత్రులు విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. తోటి కార్మికుల కథనం ప్రకారం... సాహితీ ఫార్మాలో ఎ-షిఫ్ట్‌లో 35 మంది పనిచేస్తున్నారు.

సాల్వెంట్ లోడింగ్ సందర్భంగా ప్రొడక్షన్ బ్లాక్ వద్ద రియాక్టర్ పేలడంతో పెద్ద ఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో మంటలు వ్యాపించాయి. ఆ ప్రాంతంలో పనిచేస్తున్న ఏడుగురు మంటల్లో చిక్కుకొని తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పరిస్థితి విషమంగా ఉన్న అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జంగాలపాలేనికి చెందిన పైలా సత్తిబాబు (35), విజయనగరం జిల్లాకు చెందిన ఉప్పాడ తిరుపతిరావు (38)లను విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వారు మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన వారిలో నలుగురిని కిమ్స్ ఆస్పత్రికి, ఒకరిని అచ్యుతాపురంలోని ప్రయివేట్ ఆస్పత్రికి తొలుత తీసుకెళ్లారు. ఆ తర్వాత ఐదుగురిని కూడా విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. వారిలో భువనేశ్వర్‌కు చెందిన రామేశ్వర్, అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం రేబాకకు చెందిన సాగిరెడ్డి రాజబాబు, నక్కపల్లికి చెందిన శంబంగి అప్పారావు, పంచదార్లకు చెందిన సింగంశెట్టి నూకినాయుడు పరిస్థితి విషమంగా ఉంది. కొండకొప్పాకకు చెందిన తిరుపతిరావు ఐసియులో చికిత్స పొందుతున్నారు. వారిని కెజిహెచ్‌లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియోను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించినట్లు తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు.

భయాందోళనలో స్థానికులు

సాహితీ ఫార్మాలో పేలుడుతో వ్యాపించిన మంటలు, పొగతో సమీప పరిశ్రమల కార్మికులు, లాలం కోడూరు, పూడిమడక గ్రామల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసినా అదుపులోకి రాలేదు. ఒక్కో రియాక్టర్ దశలు దశలుగా పేలుతుండడంతో సమీప ప్రాంతానికి వెళ్లి మంటలు నియంత్రించడం అగ్నిమాపక సిబ్బందికి సాధ్యం కాలేదు. ఈ క్రమంలోనే ఫైర్ నియంత్రణలో భాగంగా ట్యాంకు వాల్వ్ మూసివేయడానికి చేస్తున్న ప్రయత్నంలో అగ్నిమాపక సిబ్బంది నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, కలెక్టర్ రవిపట్నాన్ శెట్టి, ఎస్‌పి మురళీకృష్ణ, ఆర్‌డిఒ చిన్నికృష్ణ తదితరులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇచ్చేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి నేతృత్వంలో ఎఎస్‌పి, అనకాపల్లి డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ, అనకాపల్లి ఆర్‌డిఒతో కమిటీని కలెక్టర్ రవిపట్నాన్ శెట్టి ఏర్పాటు చేశారు.

మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి : సిపిఎం

సాహితీ ఫార్మాలో పేలుడులో ఇద్దరు కార్మికులు మృతి చెందడం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, మృతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అచ్యుతాపురం, పరవాడ సెజ్‌లలోని ఫార్మా కంపెనీల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని నివారించే చర్యలు చేపట్టకపోవడం గర్హనీయమని పేర్కొన్నారు. పరిశ్రమలు, పని ప్రదేశాల్లో ప్రమాదాల మిగతా 2లో

ఢిల్లీ ఆర్డినెన్స్‌పై సుప్రీంలో ఆప్ పిటీషన్

న్యూఢిల్లీ: ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలపై కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని ఆమాద్మీ పార్టీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో శుక్రవారం సవాలు చేసింది. ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగవిరుద్ధమని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 239 ఎఎ ప్రకారం ఎన్నికైన ప్రభుత్వానికి ఉన్న అధికారాలను లెఫ్టినెంట్ గవర్నర్‌కు చెందేలా ఎలాంటి సవరణ చేయరాదని పిటిషన్‌లో ఆప్ పేర్కొంది. దేశరాజధానిలోని ఐఎఎస్, డిఎఎన్‌ఐపిఎస్ అధికారుల బదిలీలు, నియామకాల అధికారాన్ని లెఫ్టినెంట్ గవర్నర్‌కు వర్తింపజేస్తూ మే 19న కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ కేంద్రం ఈ ఆర్డినెన్స్ తెచ్చిందని పిటీషన్‌లో ఆప్ ఆరోపించింది.

సుప్రీంకోర్టు ఇటీవల తీర్పులో పోలీసులు, ప్రజాభద్రత, భూములు మినహా మిగిలిన అన్ని సర్వీసులను ఎన్నికైన ప్రభుత్వానికి అప్పగించాలంటూ ఆదేశాలిచ్చింది. అయితే ఈ తీర్పు ఇచ్చిన వారానికే కేంద్రం ఈ ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. పార్లమెంటులో ఈ ఆర్డినెన్స్ చట్టరూపం దాల్చకుండా చేయాలని ఆప్ ప్రయత్నం చేస్తుంది. ఇందుకోసం ప్రతిపక్ష పార్టీల మద్దతూ కోరుతుంది. అలాగే, జూలై 3 నుంచి ఈ ఆర్డినెన్స్ ప్రతులను తగులబెట్టడం ద్వారా తమ ఆందోళనను ముందుకు తీసుకువెళ్లాలని కూడా ఆప్ భావిస్తుంది.

గవర్నర్ లేఖను పట్టించుకోనక్కర్లేదు

మంత్రిని తొలగించే అధికారం ఆయనకు లేనేలేదు : స్పష్టం చేసిన తమిళనాడు సిఎం స్టాలిన్

చెన్నై : మంత్రి సెంథిల్ బాలాజీని మంత్రివర్గం నుంచి తొలగిస్తున్నట్లు (ప్రస్తుతానికి అబేయన్స్‌లో ఉంచినట్లు) గవర్నరు ఆర్‌ఎన్ రవి పంపిన లేఖను పట్టించుకోరాదని, అసలు మంత్రిని తొలగించే అధికారం ఆయనకు లేనే లేదని ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ శుక్రవారం స్పష్టం చేశారు. గవర్నరు చర్య చట్టం దృష్టిలో ఎంతమాత్రం సమర్థించుకోడానికి వీలులేనిదని ఆయన అన్నారు. గురువారం సాయంత్రం మంత్రి సెంథిల్ బాలాజీని మంత్రివర్గం నుంచి డిస్మిస్ చేస్తున్నానని, ఇది తక్షణమే అమల్లోకి వస్తుందంటూ గవర్నర్ ఏకపక్షంగా ఒక డిక్రీ జారీ చేశారు. దానిపై తీవ్ర విమర్శలు రావడంతో రాత్రి బాగా పొద్దుపోయాక ఆ ఉత్తర్వును వెనక్కి తీసుకుం టున్నానని ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ ద్వారా తెలియజేశారు. తరువాత ఒక వివరణ ఇస్తూ దీనిపై అటార్నీ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రి సలహా ఇచ్చినందున, ఈ డిస్మిస్ ఆర్డర్‌ను అబేయన్స్ (నిలుపుదల) లో పెడుతున్నానని

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తమిళనాడు ఆర్థిక మంత్రి తంగమ్ తెన్నరసు. చిత్రంలో ఎస్ రేగుపతి, పి. విల్సన్

గవర్నరు వివరణ ఇచ్చారు. గవర్నరు అధికారానికి సంబంధించి 1979లో డిఎంకె రాజ్యసభ సభ్యులు పి విల్సన్, న్యాయ శాఖ మంత్రి రేగుపతి మధ్య వివా దంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ సందర్భంగా గవర్నరుకు గుర్తు చేశారని రాష్ట్ర మంత్రి తిన్నారసు తెలిపారు. మంత్రిమండలి నుంచి మంత్రిని తొలగించాలన్నా, మంత్రి మండలిలోకి ఎవరినైన తీసుకోవాలన్నా అది ముఖ్యమంత్రి విచక్షణాధికారం కిందికే వస్తుందని సుప్రీం పేర్కొన్న విషయాన్ని స్టాలిన్ తెలియజేశారని ఆయన అన్నారు. సెంథిల్‌బాలాజీ మిగతా 7లో

తమిళనాడు గవర్నర్‌ను తొలగించండి

- సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో

ఇండియా న్యూస్ నెట్‌వర్క్ (ఐఎన్ఎన్)

న్యూఢిల్లీ : తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీని రాష్ట్ర మంత్రివర్గం నుంచి డిస్మిస్ చేస్తూ ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి ఏకపక్షంగా తీసుకున్న చర్యను సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం, ముఖ్యమంత్రి సిఫారసు లేకుండా మంత్రిని తొలగించే అధికారం గవర్నరుకు లేదని పొలిట్‌బ్యూరో శుక్రవారం నాడిక్కడ విడుదలజేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. గవర్నరు ఆర్‌ఎన్‌రవి రాష్ట్ర రాజకీయాల్లో చీటికి మాటికి తలదూర్చుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సాఫీగా పనిచేసుకోనీయకుండా అడ్డుపడుతున్నారని పొలిట్‌బ్యూరో విమర్శించింది. తాజాగా మంత్రిని డిస్మిస్ చేయడం, తరువాత దానిని అబేయన్స్ (నిలిపిఉంచడం)లో పెట్టినా గవర్నరు పదవిలో కొనసాగడానికి ఆయన అనర్హుడని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. కావున గవర్నం ఆర్ ఎన్ రవిని రాష్ట్రపతి వెంటనే రీకాల్ చేయాలని (వెనక్కి పిలవాలని) పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

రాజీ'డ్రామా'

- మణిపూర్‌లో బిజెపి పొలిటికల్ మైండ్‌గేమ్
- సిఎం రాజీనామా అంటూ వార్తలు
- అలాంటిదేమీ లేదని బీరెన్‌సింగ్ ట్వీట్

లోపలి పేజీలో..

రెచ్చిపోయిన గోగూండాలు

- ఆవులను ఎత్తుకెళ్తున్నారంటూ త్రిపురలో మూకదాడి
- గాయాలతో బాధితుడి మృతి

భారాలు రద్దు చేయకపోతే మరో విద్యుత్ ఉద్యమం

- ధర్నాల్లో వామపక్ష నేతలు
- పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని
- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీల భారాలను రద్దు చేయకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదని ధర్నాలో వామపక్ష నేతలు హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల అదనపు భారాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించాలని కోరుతూ వామపక్షాలు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టాయి. పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ప్రజలపై భారాలు వేయొద్దని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయొద్దని మహాధర్నాలో నినాదాలు చేశారు. విజయవాడలోని ఎపి సిపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం సంస్కరణల ఫ్యాన్ తిప్పుతూ ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతున్నాయని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని నాశనం చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లలో రూ.20 వేలకోట్ల భారాలను

విజయవాడలోని ఎపి సిపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు, కార్యకర్తలు

జగన్మోహన్‌రెడ్డి ప్రజలపై వేశారని విమర్శించారు. అదానీ, అంబానీల కోసమే స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నా రని తెలిపారు. వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేసినట్లే ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే కుట్రలో భాగంగానే వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. ప్రజలపై మోపిన భారాలు రద్దు చేయ కపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు పోలారి మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విద్యుత్ సంస్కర ణలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. జగన్మోహన్‌రెడ్డి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి వారసుడిగా కాకుండా మోడీకి వారసుడిగా విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి కాశీనాథ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో విద్యుత్ షాక్‌లతో జగన్ ఇంటికెళ్లడం ఖాయమని అన్నారు. ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి తులసీదాస్, నాయకులు డివి కృష్ణ, సిపిఐ నాయకులు మిగతా 2లో

పోలవరం సంఘీభావ నిధికి విరివిగా విరాళాలివ్వండి

- సిఐటియు పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో జరుగుతున్న పోరాటానికి అండగా నిలిచేందుకు అవసరమైన నిధిని అందించేందుకు కార్మికవర్గం ముందుకు రావాలని సిఐటియు పిలుపునిచ్చింది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు ముంపులో రైతులు, వ్యవసాయ కార్మికులు సర్వం కోల్పోతున్నారని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం 11 శాతం మందికే పునరావాసం కల్పించారంటే నిర్వాసితుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి అవగతమవుతోందన్నారు. జులై 1న రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, సాధారణ ప్రజల నుండి కనీసంగా రూ.10 లేదా అంతకంటే ఎక్కువ వసూలు చేసి పోలవరం నిర్వాసితులకు అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో సిఐటియు, దాని అనుబంధ సంఘాల్లోని కార్మికవర్గం అంతా జులై 1న నిధి సేకరణలో పాల్గొని కార్మిక, కర్షక ఐక్యతను చాటాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వైసిపి ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని వైసిపి ప్రధాన కార్యదర్శి వి విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ అనుబంధ విభాగాల నాయకులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు అర్హత ఉండి ఏదైనా చిన్న చిన్న కారణాలతో ఆగిపోయిన వారికి లబ్ధి చేకూర్చాల్సిన బాధ్యత మనందరిపైనా వుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జులై 1 నుండి మండల స్థాయి అధికారులు ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో పార్టీ కార్యకర్తలు క్రియాశీలకంగా వుండాలని కోరారు. సురక్ష క్యాంపెయినింగ్ సమయంలో పథకాలు లేదా పత్రాలకు సంబంధించి తమకు ఎలాంటి సమస్యలు లేవని ప్రజలు చెబితే సిఎంతో వారు ప్రశంసలు పంచుకునేలా థాంక్యూ జగనన్న' అని టైప్ చేసి 9052690526 నెంబరుకు ఎస్ఎంఎస్ పంపించేలా చూడాలని కోరారు. అనుబంధ విభాగాల పటిష్టతతోనే పార్టీ బలోపేతం చేసుకోగలమని విజయసాయి రెడ్డి అన్నారు. ఇందు కోసం ఖాళీగా వున్న అనుబంధ విభాగ కమిటీల ప్రతిపాదనలను జులై మూడు లోపు తప్పనిసరిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపాలని కోరారు.

11 మంది అరెస్టు

- రూ.40 లక్షలు, 4 వాహనాలు స్వాధీనం
- బనగానపల్లె కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా బనగానపల్లె ప్రముఖ మైనింగ్ వ్యాపారి కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించారు. కిడ్నాప్ ముఠాలో 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ.40 లక్షలు, నాలుగు వాహనాలు, మూడు సెల్ ఫోన్లు ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పి కె రఘువీర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... జూన్ 5న బనగానపల్లెకు చెందిన మైనింగ్ వ్యాపారి వినాయక్ రెడ్డితోపాటు తన కుమారుడు భారత్ రెడ్డి, డ్రైవర్ సాయినాథ్ రెడ్డిలను బేతంచెర్ల మండలం సీతారామపురం మెట్ట వద్ద ఓ ముఠా కిడ్నాప్ చేసింది. వినాయక్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి నుండి రూ.నాలుగు కోట్లు కిడ్నాపర్లు వసూలు చేశారు. కిడ్నాపర్లకు డబ్బులు ఇచ్చినా తన వారిని వదలిపెట్టక పోవడంతో నాగిరెడ్డి బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఎస్పి ఆదేశాల మేరకు పోలీసులు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం అనంతపురం, బాగేపల్లి చిక్‌బల్లాపూర్, బెంగళూరు, కోలార్, మైసూర్, తుమ్కూర్ తదితర ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నెల 29న గుత్తి మండలం బాట సుంకులమ్మ గుడివద్ద సురేష్‌ను అదుపులోకి తీసుకోని విచారించగా చేసిన నేరం ఒప్పుకున్నాడు. అనంతపురం జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం కోన మల్లికార్జున స్వామి గుడికి వెళ్లే రస్తాలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన శ్రీనివాస్, ఖలందర్, అజయ్, విజయ్, భార్గవ్, ప్రభు, ప్రకాష్, జివన్ రంజిత్ కుమార్‌లను, ఉమ్మడి అనంతపురం జిల్లాకి చెందిన రవి కుమార్, రంజిత్ కుమార్‌లను అదుపులోనికి తీసుకొని విచారించారు. చేసిన నేరాన్ని అంగీకరించారని ఎస్పి తెలిపారు.

మరో విద్యుత్ ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నగరంలోని సీతమ్మధారలోగల ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి అదనపు రుణాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణలను అమలు చేసేందుకు జగన్ సర్కారు అంగీకరించడం దురదృష్టకరమన్నారు. విద్యుత్ ఛార్జీలను ఎడాపెడా పెంచేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల కోసం అదానీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడం దారుణమన్నారు. ధర్నాలో సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు పాల్గొన్నారు. ధర్నాకు ముందు సీతమ్మధార నుంచి ఇపిడిసిఎల్ కార్యాలయం వరకూ నిరసన ప్రదర్శన చేపట్టారు. పెందుర్తి, గాజువాక, అనకాపల్లిలో నిరసనలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొయ్యూరులో ధర్నా చేశారు. తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు బాలకాశి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం గుంటూరు, పల్నాడు, తూర్పుగోదావరి, కాకినాడ, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కారణల చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను రద్దు చేయాలని నినదించారు. అనంతరం అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఏలూరులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేశారు.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా

1.17 కోట్ల మందికి సేవలు

- మూడేళ్లలో 19 లక్షల గిరిజనులకు సికెల్ సెల్ పరీక్షలు
- నాలుగు లక్షల ర్యాపిడ్ కిట్లు కొనుగోలు
- 'ప్రజాశక్తి'తో కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూ ఆయన మాటల్లోనే...

దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచి సత్ఫలితాలు అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఈ కాన్సెప్ట్ ద్వారా 1.17 కోట్ల మందికి వైద్యసేవలందాయి. ప్రతి పిహెచ్‌సికి ఇద్దరు డాక్టర్లవంతున వెయ్యి మందిని ప్రభుత్వం రిక్రూట్ చేసింది. తొలుత చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు బ్లడ్ శాంపిల్ తీసి వారిలో బిపి, షుగర్ ఉన్న వాళ్లను గుర్తించి వారి కోసం ప్రత్యేకంగా హెల్త్ ఐడి క్రియేట్ చేశాం. ఐడిలో నమోదు చేసిన వివరాలు ఫ్యామిలీ డాక్టర్ సెల్‌కు సమాచారం వస్తుంది. డాక్టర్ ఆయా గ్రామానికి వెళ్లినప్పుడు బిపి, షుగర్ ఉన్న వాళ్లకు మందులు అందిస్తారు. మెటర్నిటీ హెల్త్ ఉన్న వాళ్లను పరిశీలించడం, ఆయా గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను డాక్టర్లు సందర్శిస్తారు. అనీమియా ఉన్న పిల్లలకు రెగ్యులర్‌గా టీచర్లు సక్రమంగా మందులు ఇస్తున్నారా లేదా? అనేది డాక్టర్లు పరిశీలిస్తారు. పిహెచ్‌సిల్లో ఎంతమంది సిబ్బంది ఉన్నారా లేదా? అనేది మానిటరింగ్ చేస్తూ నెలకోసారి ఆడిట్ చేస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో సికెల్ సెల్ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి 0 నుంచి 40 వయసు గల గిరిజనులకు 19 లక్షల మందికి సికెల్ సెల్, సికెల్ సెల్ డిసీజ్ నిర్ధారణ పరీక్షలు చేయనున్నాం. ర్యాపిడ్ కిట్స్ ఈ సంవత్సరానికి నాలుగు లక్షలు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రస్తుతానికి 10 వేల కిట్స్ కొనుగోలు చేశాం. మిగిలినవి ఈ ఏడాదిలోగా తీసుకుంటాం. ఎయిడ్స్ పాజిటివ్ పేషెంట్లు కంటెన్యూస్ ట్రీట్‌మెంట్ కు అనేకమంది వైద్యానికి రావడం లేదని గుర్తించాం. రాష్ట్రంలో సుమారు 45 వేలమంది ఎయిడ్స్ పేషెంట్లు ఉండగా, అందులో 17 వేలమంది వైద్య పరీక్షలకు రావడం లేదు. వీరందరినీ వైద్యానికి రెగ్యులర్‌గా తీసుకొచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలకు అప్పజెబుతున్నాం. ఎయిడ్స్ పరీక్షలు, ఐసిటిసి పరీక్షలు 255 ల్యాబ్స్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది. మారుమూల ప్రాంతాల్లో ల్యాబ్‌లు లేని ప్రాంతాల్లో ఎయిడ్స్ పేషెంట్లకు పరీక్షలు నిర్వహించేందుకు కొత్తగా ఎనిమిది మొబైల్ ఐసిటిసి వాహనాలను త్వరలో ప్రారంభిస్తాం. పిఎంజెవైను ఆరోగ్యశ్రీ కార్డులో కలిపేసుకున్నాం. రాష్ట్రంలో 1.48 కోట్ల ఆరోగ్యశ్రీ కార్డులుండగా, కేంద్ర ప్రభుత్వం 60 లక్షల కార్డులకే సపోర్టు చేస్తోంది. ఆయా కార్డులను వలంటీర్ ద్వారా చెక్ చేయించి, ఆయా గృహాలను ఐడెంటిటీ చేస్తున్నాం.

జిఎన్ఎమ్ క్వాలిఫికేషన్ ఉన్న వాళ్లు స్టాఫ్ నర్స్‌కు అర్హులు.. ఎఎన్ఎమ్‌లకు జిఎన్ఎమ్ ట్రైనింగ్ ఇస్తున్నాం. శిక్షణ పూర్తయిన వాళ్లకు ఎఎన్ఎమ్ టు జిఎన్ఎమ్ క్వాలిఫికేషన్ ఉన్న వాళ్లు ఉన్నారు. క్వాలిఫికేషన్ ఉన్న వాళ్లు, శిక్షణ పూర్తయిన వాళ్లను కలుపుకుని స్టాఫ్ నర్సులుగా డిఎంఎ, ఎపివివిపిలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తాం.

ప్రజలకు అందుబాటులో వైద్యం

- ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరు రామిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరు వి రామిరెడ్డి అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా వైద్యులు ప్రతి గ్రామంలో పర్యటిస్తూ ప్రజలకు వైద్యం అందిస్తున్నారని చెప్పారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపిహెచ్ఎస్) ప్రకారం రాష్ట్రంలో 95 శాతం వైద్యులను నియమించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1,145 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) ఇద్దరు డాక్టర్ల చొప్పున పనిచేస్తున్నారని అన్నారు. 104 ద్వారా కూడా వైద్యులు ప్రజలకు సేవలు అందించేలా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,032 విలేజ్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. విలేజ్ క్లినిక్‌లలో 14 రకాల రక్తపరీక్షలు నిర్వహిస్తున్నామని, 105 రకాల మందులు అందిస్తున్నామని చెప్పారు. పిహెచ్‌సిల్లో 63 రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని, 172 రకాల మందులను ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మధుమేహం, బిపి, మలేరియా, డెంగ్యూ, కేన్సర్ వంటి వ్యాధులకు గ్రామాల్లోనే చికిత్స అందిస్తున్నామని చెప్పారు. జిల్లా ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా వైద్యులను నియమించామన్నారు. విశాఖపట్నంలో ఉన్న హోమీ బాబా కేన్సర్ హాస్పటల్, రీసెర్చ్ కేంద్రాన్ని అభివృద్ధి చేసి కేన్సర్‌కు ప్రత్యేక విభాగంగా అభివృద్ధి చేస్తామన్నారు. గుండె, న్యూరాలజీ ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసేందుకు మరికొన్ని ఆస్పత్రులను గుర్తిస్తున్నామని చెప్పారు.

నాణ్యమైన వైద్య విద్యకు కేంద్రంగా ఎపి

- డిఎంఇ డాక్టర్ డిఎస్‌విఎల్ నరసింహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నాణ్యమైన వైద్యవిద్యకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ తయారవుతోందని డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డిఎస్‌విఎల్ నరసింహం తెలిపారు. రాష్ట్రంలో వైద్యవిద్యపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినందునే రికార్డుస్థాయిలో ఒకే ఏడాదిలో ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయని చెప్పారు. వైద్యవిద్యకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను డిఎంఇ డాక్టర్ డిఎస్‌విఎల్ నరసింహం ప్రజాశక్తికి వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఇప్పటి దాకా కేవలం 11 వుంటే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజి వుండాలన్న లక్ష్యంతో 17 కాలేజీల నిర్మాణాలను చేపట్టిందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రం ప్రభుత్వం రూ.8,500 కోట్లను ఖర్చు చేసిందన్నారు. ఈ ఏడాది కొత్తగా విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమండ్రిలో కొత్తగా ఐదు కాలేజీలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి) అనుమతులు ఇచ్చిందని తెలిపారు. కొత్తగా వచ్చిన ఐదు కాలేజీలతో కలిపి మొత్తం రాష్ట్రంలో 16 మెడికల్ కాలేజీలు వైద్యవిద్యార్థులకు అందు బాటులోకి వచ్చాయని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి మరో మూడు కాలేజీలు వస్తాయన్నారు. ఆ తర్వాత సంవత్సరాల్లో మిగిలిన కాలేజీలు వచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేసిందన్నారు. ఈ మేరకు ఐదు మెడికల్ కాలేజీలకు అవసరమైన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతోపాటు ఇతర సిబ్బంది నియామకాలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ఏడాది ఒకేసారి ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అందుబాటులోకి రావడంతో ఒక్కో కాలేజీకి 150 సీట్ల చొప్పున మొత్తం 750 సీట్లు కొత్తగా అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. మొత్తం 16 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఈ ఏడాది నుంచి 2,936 ఎంబిబిఎస్ సీట్లు వుంటాయని, 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీల నుంచి 2,850 సీట్లను 2023 నీట్‌కు, మొత్తం 5,786 సీట్లు రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చాయన్నారు. రాష్ట్రం నుండి ఇతర ప్రాంతాలకు, విదేశాలకు వెళ్లి వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఒకేసారి ఐదు కాలేజీలు, ఎక్కువ సీట్లు అందుబాటులోకి రావడం వరమని తెలిపారు.

విద్యుత్ భారం లేకుండా చేస్తాం

- మోటార్లకు మీటర్లు రైతులకు ఉరితాళ్లు
- టిడిపి అధినేత చంద్రబాబు

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి కార్యకర్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తాము అధికారంలోకి వస్తే సోలార్ విద్యుత్‌ను మళ్లీ ప్రమోట్ చేసి ప్రజలపై విద్యుత్ భారం లేకుండా చేస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. వాతావరణ పరంగా ఎండలు ఎక్కువ ఉంటాయని, సోలార్ విద్యుత్ ఉపయోగించుకుంటే ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. కృష్ణా జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్‌తోపాటు పలువురు చంద్రబాబు సమక్షంలో శుక్రవారం టిడిపి కండువా కప్పుకున్నారు. జగన్ ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉండి ఉంటే విద్యుత్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉండేది కాదని, సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేవాళ్లమన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టి రైతులకు ఉరితాళ్లు వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలో ఉండటం వల్ల రాష్ట్రంలో జగన్ ఒక్కడే బాగుపడ్డారని అన్నారు. మద్యపాన నిషేధమని చెప్పి రూ.లక్ష కోట్ల మద్యం అమ్మారని, షాపుల్లో ఆన్‌లైన్ నగదు ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. అమరావతి పూర్తయి ఉంటే పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేవని, పోలవరం పూర్తయి ఉంటే రాష్ట్రం సుభిక్షం అయ్యేదని చెప్పారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని ఆపేశారని, విశాఖను నాశనం చేశారని అన్నారు. కృష్ణ, గోదావరి నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశానని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పుడు ఒక్క రోడ్డు కూడా బాలేదని, జాతీయ రహదారులు ఎలా ఉన్నాయో, రాష్ట్ర రహదారులు ఎలా ఉన్నాయో చూస్తున్నారని అన్నారు. ఇలాంటి సిఎంను ఓడించడానికి అన్ని వర్గాలు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలోనే గర్భిణి ప్రసవం

- తల్లి, బిడ్డ క్షేమం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశం జిల్లా)

అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ

108 వాహనంలోనే ఓ గర్భిణి ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఘటన ప్రకాశం జిల్లా పెద్దదోర్నాలలో శుక్రవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని బంధన్‌భావి ఎస్‌టి కాలనీకి చెందిన దాసరి లింగమ్మకు కాన్పు నొప్పులు అధికమవడంతో దగ్గరలో ఉన్న 108 అంబులెన్స్‌కు ఆరోగ్య కార్యకర్త ఫోన్ చేశారు. 108 వాహనంలో గర్భిణిని బంధన్ భావి నుండి దోర్నాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు మరీ ఎక్కువ అవడంతో అంబులెన్స్‌లోనే కాన్పు చేశారు. ఆమెకు ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. కాన్పునకు సహకరించిన వారిలో లింగమ్మ కుటుంబ సభ్యులుతో పాటు అంబులెన్స్ సిబ్బంది ఇఎంటి పి పౌల్ రాజు, పైలట్ పి కాశీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

సాహితీ ఫార్మాలో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

నివారణకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అధికారులు, కార్మిక శాఖ పరిశ్రమల యాజమాన్యం తరుపున తప్ప, కార్మికుల పక్షం వహించడం లేదని విమర్శించారు. కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ చట్టాల అమలును పట్టించుకోకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, నాయకులు ఆర్.రాము, దేముడు నాయుడు సందర్శించారు. ఈ ఘటనకు సంబంధించిన విషయాలను కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచిందని, షిప్టులో ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారనే వివరాలను సరిగా వెల్లడించలేదని అన్నారు.

బాధాకరం : చంద్రబాబు

అచ్యుతాపురం సెజ్‌లో అగ్నిప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం బాధాకరమని టిడిపి అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల్లో తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్తలపై స్పష్టమైన ప్రకటన చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పిఎఫ్ హయ్యర్ పెన్షన్‌ను స్వాగతిస్తున్నాం

- ఆర్‌టిసి ఎమ్‌డికి ఇయు సన్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిఎఫ్ హయ్యర్ పెన్షన్ విధానం వల్ల ఆర్‌టిసి ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరమని, హయ్యర్ పెన్షన్ విధానాన్ని ఎంప్లాయిస్ యూనియన్ స్వాగతిస్తుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నరసయ్య పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో ఆర్‌టిసి ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అమలుకు కృషి చేసిన ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావును ఆర్‌టిసి హౌస్‌లో ఇయు రాష్ట్ర కమిటీ ఘనంగా సత్కరించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం కోసం 1995కు ముందు వున్న ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్‌ను ఇప్పుడు ఎంప్లాయి పెన్షన్ స్కీమ్‌గా మార్చారని, ఈ విధానంపై అవగాహన లేక చాలామంది ఉద్యోగులు నష్టపోయారని పలిశెట్టి దామోదర్‌రావు అన్నారు. ఆర్‌టిసిలో ఈ విధానం తీసుకొచ్చేందుకు ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు కృషి చేశారని అన్నారు. ఉద్యోగి రిటైర్డు అయ్యాక గౌరవంగా జీవించేలా పెన్షన్ వస్తుందని ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియర్ రాష్ట్ర నాయకులు ఎమ్‌డి ప్రసాద్, ఎస్‌కె సుభాని, కె నాగేశ్వరరావు, ఎమ్‌డి సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ కమిషన్ ఫీజులపై రాష్ట్రానికి లేఖ : సీతారాం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : శ్రీకృష్ణ కమిషన్ ప్రతిపాదించిన ఫీజులను రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని అఖిల భారత సాంకేతిక విద్య మండలి (ఎఐసిటిఇ) ఛైర్మన్ టిజి సీతారాం అన్నారు. దేశవ్యాప్తంగా ఒకే ఫీజులుంటే మంచిదన్నారు. నాణ్యమైన విద్య అందించాలంటే శ్రీకృష్ణ కమిషన్ ప్రతిపాదించిన ఫీజులు ఉండాలని చెప్పారు. ఎపి ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ (ఎపిపిఇసిఎంఎ) ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నూతన విద్యావిధానం-2020ను అమలు చేయాలన్నారు. విద్యార్థులపై భారం తగ్గించేలా క్రెడిట్స్‌ను 120కు తగ్గించామని తెలిపారు. ఆగస్టు 15 నాటికి దేశవ్యాప్తంగా కోటి మొక్కలు నాటించాలనే లక్ష్యంతో ఎఐసిటిఇ ఉందని చెప్పారు. సాంకేతిక విద్య కమిషనర్ సిహెచ్ నాగరాణి మాట్లాడుతూ.. కళాశాలలోనే నైపుణ్యం పెంచుకునేలా విద్యార్థిని తీర్చిదిద్దాలని అన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్‌లో సిఎస్ఇ కోర్సుల వైపే మొగ్గుచూపుతున్నారని, మిగిలిన కోర్సుల్లో కూడా చేరేలా చూడాలని అన్నారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వై టుకెలో భాగంగా విద్యార్థులు సిఎస్ఇలోనే ఎక్కువ చేరేందుకు ఇష్టపడుతున్నారని, ఇది చాలా ఇబ్బందికరమని పేర్కొన్నారు. దీనివల్ల అధ్యాపకులు కూడా సిఎస్ఇలోకి మారాల్సిన పరిస్థితి ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో 1.20 లక్షల మంది డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అందించామని చెప్పారు. అంతకుముందు శ్రీకృష్ణ కమిషన్ ప్రతిపాదించిన ఫీజులను రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ ఎపిపిఇసిఎంఎ అధ్యక్షులు సిహెచ్ గంగిరెడ్డి ఎఐసిటిఇ ఛైర్మన్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటిఇ కో-ఆర్డినేటర్ బుద్ధా చంద్రశేఖర్, కళాశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భేషరతుగా విరమించుకోవాలని మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం కో - కన్వీనర్ కె పరదేశి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 820వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం నాయకులు కూర్చున్నారు. వారినుద్దేశించి పరదేశి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బి వరుణ్ చక్రవర్తి | వి హర్షిల్ | కె యశశ్రీ | కె ప్రణతి రెడ్డి | పి ఆశిష్ | రఘువీర్ | వివి వినయ సింహారెడ్డి

ఎపిలో నీట్ టాప్ ర్యాంకులు శ్రీచైతన్యవే..

హైదరాబాద్ : నీట్ 2023 ఆలిండియా ఓపెన్ కేటగిరిలో ఒకటో ర్యాంక్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ స్టేట్ 1వ ర్యాంక్‌ను తమ విద్యార్థి సొంతం చేసుకున్నారని శ్రీచైతన్య తెలిపింది. రాష్ట్రంలో టాప్ 10 లోపు 7, టాప్ 100 లోపు 66 ర్యాంక్‌లను తమ విద్యార్థులు సాధించారని వెల్లడించింది. టాప్ ర్యాంక్‌ల్లోనూ, మొత్తం ర్యాంక్‌ల్లోనూ తిరుగులేని అగ్రస్థానంలో దూసుకెళ్లినట్లు పేర్కొంది. స్టేట్ 1వ ర్యాంక్‌ను తమ విద్యార్థి బి వరుణ్ చక్రవర్తి పొందారని వెల్లడించింది. వి హర్షిల్ (3వ ర్యాంక్), కె యశశ్రీ (4), కె ప్రణతి రెడ్డి (5), పి ఆశిష్ (7), బి రఘువీర్ (9), వివి వినయ సింహారెడ్డి (10వ ర్యాంక్)లు అగ్రస్థానాల్లో నిలిచారని తెలిపింది. ఈ దఫా రాష్ట్ర, జాతీయ మెడికల్ కాలేజీల్లో మొదటి వరసతో పాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా తమ విద్యార్థులదేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్, ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ సుష్మ పేర్కొన్నారు.

వైసిపిలోకి శాంతిరాముడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాంతిరామ్ విద్యాసంస్థల అధినేత ఎం శాంతిరాముడు వైసిపిలో చేరారు. నంద్యాల కేంద్రంగా మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీలు, పాఠశాలలను నిర్వహిస్తున్న శాంతిరాముడు శుక్రవారం తన కుమారుడు మిద్దె శివరామ్‌తో కలిసి తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో వైసిపిలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాంతిరాముడుకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ పి రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు జమచేయాలి

- 3న పంచాయతీరాజ్ కార్యాలయం ముట్టడి
- ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు జమచేయాలని కోరుతూ జులై 3న తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడించనున్నామని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు తెలిపారు. శుక్రవారం గవర్నరుపేటలోని ఎంబివికెలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమోహన్, ఉపాధ్యక్షులు అల్లా భక్షు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాముడు తదితరులతో కలిసి ముట్టడి పోస్టరును ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్పంచులను మోసం చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేక కేంద్రం కొన్ని నిధులు ఆపితే, విడుదలైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కొంత ఆపి పంచాయతీలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. రెండు ప్రభుత్వాలు కలిసి స్థానిక సంస్థలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచుల హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. రావాల్సిన నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. సర్పంచులు గెలిచిన రెండు సంవత్సరాల ఐదు నెలలు అయినా ఇప్పటి వరకు నిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. 2022-23 సంవత్సరానికి పంచాయతీలకు రావాల్సిన రూ.2 వేలకోట్లను విడుదల చేయాలని ఏప్రిల్ నెలలో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రిని కలిశామని చెప్పారు. నిధులు ఇవ్వాలంటే రాష్ట్ర వాటా ఇవ్వాలని కేంద్ర మంత్రి తెలిపారని వివరించారు. మే 22న రెండు విడతలుగా రూ.986 కోట్లు కేంద్రం విడుదల చేసిందని తెలిపారు. దీనిపై సమాచారం కూడా సర్పంచులకు వచ్చిందని, 15 రోజులు గడిచిపోతున్నా ఇంతవరకు పంచాయతీ సర్పంచుల ఖాతాల్లో నిధులు పడలేదని వివరించారు. దీనిపై సిఎం నిజాంపట్నం వచ్చిన సమయంలో విన్నవించామని, అయినా ఇంతవరకు ఫలితం లేదని పేర్కొన్నారు. సర్పంచులను బిచ్చగాళ్లుగా పరిగణిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన నిధులనూ రాష్ట్రం తీసుకుందని, ప్రస్తుతం విడుదల చేసిన నిధులనూ ఆపేసిందని పేర్కొన్నారు. సిఎం అనుసరిస్తున్న విధానాల వల్ల సర్పంచులు గ్రామాల్లో తలెత్తుకు తిరగలేకపోతున్నారని అన్నారు. వైసిపి తరపున గెలిచినా తమకు న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జులై 3న నిధులు, విధుల కోసం పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడించనున్నామని, దీనికి సర్పంచులు పెద్ద ఎత్తున తరలిరానున్నారని తెలిపారు.

జులై 31 నాటికి వాదనలు ముగించాలి

- జగన్ అక్రమాస్తుల కేసులో సిబిఐ కోర్టు ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో డిశ్చార్జ్ పిటిషన్లపై వాదనలను జులై 31వ తేదీ నాటికి ముగించాలని సిబిఐ న్యాయస్థానం ఆదేశించింది. శుక్రవారం హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టులో విచారణ జరిగింది. సిబిఐ దాఖలు చేసిన ఎనిమిది ఛార్జిషీట్లలో నిందితుల డిశ్చార్జ్ పిటిషన్లపై విచారణ ముగిసింది. మరో 3 ఛార్జిషీట్లలో డిశ్చార్జ్ పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది. ఇడి దాఖలు చేసిన ఏడు ఛార్జిషీట్లలో డిశ్చార్జ్ పిటిషన్లపై విచారణ ముగిసింది. మరో నాలుగు ఛార్జిషీట్లలో డిశ్చార్జ్ పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది. వీటిపై వాదనలను జులై 31 నాటికి ముగించాలని కోర్టు ఆదేశించింది.

'పంటల బీమా'ను సక్రమంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వేస్తున్నాయని, వాటిని ప్రతిఘటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతూ.. విత్తనం నుంచి విక్రయం వరకు అన్నీ రైతు భరోసా కేంద్రాలే చూసుకుంటాయని ప్రభుత్వం చెప్పినప్పటికీ మిల్లర్ల, వ్యాపారస్తుల పెత్తనమే సాగిందన్నారు.

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాల కోసం రైతులు నడుపుకునే ప్రాథమిక సహకార పరపతి సంఘాల్లో ప్రైవేటు వ్యక్తులు, ప్రైవేటు వాణిజ్య సంస్థలకు అవకాశం ఇవ్వడం సరైంది కాదన్నారు. సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన సహకార చట్ట సవరణ జిఓ నెంబరు 254ను ఉపసంహరించాలన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. రైతుల పోరాటానికి తమ వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. త్వరలో జరగనున్న శాసనమండలి సమావేశాల్లో రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. వైఎస్ఆర్ రైతు బీమా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిని ప్రభుత్వం శిక్షించడం లేదన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కోసం సేకరిస్తున్న భూములకు 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మహాధర్నా కార్యక్రమంలో రైతుసంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ఎపికౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, మర్రాపు సూర్యనారాయణ, పివి ఆంజనేయులు, శివశంకర్, మోహన్‌రావు పలు జిల్లాల నుంచి రైతులు పాల్గొన్నారు.

ముందు పునరావాసం... ఆ తర్వాతే డ్యాం

మండలం యూనిట్‌గా ఒకే దశలో ఆర్ అండ్ ఆర్

మోడీకి భయపడి పోలవరం నిర్వాసితులకు జగన్ అన్యాయం : వి శ్రీనివాసరావు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి/జంగారెడ్డిగూడెం

పోలవరం నిర్వాసితులకు పునరావాసం పూర్తి చేసిన తర్వాతే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పునరావాస ప్యాకేజీ ఇవ్వకుండా, భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు ఏ ఒక్కటీ ఇవ్వకుండా నిర్వాసితులను గోదావరిలో ముంచాలని చూడడం దారుణమన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే రూ.50 వేల కోట్లలో రూ.33 వేల కోట్లు నిర్వాసితులకే ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీవ్ర అన్యాయం చేశారని, పైగా విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టారని దుయ్యబట్టారు. జూన్ 20న మొదలైన పోలవరం పోరుకేక పాదయాత్ర 11వ రోజు శుక్రవారం మధ్యాహ్నం జంగారెడ్డిగూడెం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వి.శ్రీనివాసరావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. ప్రతిరోజూ పోలవరం ప్రాజెక్టుపై స్పిల్‌వే, కాఫర్ డ్యాం వంటి వాటిపై చర్చ తప్ప, సర్వస్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలపై మాత్రం మాట్లాడకపోవడం శోచనీయమన్నారు.

ఈ మహా పాదయాత్రకు వైసిపి నాయకులు కూడా సంఘీభావం తెలియజేస్తూ నిర్వాసిత సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. టిడిపి, జనసేన బహిరంగంగా మద్దతిస్తుండగా ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు, సంస్థలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయని తెలిపారు. దీన్నిబట్టి నిర్వాసితుల సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు. నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ప్యాకేజీ, భూ పరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వరదలకు 196 గ్రామాలు ముంపునకు గురైతే 56 గ్రామాలనే గుర్తించారన్నారు. 31 మీటర్లకే ముంపునకు గురయ్యే గ్రామాలను 45.72 కాంటూరులో చేర్చడం దారుణమని తెలిపారు. వరద ముంపు ఆధారంగా పునరావాసం కల్పించాలని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో పోట్లాడి నిధులు తేవాల్సిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి.... ప్రధాని మోడీకి భయపడి నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అడ్రస్ లేని బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీ ఎందుకు భయపడుతున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలపై స్పందించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వరదలొస్తే రాత్రికి రాత్రే పొమ్మంటున్నారని, పరిహారం తర్వాత ఇస్తామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గట్టిగా మాట్లాడిన నిర్వాసితుల పెన్షన్, సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని బెదిరిస్తుండడం అమానుషమన్నారు. పునరావాసం పూర్తయ్యే వరకు ఐఎఎస్ అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించాలని డిమాండ్ చేశారు.

పునరావాస కాలనీలన్నీ నరక కూపాలు

జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లో నిర్మించిన పునరావాస కాలనీలు నరక కూపాలుగా ఉన్నాయని వి.శ్రీనివాసరావు తెలిపారు. తాగునీరు, వైద్యం, ఉపాధి, పాఠశాల వంటి కనీస సౌకర్యాలు కరువయ్యాయని తెలిపారు. శ్మశాన వాటికలులేక నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిర్వాసితులకు భూమికి భూమి కింద వివాదాస్పద భూములు ఇచ్చారన్నారు.

పెద్ద ఎత్తున భూ సేకరణతో స్థానికులకు పనులు లేకుండా పోయాయని తెలిపారు. నిర్వాసితులకు ఇచ్చిన చాలా భూములు ఇంకా భూస్వాముల చేతుల్లోనే ఉన్నాయన్నారు. 18 ఏళ్లు నిండిన నిర్వాసిత యువతకు యూత్ ప్యాకేజీ ఇవ్వడం లేదని తెలిపారు. వివాహమైన ఆడపిల్లలను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు గడపగడపకు పేరుతో నిర్వాసిత కాలనీలను సందర్శిస్తే సమస్యలు తెలుస్తాయన్నారు. ఐటిడిఎకు పిఒ లేకపోవడం దారుణమన్నారు. పునరావాసం కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పోలవరం పోరుకేకకు సిఐటియు మద్దతు

పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు సిఐటియు మద్దతు ఇస్తున్నట్లు ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు తెలిపారు. పోట్లాడకుండా ఏఒక్క చోటా నిర్వాసితులకు పరిహారం అందలేదన్నారు. ఈ మహా పాదయాత్ర మహత్తర పోరాటమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు అడిగే దమ్ము లేకుండా పోయిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి బి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం పాదయాత్రలో అభివాదం చేస్తున్న వి.శ్రీనివాసరావు

జంగారెడ్డిగూడెంలో రేలారేలా పాటకు నృత్యం చేస్తున్న కళాకారులు, కార్యకర్తలు

నిర్వాసితులకిచ్చిన హామీలు గుర్తు లేవా?

2013 భూ సేకరణ చట్టాన్ని ప్రభుత్వాలు అమలు చేయవా?

పోలవరం పోరుకేక సభలో ఎం.ఎ.గఫూర్

మద్దతు పలికిన కాంగ్రెస్, టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి, జంగారెడ్డిగూడెం

వైసిపి ప్రభుత్వం తామిచ్చిన వాగ్దానాలు అమలు చేశామని గొప్పలు చెబుతోందని, నిర్వాసితులకు రూ.పది లక్షల పరిహారం, భూములకు రూ.ఐదు లక్షల పరిహారం వంటివి వాగ్దానాలు కాదా? వాటిని ఎందుకు అమలు చేయరని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ ప్రశ్నించారు. పోలవరం పోరుకేక మహా పాదయాత్ర 11వ రోజు శుక్రవారం ఏలూరు జిల్లా బుట్టాయగూడెం నుంచి ప్రారంభమైంది. ఈ యాత్రలో గఫూర్ పాల్గొని నడిచారు. సాయంత్రం జంగారెడ్డిగూడెంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, అడవి బిడ్డల బాధ, వేదన ప్రజలకు తెలిసేందుకు ఈ యాత్ర జరుగుతోందన్నారు. పోలవరం నిర్వాసితులను ఆదుకుంటాయో? లేదో? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తేల్చి చెప్పాలని ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. నిర్వాసితుల సమస్యలు బిజెపి నాయకులకు పట్టడం లేదని తెలిపారు. మిగిలిన పార్టీలూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. ఓట్లు, సీట్లు తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల కష్టాలు పట్టడం లేదని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ వదలబోమన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే అంతా కలిసి ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు అయినందున నిర్వాసితుల సమస్యను కూడా జాతీయ సమస్యగానే పరిగణించాలన్నారు. నిర్వాసితుల న్యాయమైన కోరికలకు అన్ని తరగతుల నుంచీ మద్దతు లభిస్తోందని తెలిపారు. వైసిపి నాయకులు సైతం బయటకు రాకపోయినా మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. సమస్యపై ఇప్పటికే గవర్నర్, చీఫ్ సెక్రటరీలను కలిశామని, ఇరిగేషన్ మంత్రిని కూడా కలుస్తామని తెలిపారు. రాష్ట్రపతిని కలిసి గిరిజనులను కాపాడాలని కోరతామన్నారు. ప్రాజెక్టు అంటే నిర్వాసితుల సమస్య అనే వైఖరిని టిడిపి తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. 500 మంది ప్రముఖులు ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని ప్రత్యక్షంగా, పరోక్షంగా కలవకూడదని అన్ని రాజకీయ పార్టీలకూ విన్నవించారన్నారు. దీనిని తాము సమర్థిస్తున్నామని తెలిపారు. దీనిపై టిడిపి చొరవ తీసుకోవాలని కోరారు. బిజెపిని నిలదీయడంలో భయపడితే చరిత్ర క్షమించదన్నారు.

'పోరుకేక'కు పూర్తి మద్దతు
కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు

పోలవరం ప్రాజెక్టు గురించి పదేళ్లుగా ఎదురు చూస్తున్నామని, టిడిపి, వైసిపి ప్రభుత్వాల హయాంలో ఈ ప్రాజెక్టు ప్రచార వస్తువుగా మారిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు అన్నారు. ప్రాజెక్టుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ హోదా ఇచ్చిందని, బిజెపి నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. నిర్వాసితులకు న్యాయం చేస్తామని చెప్పిన జగన్... వారిని రోడ్డున పడేశారని విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

నిర్వాసితులకు న్యాయం జరిగే పరిస్థితి లేదు
షేక్ ముస్తఫా, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి

ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసితులకు న్యాయం జరిగే పరిస్థితి లేదని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ ముస్తఫా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితులతో ఆటలాడుతున్నాయని, గోదావరి వరదలకు పోలవరం నిర్వాసితులు మునిగిపోతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. మానవత్వంతో ఆలోచించి నిర్వాసితులకు అంతా సంఘీభావం తెలపాలని కోరారు. టిడిపి తరుపున పూర్తి మద్దతు ప్రకటించారు.

పోరాడితేనే సమస్యలు పరిష్కారం
సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

త్యాగాలు చేస్తున్న నిర్వాసితులకు పోరాటాల వల్లే న్యాయం జరుగుతోంది తప్ప, ఈ ప్రభుత్వాలు పట్టించుకోవన్నారు. సోంపేట, కాకరపల్లి, గంగవరం పోరాటాలను ఈ సందర్భంగా ఉదహరించారు. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని, పీసా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. నిర్వాసితులకు మెరుగైన పునరావాసం ఇవ్వాలని కోర్టులూ చెప్పాయన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మి మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులు తిండి, పని, చనిపోతే ఆరడుగుల నేల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదని విమర్శించారు. జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు, నేతలు ఎవి.నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బి.కిరణ్, ఎ.రవి, తెల్లం రామకృష్ణ, ఎం.నాగమణి, డిఎన్‌విడి.ప్రసాద్, ఆర్.లింగరాజు, వాణిశ్రీ, రాంబాబు, కారం లక్ష్మి పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెంలో మహా పాదయాత్రకు చింతలపూడి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి మేకా ఈశ్వరయ్య, పలువురు జనసేన నాయకులు స్వాగతం పలికారు.

కేన్సర్ నివారణకు అధిక ప్రాధాన్యత

- మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కేన్సర్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి నాట్కో కేన్సర్ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన నేషనల్ కేన్సర్ గ్రిడ్-ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాప్టర్ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా కేన్సర్ చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. కేన్సర్ వ్యాధిగ్రస్తులకు భరోసా, నాణ్యమైన చికిత్స ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందన్నారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్‌లో ఎంప్యానల్ ఆస్పత్రుల సంఖ్యను 919 నుంచి 2275కు పెంచామని తెలిపారు. గతంలో ఆరోగ్యశ్రీలో 1059 వ్యాధులు కవర్ కాగా 3257 వ్యాధుల వరకు పెంచామన్నారు. 2019 నుండి 2020 వరకు దాదాపు 8.23 లక్షల మందికి కేన్సర్ చికిత్సను అందించేందుకు రూ.1706.77 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మొదటి విడతగా ఏడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో రూ. 120 కోట్లతో అధునాతన కేన్సర్ పరికరాల్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. కర్నూలులో స్టేట్ కేన్సర్ సెంటర్‌ని నెలకొల్పేందుకు రూ.120 కోట్లు,.కడపలో వంద పడకల కేన్సర్ ఆస్పత్రి కోసం రూ.107 కోట్లు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కావేటి మనోహర్ నాయుడు, ఆరోగ్య శ్రీ సిఇఒ హరేంధిర ప్రసాద్, డియంఇ డాక్టర్ నరసింహం, నాట్కో కేన్సర్ ఆస్పత్రి విభాగం వైద్యనిపుణులు టివి శివరామకృష్ణ, విశాఖ హోమీ బాబా కేన్సర్ ఆస్పపత్రి డైరెక్టర్ ఉమేష్ మహాన్ శెట్టి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాజ్యోతి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై కిరణ్ కుమార్, డాక్టర్ ఎన్ ప్రభావతి, నాట్కో వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

స్టాక్ మార్కెట్ల మెరుపులు

సెన్సెక్స్ 800 పాయింట్ల పరుగు

ముంబయి : కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు పరుగులు పెడుతున్నాయి. మూడు రోజుల వరుస లాభాలతో సెన్సెక్స్, నిఫ్టీలు నూతన గరిష్టాలను చేరాయి. శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 803 పాయింట్లు పెరిగి 64,718.56కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 216.95 పాయింట్ల లాభంతో 19,189.05 వద్ద ముగిసింది. మూడు సెషన్లలో సెన్సెక్స్ 1800 పాయింట్ల మేర పెరిగింది. వారాంతం సెషన్‌లో సెన్సెక్స్-30లో ఎన్‌టిపిసి, ఐసిఐసిఐ బ్యాంక్ మినహా మిగితా స్టాక్స్ అన్నీ లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, సన్ ఫార్మా, టిసిఎస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్ల మద్దతు ప్రధానంగా భారత మార్కెట్లకు కలిసివచ్చింది. గత కొంతకాలంగా దేశీయ మార్కెట్లలో విదేశీ మదుపరులు భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 10 బిలియన్ల ఎఫ్ఐఐలు వచ్చాయని అంచనా. అంతర్జాతీయంగా ఇతర ఆసియన్ మార్కెట్లు కూడా రాణించాయి.

సామ్‌సంగ్ నుంచి కొత్త గేమింగ్ మానిటర్

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ నూతన గేమింగ్ అనుభవాల కోసం ఒడిస్సెయ్ ఒఎల్ఇడి జి9 గేమింగ్ మానిటర్స్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇందులోని ఫ్రీసింక్, ఎఎండి ఫ్రీసింక్ ప్రీమియం ప్రో, గేమింగ్ హబ్ ఫీచర్లు గేమింగ్ అనుభవాన్ని పెంచనున్నాయని పేర్కొంది. నియో క్వాంటమ్ ప్రాసెసర్ ప్రో అత్యంత ఆధునిక గేమింగ్, సినిమా వంటి అనుభవాన్ని అందిస్తోందని తెలిపింది. దీని ధరను రూ.1,99,999గా నిర్ణయించింది.

రోడ్డు టెండరుపై రిట్లు డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి

గుంటూరు జిల్లాలోని రాజుపాలెం-అమరావతి రోడ్డు విస్తరణ, పటిష్టతకు రూ.148 కోట్లతో చేపట్టిన పనుల టెండరును సవాల్ చేసిన పిటిషన్‌ను కొట్టేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. టెండరు ప్రక్రియలో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. టెండరును విఎస్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, కెబిసి ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ వెంచర్‌కు అప్పగించడాన్ని ఆమోదించింది. పృథ్వీ కన్‌స్ట్రక్షన్స్, శ్రీసాయినాథ్ కన్‌స్ట్రక్షన్స్ వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. ఈ మేరకు జస్టిస్ వి సుజాత తీర్పు చెప్పారు. అనుభవ పత్రాలను పృథ్వీ కన్‌స్ట్రక్షన్స్ అప్‌లోడ్ చేయలేదని అధికారులు ఆ సంస్థ దాఖలు చేసిన టెండరు పత్రాలను తిరస్కరించారు.

సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించకపోవడంతో శ్రీసాయినాథ్ కన్‌స్ట్రక్షన్స్ టెండరును కూడా తిరస్కరించారు. ఈ చర్యలను ఆ రెండు సంస్థలు హైకోర్టులో సవాల్ చేస్తూ వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై హైకోర్టు స్పందిస్తూ.. 'అప్‌లోడ్ చేయని డాక్యుమెంట్ విషయంలో బిడ్డర్‌ను అధికారులు వివరణ కోరాల్సిన అవసరం లేదు.

అప్‌లోడ్ చేయాల్సిన డాక్యుమెంట్‌ను బిడ్ తెరిచాక ఇచ్చాయి. అయినా కాంట్రాక్ట్ వ్యవహారాలు టెక్నికల్ అంశాలతో కూడినది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుంటే ప్రభుత్వంపై అదనపు భారం వేయడమే అవుతుంది. ఫలితంగా మౌలిక సదుపాయాల కల్పనలో అసాధారణ జాప్యానికి దారితీస్తుంది. ఇలాంటి వాటిలో జడ్జిలకు అనుభవం ఉండదని సుప్రీంకోర్టు చెప్పింది. రెండు పిటిషన్లను కొట్టేస్తున్నాం..' అని తీర్పులో పేర్కొంది.

సోషల్ మీడియాపై సమీక్ష అవసరం

- మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సోషల్ మీడియా నిబంధనల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మహిళలపై పైశాచికంగా పోస్టింగులు పెడుతున్నారని పేర్కొన్నారు. సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, వారి కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో పాటు అశ్లీల చిత్రాలు, అక్రమ సంబంధాలు అంటగట్టడం వంటి జుగుప్సాకర చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. యుకెలో ఉన్న మహిళ రాష్ట్రంలో ఉన్న వారిపై అసభ్యకర పోస్టింగులు పెట్టడం బాధాకరమని తెలిపారు. వారిని ప్రతిపక్షాలు సమర్థించడం ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు.

దీనిపై పోలీసు, న్యాయశాఖలు కూడా ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉండటంతో సమస్య మరింత జటిలం అవుతుందని తెలిపారు. వ్యక్తిత్వ హననం హత్య కంటే దారుణంగా మారినప్పుడు చట్టాలకు పదును పెట్టి అదుపు తప్పిన సోషల్ మీడియాను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. దీనిపై జులై 5న విజయవాడలో సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు. మహిళా కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలన్నిటినీ ఎప్పటికప్పుడు సైబర్ క్రైం దృష్టికి తీసుకెళుతున్నామని వివరించారు.

శ్రీనివాసరావుకు పిపిఒ అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ఉద్యోగ విరమణ రోజునే పిపిఒ అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజాశక్తిలో ఉద్యోగిగా దీర్ఘకాలం పనిచేసిన సిహెచ్ మారుతీ శ్రీనివాసరావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కమిషనరు-2 ఎస్ శ్రీకాంత్ రెడ్డి పిఎఫ్ పెన్షన్ ఆర్డర్ కాపీ (పిపిఒ)ని శ్రీనివాసరావుకు ఉద్యోగ విరమణ రోజునే అందజేశారు. విజయవాడ పిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడివిటి జనరల్ మేనేజర్ వై తిరుపాల్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రెఫరల్ ఆస్పత్రిగా బర్డ్

- ప్రపంచస్థాయి వసతులతో పేదలకు ఉచిత సేవలు
- ఆర్థో ప్లాస్టీ జాతీయ సమ్మిట్ సభలో టిటిడి ఇఒ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ప్రపంచ స్థాయి వసతులతో అభివృద్ధి చేసిన బర్డ్ ఆస్పత్రి దేశంలోని అనేక క్లిష్టమైన సర్జరీలకు రెఫరల్ ఆస్పత్రిగా తయారైందని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి చెప్పారు. తిరుపతిలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్లో శుక్రవారం బర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ స్థాయి ఆర్థో ప్లాస్టీ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ దేశంలో ఇలాంటి సమ్మిట్లు అరుదుగా జరుగుతాయని, అందులోనూ పది నుండి 12 మాత్రమే లైవ్ సర్జరీలు చేస్తారని చెప్పారు. బర్డ్ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న సమ్మిట్‌లోనే 22 లైవ్ సర్జరీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలో పేరొందిన టాప్ 20 ఆర్థో సర్జన్లు ఇక్కడికి వచ్చి సర్జరీలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది సర్జన్లు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి సమ్మిట్‌లు సర్జరీల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. బర్డ్‌లో క్లిష్టమైన, అరుదైన ఆపరేషన్లే కాకుండా సెరిబ్రల్ పాల్సీతోపాటు ఇతర క్లిష్టమైన ఆపరేషన్లను పేదలకు ఉచితంగా చేస్తున్నామన్నారు. సమ్మిట్ నిర్వహిస్తున్న బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ బృందాన్ని ఇఒ ప్రత్యేకంగా అభినందించారు.

జెఇఒ సదా భార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర, బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి, మెరిల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ వివేక్, తిరుపతి ఆర్థో పెడిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పూర్ణ చంద్ర రావు, సహ అధ్యక్షులు డాక్టర్ విష్ణుకుమార్ పాల్గొన్నారు. ఆస్పత్రిలోని అధునాతన ఆపరేషన్ థియేటర్ల నుండి వైద్య నిపుణులు నిర్వహించిన క్లిష్టమైన సర్జరీలను సర్జన్లు లైవ్ ద్వారా వీక్షించారు.

గ్లోబల్ సంస్థల సరసన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్

ముంబయి : గ్లోబల్ దిగ్గజ బ్యాంక్‌ల సరసన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ చేరనుంది. హెచ్‌డిఎఫ్‌సిని విలీనం చేసుకున్న తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అమెరికా, చైనాకు చెందిన దిగ్గజ బ్యాంకుల సరసన చేరనుందని రిపోర్ట్‌లు వస్తోన్నాయి. జులై 1న వీటి విలీనం పూర్తి కానుంది. అనంతరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మార్కెట్ విలువ 172 బిలియన్ డాలర్లకు పెరగనుంది. దీంతో జెపి మోర్గాన్ ఛేజ్, ఇండస్ట్రియల్ బ్యాంక్ ఆఫ్ చైనా, బ్యాంక్ ఆఫ్ అమెరికా తర్వాత స్థానంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నిలువనుంది. విలీనం అనంతరం 12 కోట్ల ఖాతాదారులతో అతిపెద్ద బ్యాంక్‌గా అవతరించనుంది. బ్యాంకు శాఖల సంఖ్య 8,300కు, ఉద్యోగుల సంఖ్య 1.77 లక్షలుగా ఉండనుంది.

ఉమ్మడి పౌరస్మృతి పేరిట విషప్రచారం

- బిజెపి విధానాలను తిప్పికొట్టాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

ఉమ్మడి పౌరస్మృతి పేరిట బిజెపి చేస్తోన్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి పౌరస్మృతికి ప్రజల మద్దతు ఉందని చెప్పి, మోసపూరితంగా చట్టం చేసేందుకు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. బిజెపి నాయకులు రాష్ట్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ, మోడీ అమలు చేస్తోన్న సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా ప్రజలతో మిస్డ్‌కాల్ చేయిస్తున్నారని తెలిపారు. వాస్తవానికి యూనిఫామ్ సివిల్ కోడ్‌కి మద్దతుగా ఈ విధంగా చేస్తున్నారని పేర్కొన్నారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌పై జులై 6వ తేదీలోపు మద్దతు తెలియజేయమని కేంద్ర ప్రభుత్వం కోరుతోందన్నారు. సంబంధిత వర్గాలతో సంప్రదింపులు జరిపి చట్టాన్ని రూపొందించాలేగానీ, తప్పుడు అకౌంట్లతో మద్దతు ఉందని ప్రకటించుకోవడం సరికాదన్నారు. అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్ గురించి పెదవిప్పని ప్రధాని మోడీ భోపాల్‌లో వివాహం, విడాకులు, సంరక్షణ, ఆస్తులు, చట్టాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం ఉండే విధంగా అన్ని మతపరమైన చట్ట సవరణలు అవసరమని ఆమె తెలిపారు. మతాలకతీతంగా వ్యక్తిగత చట్టాలను అనుసరించేందుకు మెజార్టీ ప్రజలను సంసిద్ధం చేయాలని, మతాల ఆధారంగా ఏర్పాటు చేసిన చట్టాలలో ఆయా మత సంప్రదాయాలతోపాటుగా సమాన హక్కును పొందుపరచాలని కోరారు.

సంపాదకీయం

ప్రజాస్వామ్యం ఖూనీ

తమిళనాడు గవర్నరు ఆర్‌ఎన్‌ రవి వ్యవహారశైలితో గవర్నర్ల వ్యవస్థ మరోమారు చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి అభిప్రాయం తీసుకోకుండా రాష్ట్ర మంత్రి సెంథిల్‌ బాలాజీని డిస్మిస్‌ చేయడం, విమర్శలు రావడంతో అదే రోజు అర్ధరాత్రి తన నిర్ణయాన్ని ఉప సంహరించుకోవడం గంటల వ్యవధిలో జరిగిపోయాయి. డిస్మిస్‌ చేసే అధికారం మీకెక్కడిది అంటూ ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ నిలదీయడం, న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించడంతోనే గవర్నర్‌ రవి దిగిరావాల్సివచ్చింది. ఈ విషయంలో అటార్నీ జనరల్‌ అభిప్రాయం తీసుకోవాల్సిందిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌ షా సూచించారని, అటార్నీ జనరల్‌ సలహా తీసుకోవాల్సివున్నందున సెంథిల్‌ డిస్మిస్‌ను తదుపరి ఉత్తర్వుల వరకూ నిలిపేస్తున్నామని ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అర్ధరాత్రి రాజ్‌భవన్‌ నుంచి లేఖ వెళ్లింది. అంటే డిస్మిస్‌ చేయడం, విరమించుకోవడం అంతా అమిత్‌ షా కనుసన్నల్లోనే జరిగాయన్నమాట!

ఎన్నికైన ప్రభుత్వంతో నిత్యం కయ్యానికి కాలుదువ్వే వ్యక్తిగా అత్యంత వివాదస్పద వ్యక్తిగా ఆర్‌ఎన్‌ రవి జాతీయస్థాయి గుర్తింపు పొందారు. ఆయన వ్యవహారశైలి ఫక్తు సంఘ్‌పరివార్‌ బంటును తలపిస్తుంటుంది. రాజ్యాంగ పదవిలో ఉన్నాన్న స్పృహ కూడా ఉండదు. తనకుండే అధికారాలను మరిచి, తన పరిధిని దాటి ప్రవర్తించడం రాజ్‌భవన్‌లో కాలుమోపిన నాటి నుంచీ కొనసాగిస్తున్నారన్న విమర్శలున్నాయి. 2016 నాటి పాత కేసులో ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డైరెక్టరేట్‌ (ఇడి) అరెస్టు చేసిన బాలాజీకి ఈ నెల 21న శస్త్ర చికిత్స కూడా జరిగింది. ఏకంగా రాష్ట్ర సచివాలయంలోకి చొరబడి ఇడి సోదాలు జరిపిన నేపథ్యంలో సెంథిల్‌ గుండెపోటుకు గురయ్యారు. పదుల సంఖ్యలో క్రిమినల్‌ కేసులను ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రులను కూడా ఇలానే చూస్తారా? అంటూ దేశవ్యాప్తంగా మోడీ సర్కార్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాల రాష్ట్రాల్లోని రాజకీయ నేతలను కేంద్ర దర్యాప్తు సంస్థలతో బెదిరింపులకు గురిచేసి లబ్ధి పొందాలనేది బిజెపి ఎత్తుగడ. ప్రజాకోర్టులో పాచికలు పారకపోవడంతోనే గవర్నర్ల వ్యవస్థను దుర్వినియోగం చేసి పంతం నెగ్గించుకోవాలనే బిజెపి ఇంతటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోంది.

బిజెపియేతర ప్రభుత్వాలున్న ప్రతి రాష్ట్రంలోనూ గవర్నర్ల తీరు ఇలాగే వుంటోంది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఆధిపత్య ధోరణితో రాష్ట్రాలను నిర్వీర్యం చేస్తూ వస్తోంది. రాష్ట్రాలకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నిధులను నిరాకరిస్తోంది. రాష్ట్ర పరిధిలోని అంశాల్లోకి దొడ్డి దారిన చొరబడి హక్కులను కాలరాస్తోంది. బలమైన రాష్ట్రాలతోనే బలమైన కేంద్రం రూపుదిద్దుకుంటుందన్న సహజ సూత్రాన్ని సైతం విస్మరించి ప్రతిపక్షాల పాలనలోని రాష్ట్ర ప్రభుత్వాలను వివిధ రూపాల్లో వేపుకుతింటోంది. వినాశకరమైన ఈ విధానాలను ప్రతిఘటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై అక్కడి గవర్నర్ల ద్వారా నిత్యం ఘర్షణలు రాజేస్తూ ప్రజాస్వామ్యాన్ని మోడీ సర్కార్‌ ఖూనీ చేస్తోంది.

ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులతో ప్రభుత్వాన్ని ఏర్పాటయ్యేలా చూడటం, ముఖ్యమంత్రి నియామకం, ఆయన సలహా మేరకు కేబినెట్‌ కూర్పు ఇవన్నీ గవర్నరుకు రాజ్యాంగ బద్ధంగా ఉన్న హక్కులే. కానీ గవర్నరు నిమిత్తమాత్రుడే. మంత్రులను నియమించడం లేదా తొలగించడం.. అన్నీ ముఖ్యమంత్రి సలహా ప్రకారమే చేయాలని రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్నవారిదే అంతిమ నిర్ణయమని సుప్రీంకోర్టు ఇటీవలే తేల్చి చెప్పింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వాలను ఏమాత్రం లెక్కచేయకుండా, కనీసం పరిగణలోకి కూడా తీసుకోకుండా రాజ్‌భవన్‌ పాలనాధీశులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. బిజెపియేతర ప్రభుత్వాలున్న ప్రతిరాష్ట్రంలోనూ గవర్నర్లు అక్కడి ప్రజా ప్రభుత్వాలకు పక్కలో బల్లెంలా తయారయ్యారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న ఆర్‌ఎన్‌ రవి ఆ రాజ్యాంగ బద్ధ పదవికి అనర్హుడు. ఆయనను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలి. కేంద్రం చేతిలో కీలుబొమ్మల్లా మారకుండా గవర్నర్ల వ్యవస్థలో కూడా మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మంచి మాట



ప్రతి దేశంలోనూ కార్మిక వర్గం
తన పోరాటాల ద్వారానే
పోరాడటం గురించి నేర్చుకుంటుంది.
- రోజా లక్సెంబర్గ్

Rosa Luxemburg

నిరంతర కార్యదక్షుడు కొరటాల

నివాళి

వి. కృష్ణయ్య

బాల్యంలో స్వాతంత్రోద్యమం, యవ్వనంలో కమ్యూనిస్టు ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొంటూ రాటుదేలిన యోధుడు కొరటాల సత్యనారాయణ. కొరటాల అని అందరూ ఆప్యాయంగా పిలుచుకునే ఆయన భౌతికంగా మనల్ని వీడి నేటికి పదిహేడు సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సమర యోధుడు, రాష్ట్రంలో మలి తరం కమ్యూనిస్టు నేతల్లో ఒకరు అయిన కొరటాల తెలుగునాట ప్రత్యామ్నాయ మీడియా కేంద్రంగా ప్రజాశక్తి అభివృద్ధిలోనూ చురుకైన పాత్ర పోషించారు. నేడు ఆయన మన మధ్య లేకపోయినా ఆయన అందించిన వారసత్వం ఉంది. 1923 సెప్టెంబరు 21న గుంటూరు జిల్లా అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామంలో బుచ్చయ్య, శేషమ్మ దంపతులకు కొరటాల జన్మించారు. తురిమెళ్ల హైస్కూలులో చదువుతున్న కాలంలోనే ఆయనలో ఒక తిరుగుబాటుదారుడు మనకు అగుపిస్తాడు. ఎస్‌ఎస్‌ఎల్‌సి పరీక్షల్లో డిటెన్షన్‌ విధానానికి వ్యతిరేకంగా తురిమెళ్ల హైస్కూలులో 11 రోజుల సమ్మెకు నాయకత్వం వహించారు. 1942లో గుంటూరు ఎ.సి కాలేజీలో ఇంటర్మీడియెట్‌ కోర్సులో చేరారు. ఇంటర్‌ రెండవ సంవత్సరం మధ్యలోనే చదువుకు స్వస్తి చెప్పి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. మాకినేని బసవ పున్నయ్య, మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధర రావులతో పరిచయాలేర్పరచుకుని మార్క్సిజం, లెనినిజం విప్లవ పంథాలో పయనించారు. 1942 సెప్టెంబరులో కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా చేరారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుని స్థాయికి చేరుకున్నారు. 1945లో మేనకోడలు సుశీలను వివాహమాడారు. 1962 అసెంబ్లీ ఎన్నికలో వేమూరు నుంచి మొదటిసారి గెలిచారు. రెండోసారి 1978లో రేపల్లె నుంచి శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. 1952లో జరిగిన పార్లమెంటు ఎన్నికల నాటికి పిన్న వయస్కుడే అయినా ఉద్యమాల్లో రాటుదేలిన అనుభవంతో తెనాలి లోక్‌సభ స్థానానికి పోటీచేసి కేవలం 1,100 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1991-97 మధ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా, 2002 నుంచి 2005 వరకు పొలిట్‌బ్యూరో సభ్యునిగా బాధ్యతలు నిర్వహించారు. చైనా, బల్గేరియాలలో పర్యటించారు. సీనియర్‌ నాయకుడిగా ఉన్నప్పటికీ ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. వృద్ధాప్యంలో ఉన్నా కొత్తగా పార్టీలోకి వచ్చే యువ కార్యకర్తలు, నాయకులతో చక్కగా కలిసి పోయేవారు. 'ఏరా బాబూ' అనే ఆయన పిలుపులో ఆత్మీయత ఉట్టిపడేది. త్యాగ నిరతికి, మానవతా విలువలకు ఆయన ప్రతీక. అందుకే పార్టీ కార్యకర్తలు ఆయన వద్దకు వెళ్లి తమ సమస్యలను నివేదించేవారు. ఆయన కూడా వారిని చొరవతో అక్కున చేర్చుకునేవారు. ఆయన దగ్గర తరాల అంతరాలు ఎప్పుడూ కనిపించేవి కావు. ఆ విధంగా ఆయన రెండు తరాలకు వారధిగా నిలిచారు.

సమస్యను అధ్యయనం చేసి, దానిపై ప్రజలను చైతన్య పరచి పోరాటాల్లోకి సమీకరించడం కొరటాలకు వెన్నతో పెట్టిన విద్య. 1946-48 మధ్య గుంటూరు జిల్లాలో బహుముఖ ఉద్యమాలను నిర్వహించారు. అందులో ముఖ్యమైనవి రొంపేరు బంజరు పోరాటం, లంక భూముల వేలం, బంజర్ల నుంచి పేదల తొలగింపు వ్యతిరేక పోరాటం వంటివి ఉన్నాయి. వ్యవసాయ కార్మికుల వేతనాల కోసం సమ్మెలు, రజకుల మేరల పెంపు, పాలేర్ల జీతాల కోసం పోరాటాలు నడిపారు. సమాజానికి శాపంగా మారిన కుల వివక్షపై పిడికిలి బిగించారు. శాసనసభ్యునిగా ఉండగా భూమిశిస్తు, భూ సంస్కరణలు, నీటి వనరుల పంపిణీ, చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. విద్యార్థి, రైతు, వ్యవసాయ కార్మిక, చేనేత కార్మిక సంఘాల్లో కార్యకర్తగా, నాయకునిగా తనకున్న అపార అనుభవంతో అసెంబ్లీలో ఏ సమస్యపైన అయినా లోతుగా విశ్లేషించి మాట్లాడేవారు. సూటిగా, పదునైన విమర్శలు చేసేవారు. ఆ సమస్యకు నిర్దిష్ట పరిష్కారాలను సూచించేవారు.

నేడు కా॥ కొరటాల సత్యనారాయణ వర్ధంతి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఆయనకు మంచి పట్టు ఉండేది. గుంటూరు జిల్లా కాజ గ్రామంలో సుందరయ్యగారు నిర్వహించిన 'గ్రామీణ పేదలు-భూ పంపకం' సర్వేలో కొరటాల స్వయంగా పాల్గొన్నారు. గ్రామీణ పేదల పరిస్థితిని అధ్యయనం చేసి పత్రికలో పలు విశ్లేషణాత్మక వ్యాసాలు రాశారు. 1982లో గుంటూరు జిల్లాలో పత్తి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమైనప్పుడు ఆ సమస్య తీవ్రతపై మొట్టమొదట స్పందించింది ఆయనే. రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడంతో 13 సంఘాలతో కలిపి అఖిలపక్ష సమావేశం జరిపి కార్యాచరణకు పూనుకున్నారు. ఈ ఆత్మహత్యలకు దారితీసిన పరిస్థితులను అధ్యయనం చేసేందుకు నిపుణుల కమిటీని వేయాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో ఆయనే చొరవ తీసుకుని పిఎ చౌదరి కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ కమిషన్‌ చేసిన నిర్ధారణలు, సిఫారసులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిలదీశారు. పొగాకు, మిర్చి, వరి, తదితర పంటలకు గిట్టుబాటు ధర కోసం రైతు సంఘం ఆధ్వర్యాన రాజీ లేని పోరాటం సాగించారు. ఆ విధంగా ప్రతి క్షణం పార్టీ గురించి, ప్రజల గురించే ఆయన తపన పడేవారు. జీవిత చరమాంకంలో తన వద్ద మిగిలిన ఆస్తిని కూడా పార్టీకి ఇచ్చేశారు.

> **ప్రజాశక్తి పదకొండు ఎడిషన్లతో ఆనాడు రాష్ట్రమంతటా విస్తరించిందంటే అందులో కొరటాల కృషి ఎంతో ఉంది. 'గొలుసు కట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుంచి మీడియా విముక్తి కావాలని, లేకుంటే పత్రికా రంగం మనుగడే ప్రమాదంలో పడుతుందని' పత్రికా రంగ పితామహుడిగా పేరొందిన ఎం చలపతిరావు మాటలను ఆయన సదా గుర్తు చేస్తుండేవారు. ఈ చరాచర జగత్తులో మార్పు ఒక్కటే శాశ్వతమైనది. దానిని నువ్వు అవకాశంగా పరిగణిస్తావో, ముప్పుగా భావిస్తావో అది నీ ఆలోచనను బట్టి ఉంటుంది. కానీ, ఈ పోటీ ప్రపంచంలో నువ్వు నెగ్గుకు రావాలంటే ఆ వేగాన్ని, పోటీని తట్టుకునే శక్తిసామర్థ్యాలను సంతరించుకోవాలి అన్న నానుడిని ఆచరణలో చూపించిన కమ్యూనిస్టు యోధుడు కొరటాల.**

ప్రజాశక్తి అభివృద్ధికి విశేష కృషి

మోటూరు హనుమంతరావు అనారోగ్యం పాలైన నేపథ్యంలో అనుకోకుండా ప్రజాశక్తి సాహితీ సంస్థ ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. ప్రజాశక్తిని అభివృద్ధి చేయడంలో ఆయన అందించిన తోడ్పాటు మరువలేనిది. నిత్యం పత్రికలను చదివే అలవాటు ఉన్న కొరటాల తన అనుభవాన్ని ఉపయోగించి ప్రతి అక్షరం ప్రజల పక్షం వహించేలా ప్రజాశక్తిని తీర్చిదిద్దాలని తపించారు. సరళీకరణ విధానాల నేపథ్యంలో కార్పొరేట్‌, విదేశీ కంపెనీలు మన మీడియాను కబళిస్తున్న స్థితిలో ప్రత్యామ్నాయ మీడియా బలపడాల్సిన అవసరాన్ని ఆయన ఎప్పుడూ నొక్కి చెబుతుండేవారు. ప్రజాశక్తి పత్రికలో శీర్షికలు, వార్తలు, వ్యాసాలు, సంపాదకీయాలు, ఫీచర్స్‌ అన్నిటినీ క్షుణ్ణంగా చదివి అందులోని మంచి చెడులను ఎప్పటికప్పుడు సంబంధిత బాధ్యుల దృష్టికి తెచ్చేవారు. ఎడిషన్ల స్థాపనలో, విస్తరణలో, జిల్లా టాబ్లాయిడ్‌లను మరింత మెరుగుపరచే విషయంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన దీర్ఘకాలం ఆసుపత్రిలో ఉండి ఇంటికి తిరిగి వచ్చినప్పుడు వైద్యులు విశ్రాంతి తీసుకోమని ఇచ్చిన సలహాను లెక్కచేయకుండా ప్రజాశక్తి మేనేజర్ల సమావేశంలో రోజంతా పాల్గొన్నారు. ప్రజాశక్తి సాహితీ సంస్థ ఛైర్మన్‌గా పెద్దరికంతో కాకుండా ప్రత్యక్షంగా పత్రిక అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషిచేశారు. ప్రజాశక్తి పదకొండు ఎడిషన్లతో ఆనాడు రాష్ట్రమంతటా విస్తరించిందంటే అందులో కొరటాల కృషి ఎంతో ఉంది. 'గొలుసు కట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుంచి మీడియా విముక్తి కావాలని, లేకుంటే పత్రికా రంగం మనుగడే ప్రమాదంలో పడుతుందని' పత్రికా రంగ పితామహుడిగా పేరొందిన ఎం చలపతిరావు మాటలను ఆయన సదా గుర్తు చేస్తుండేవారు. శోధన, పరిశోధన అంటే ఆయనకు ఎనలేని మక్కువ. ఆయన అభిరుచికి తగినట్టుగానే సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొరటాల పేరుతో 'శోధన' విభాగాన్ని ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో నెలకొల్పడం జరిగింది. ఈ చరాచర జగత్తులో మార్పు ఒక్కటే శాశ్వతమైనది. దానిని నువ్వు అవకాశంగా పరిగణిస్తావో, ముప్పుగా భావిస్తావో అది నీ ఆలోచనను బట్టి ఉంటుంది. కానీ, ఈ పోటీ ప్రపంచంలో నువ్వు నెగ్గుకు రావాలంటే ఆ వేగాన్ని, పోటీని తట్టుకునే శక్తిసామర్థ్యాలను సంతరించుకోవాలి అన్న నానుడిని ఆచరణలో చూపించిన కమ్యూనిస్టు యోధుడు కొరటాల.

/వ్యాసకర్త ఎ.పి రైతుసంఘం అధ్యక్షులు,
సెల్ : 9090499000 /

జనవాక్యం

అందనంత దూరాన నిత్యావసరాలు

దేశవ్యాప్తంగా ఆహార పదార్థాల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారమౌతున్నాయి. గత నెలలో టమాటో ధరకన్నా ఈ నెల ధర రెండింతలై 100 రూపాయలైంది (ఇదే టమోటో మార్కెట్‌లో ధర రూపాయి కూడా పలకనందుకు రెండు నెలల క్రితం రైతులు పొలాల్లోన్నే వదిలెయ్యడం ఒక బాధాకర దృశ్యం). అలాగే పప్పులు, పాలు, కూరగాయలు ఇతర నిత్యావసర ధరలన్నీ పైపైకే చూస్తున్నాయి. వాతావరణ మార్పుల్ని, ముఖ్యంగా తగ్గిన వర్షాల్ని చూస్తే రానున్న ఖరీఫ్‌ కాలంలో కూడా దిగుబడి తగ్గబోతోంది. ఉన్నంతలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటే సామాన్యులపై తిండి ధరల భారం తగ్గుతుంది. లేదంటే సరైన తిండికి, పోషకాహారానికి ఎక్కువ మంది ప్రజలు దూరమౌతారు. గతంతో పోల్చినపుడు జనంలో వ్యక్తిగతంగా చేసే ఆహార వ్యయం తగ్గినట్టు గణాంకాలు చెప్తున్నాయి. అంటే దానర్థం తక్కువ ఖర్చుతో తిండి గడుస్తున్నట్లు కాదు. తిండి తగ్గించడం ద్వారా ఆహారం కోసం తక్కువ ఖర్చు చేస్తున్నట్టు. స్థూల జాతీయోత్పత్తితో పోల్చి చూసినప్పుడు ఈ విభాగంలో ఖర్చు తగ్గడం ఆర్థికానికి శుభమూ కాదు. ఆరోగ్యకరమూ కాదు. ప్రభుత్వం వెంటనే ధరల నుండి ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో సబ్సిడీతో టమోటాలందించే చర్యలు చేపట్టింది ప్రభుత్వం. ఇలాంటి తక్షణ ఉపశమన చర్యలతో బాటు సమగ్ర ప్రణాళికలు దీర్ఘకాలికంగా దేశవ్యాప్తంగా అవసరం. ఉదాహరణకు శీతల గిడ్డంగులు సరిపడా నిర్మిస్తే అధిక పంటలు వచ్చినపుడు రైతులు ధర లేక దినుసుల్ని రోడ్డుపై పారబోసే దుస్థితి తప్పుతుంది. మార్కెట్‌ నిర్వహణ ద్వారా సప్లైలో ఒడిదుడుకులు తగ్గి ధరలు స్థిరంగా ఉంటాయి. రైతులు కూడా పంట వెయ్యడానికి ఉత్సాహం చూపుతారు. మార్కెట్‌లో ఫ్యూచర్‌ ట్రేడింగ్‌ లాంటివి అరికట్టాలి. బలమైన మానవ వనరులుంటేనే బలమైన ఆర్థిక శక్తిగా భారత్‌ రూపుదిద్దుకుంటుంది. ఆర్థిక నిర్వహణలోనూ మానవ వనరుల కోణం విస్మరించరానిది.

- డా. డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

రైతుకి దళారీ పోటు

రైతు పొలంలో విత్తు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఆరుగాలం కష్టం చేస్తాడు. తీరా పంట చేతికి వచ్చేసరికి దళారుల బెడద ఎక్కువవుతోంది. రైతు పంటను అమ్మేందుకు వెళ్తే దళారులు అంతా కుమ్మక్కై పంటకు ధర లేకుండా చేస్తున్నారు. దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కుటుంబంలో ఉన్న అందరూ పంట మీద ఆధారపడి కష్టపడి పని చేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేయాలి. రైతులు పండించిన పంటకు ప్రభుత్వమే మద్దతు ధరను కల్పించి కొనుగోలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలి.

- జాకీర్,
మురవని, కర్నూల్.

ప్రబలుతున్న వ్యాధులు

రాష్ట్ర వ్యాప్తంగా అతిసార, జ్వరం, జలుబు, దగ్గు తదితర ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రజలు ఆసుపత్రులకు పోటెత్తుతున్నారు. పారిశుధ్య లోపంతో పరిస్థితి రోజు రోజుకి తీవ్రమవుతోంది. డ్రైన్లు, మురికి నీటి కాలువలు వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయాయి! వర్షాలు పడుతుండటంతో, ఎక్కడి నీరు అక్కడే నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మరోవైపు నాసిరకం మద్యం సేవించి, దినసరి కూలీలు, రెక్కాడితే గానీ డొక్కాడని అభాగ్యులు కాలేయ జబ్బులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగినంతమంది వైద్యులు, మందులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆసుపత్రుల్లో లోపాలను గుర్తించి పేద ప్రజలకు అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.

- జి. రామకృష్ణ,
ఏలూరు, ఏలూరు జిల్లా.

లేపాక్షి హబ్‌లో రాజకీయ మాయాజాలం

విమర్శ

పాలకుల ఆశ్రయం వున్న పెట్టుబడిదారులు లెక్కలేనన్ని మార్గాల్లో సంపద పోగేసుకోవచ్చునడానికి సాక్ష్యం లేపాక్షి నాలెడ్జ్‌ హబ్‌. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు లేపాక్షి నాలెడ్జ్‌ హబ్‌ రావడం ద్వారా వేల కోట్ల పెట్టుబడులు, లక్షన్నర ఉద్యోగాలు వస్తాయని పాలకులు హామీ ఇచ్చి 2008-09 సంవత్సరాల్లో భూసేకరణ చేపట్టారు. బెంగళూరు-హైదరాబాద్‌ జాతీయ రహదారి పక్కనే ఆంధ్రప్రదేశ్‌ సరిహద్దు మొదలైనప్పటి నుండి సుమారు 18 కి.మీ దూరం పొడవున 8,844.01 ఎకరాల భూములు సేకరించారు. ఈ భూములు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి అతి సమీపంలో వున్నాయి. ఇంత విలువైన భూములను రైతుల నుండి చౌకగా సేకరించారు. ఎసైన్డ్‌ భూమి ఎకరం రూ. లక్ష 75 వేలు, ప్రభుత్వ భూమికి రూ. 50 వేలు, పట్టా భూములకు గరిష్టంగా మూడు లక్షల రూపాయలకు నాటి రాజశేఖర రెడ్డి ప్రభుత్వం సేకరించింది. 2009లో ఆంధ్రప్రదేశ్‌ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) లేపాక్షి నాలెడ్జ్‌ హబ్‌ సంస్థతో ఒప్పందం చేసుకొని అతి చౌకగా రూ.125 కోట్ల రూపాయలకు ఈ మొత్తం భూములను అప్పగించింది. లేపాక్షి నాలెడ్జ్‌ సంస్థ ఆ తర్వాత 'ఇందూ ప్రాజెక్ట్స్‌'కు చెందిన సంస్థగా మారింది. ఒప్పందం ప్రకారం భూములు స్వాధీనం చేసుకున్న 10 నుండి 15 సంవత్సరాల్లోపు 8 వేల కోట్ల నుండి 10 వేల కోట్ల పెట్టుబడులతో ఒకటిన్నర లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలి. అయితే పరిశ్రమ స్థాపించిందీ లేదు. ఒక్క ఉద్యోగం ఇచ్చిందీ లేదు.

వి. రాంభూపాల్

పాలకుల తోడుంటే కోట్లల్లో లాభం

లేపాక్షి నాలెడ్జ్‌ హబ్‌ భూముల బాగోతం పరిశీలిస్తే ఆశ్రిత పెట్టుబడిదారుల దగ్గర పెద్దఎత్తున సంపద ఎలా పోగుబడుతుందో అర్థమవుతుంది. భూముల సేకరణ, నకిలీ సంస్థల ఏర్పాటు, వివిధ సంస్థల మధ్య భూముల బదలాయింపు, బ్యాంకుల్లో రుణాలు పొందడం, ఎగవేతలు, దివాలా పేరుతో అతి తక్కువ మొత్తాన్ని నిర్ణయించడం, ప్రజా సంపద లూటీ చేయడం వంటి వివిధ దశల్లో జరుగుతుంది. అన్ని దశల్లో పెట్టుబడి లాభపడడం దీని ప్రత్యేకత. ఈ ప్రక్రియలో మొదటి దశ భూముల సేకరణ. భూములు పొందిన ఇందూ సంస్థ ఇక్కడ పరిశ్రమలు స్థాపించడం కంటే ఈ భూములను ఇతర సంస్థలకు అమ్మడం, బ్యాంకుల్లో తాకట్టు పెట్టి భారీ ఎత్తున సంపద పోగేసుకోవడమే తన లక్ష్యంగా అడుగులు వేసింది. నకిలీ సంస్థలను ఏర్పాటు చేసి వాటికి భూ బదలాయింపు చేయడం రెండవ దశ. లేపాక్షి హబ్‌కు ఇచ్చిన భూముల్లో కొన్ని వేల ఎకరాలను వివిధ సంస్థలకు అమ్మివేసేందుకు లేపాక్షి సైన్స్‌ అండ్‌ టెక్నాలజీ పార్క్స్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌, లేపాక్షి హెరిటేజ్‌ వెల్‌నెస్‌ విలేజ్‌ ప్రైవేట్‌ అనే రెండు కొత్త సంస్థలను సృష్టించింది. మొదటి సంస్థకు 2,000 ఎకరాలు, రెండో సంస్థకు 650 ఎకరాలను ఇందూ సంస్థ బదిలీ చేసింది. ఇలా బదిలీ చేయడానికి అవసరమైన ఖర్చుల కోసం ఢిల్లీకి చెందిన 'గ్లోబల్‌ ఎమర్జింగ్‌ మార్కెట్స్‌ ఇండియా లిమిటెడ్‌'తో రూ.5 కోట్లను లేపాక్షి నాలెడ్జ్‌ అప్పుగా తీసుకుంది. లేపాక్షి తాను సృష్టించుకున్న రెండు సంస్థలకు బదిలీ చేసిన 2,650 ఎకరాల భూమిని ఈ గ్లోబల్‌ సంస్థకు రూ.238.5 కోట్లకు 2012 మార్చి 19న ఇందూ సంస్థ అమ్మివేసింది. లేపాక్షి భూముల సేకరణలో జరిగిన అక్రమాలపై విచారణ, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డిపార్ట్‌మెంట్‌ భూములను తన ఆధీనంలోకి తీసుకుంది. ఇందూ కంపెనీ గ్లోబల్‌కు రూ.5 కోట్ల అప్పు చెల్లించలేదు.

> **భూముల కేటాయింపు నుండి భూములను చౌకగా కొట్టేసే ఈ క్రమంలో నష్టపోయింది మాత్రం భూములు కోల్పోయిన రైతులు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు. అంటే ఆ బ్యాంకుల్లో దాచుకున్న మధ్యతరగతి ప్రజలు. ఉద్యోగాల ఆశ చూపి తమ పొలాలను పొందిన పెట్టుబడిదారులు, వారికి అండగా నిలిచిన రాజకీయ నేతలు... వేలు, లక్షల కోట్ల రూపాయలు లాభపడుతుంటే...భూములు కోల్పోయి అనాథలుగా మారిన రైతు, కూలీలు వలస జీవులుగా మారారు.**

తాము ఇందూ సంస్థకు ఇచ్చిన రూ.5 కోట్లు వడ్డీతో కలిపి రూ.25.84 కోట్లు అయిందని, తమకు ఇస్తామన్నా 2,650 ఎకరాల భూమిని లేపాక్షి సైన్స్‌ అండ్‌ టెక్నాలజీ పార్క్స్‌, లేపాక్షి హెరిటేజ్‌ సంస్థలు ఇవ్వలేదని అందువల్ల ఆ రెండు సంస్థలపై దివాలా చర్యలు చేపట్టాలని గ్లోబల్‌ సంస్థ 2021లో జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్‌ (ఎన్‌సిఎల్‌టి) బెంగళూరులో పిటిషన్‌ వేసింది. 2,650 ఎకరాల భూమి కోసం రూ.238.5 కోట్లు చెల్లించాల్సిన గ్లోబల్‌ సంస్థ ఇందూకు రూ.5 కోట్లు అప్పు ఇవ్వడమేమిటి?! వందల కోట్ల ఇందూ సంస్థ రూ.5 కోట్ల అప్పు తీర్చలేకపోవడమేమిటి?! అప్పు తీర్చలేదు కాబట్టి దివాలా పద్ధతులు అనసరించి 2,650 ఎకరాల భూమిని (ప్రస్తుత ధర ప్రకారం ఆ భూముల ధర సుమారు రూ.1500 నుండి రూ.1700 కోట్లు) ఆ రూ.5 కోట్లకే గ్లోబల్‌ సంస్థకు అప్పగించే ప్రయత్నాలు చూస్తుంటే ఆశ్రిత పెట్టుబడి ఎలా సంపదను పోగేసుకుంటుందో అర్థమవుతుంది.

చౌకగా భూములు కొల్లగొట్టడం

గ్లోబల్‌ సంస్థకు బదిలీ చేయాల్సిన 2650 ఎకరాలు పోగా మిగిలిన భూముల్లో 4,191 ఎకరాలను ఇందూ సంస్థ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి పెద్ద ఎత్తున రుణాలను తీసుకోవడం మూడో దశ. ఇలా ఇందూ ప్రాజెక్టు వివిధ భూములను 11 బ్యాంకుల్లో తాకట్టుపెట్టి తీసుకున్న అప్పులు 2019 మార్చి నాటికి రూ. 4,189.95 కోట్లు. ఇందులో లేపాక్షి నాలెడ్జ్‌ భూములు కూడా వున్నాయి. ఇందూ సంస్థకు ఇచ్చిన మొత్తం రుణంలో స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియాది రూ.996.62 కోట్లతో మొదటి స్థానం. ఇందూ ప్రాజెక్ట్స్‌ సంస్థ దివాలా తీసినట్లు ఆ తర్వాత మరో అంకానికి తెరతీసింది. రైతులు పంటల సాగు కోసం తీసుకున్న అప్పు సకాలంలో చెల్లించకపోతే వేలం నోటీసులు పంపి, ఆ రైతు అకౌంట్‌లో ఏ డబ్బు పడ్డా వాటిని పాత అప్పుకు వడ్డీతో సహా జమ చేసుకుంటున్న ప్రభుత్వ విధానాలు... బడా కంపెనీలకు ఎలా ప్రజా సంపదను దోచి పెడతాయో ఇందూ ప్రాజెక్ట్స్‌ దివాలా ప్రక్రియ స్పష్టం చేస్తుంది.

ఈ సంస్థకు అప్పు ఇచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు క్లెయిమ్‌ చేసిన మొత్తం 2019 మార్చి 5 నాటికి రూ.4,189.94 కోట్లు కాగా రూ. 4,138.54 కోట్ల అప్పులను రద్దు చేసుకోవడానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అమోదించాయి! ఎవరి సొమ్ము ఎవరికి దానం చేశారు? మిగిలిన మొత్తాన్ని ఎర్తిన్‌ ప్రాజెక్టు అనే కంపెనీ, ట్రాన్స్‌మిషన్‌ అండ్‌ ప్రాజెక్ట్స్‌ భాగస్వామ్యంతో రూ.500 కోట్లు చెల్లించగలమని ప్రతిపాదించడం, అప్పులు ఇచ్చిన సంస్థలు అంగీకరించడం వెంటవెంటనే జరిగిపోవడం ఆశ్రిత పెట్టుబడిదారుల పరిణామంలో నాలుగో దశ. ఎర్తిన్‌ సంస్థ రూ.500 కోట్లు చెల్లించడానికి అంగీకరించడంతో ఇందూ సంస్థ తాకట్టు పెట్టిన ఆస్తులన్నీ ఎర్తిన్‌ కంపెనీకి వెళ్తాయి. ఇందులో లేపాక్షి నాలెడ్జ్‌ హబ్‌కు సంబంధించిన 4,191 ఎకరాలు వున్నాయి. ప్రస్తుతం ఇక్కడ ఎకరం భూమి రూ. 45 లక్షల నుండి రూ. ఒకటిన్నర కోటి వరకు వుంటుంది. ఈ లెక్కన రూ. 500 కోట్లు చెల్లించే ఎర్తిన్‌ సంస్థకు లక్షల కోట్ల భూమి స్వంతం అవుతుంది. ఈ ఎర్తిన్‌ ప్రాజెక్ట్స్‌లో డైరెక్టర్‌గా నేటి ముఖ్యమంత్రి మేనమామ, కమలాపురం శాసనసభ్యుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమారుడు రామానుజుల రెడ్డి వుండడం...కార్పొరేట్‌ సంస్థలకు, రాజకీయ నాయకులకు ఉన్న బంధానికి నిదర్శనం. భూముల కేటాయింపు నుండి భూములను చౌకగా కొట్టేసే ఈ క్రమంలో నష్టపోయింది మాత్రం భూములు కోల్పోయిన రైతులు, అప్పులు ఇచ్చిన బ్యాంకులు. అంటే ఆ బ్యాంకుల్లో దాచుకున్న మధ్యతరగతి ప్రజలు.

ఉద్యోగాల ఆశ చూపి తమ పొలాలను పొందిన పెట్టుబడిదారులు, వారికి అండగా నిలిచిన రాజకీయ నేతలు... వేలు, లక్షల కోట్ల రూపాయలు లాభపడుతుంటే...భూములు కోల్పోయి అనాథలుగా మారిన రైతు, కూలీలు వలస జీవులుగా మారారు.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

రెచ్చిపోయిన గోగూండాలు

- ఆవులను ఎత్తుకెళ్తున్నారంటూ త్రిపురలో మూకదాడి
- గాయాలతో బాధితుడి మృతి

అగర్తల : బిజెపి అధికారంలో ఉన్న త్రిపురలో గోగూండాలు మరోసారి రెచ్చిపోయారు. ఆవులను ఎత్తుకెళ్తున్నాడన్న నెపంతో 41 ఏళ్ల ఒక వ్యక్తిని ఈ గోగూండాలు కొట్టి చంపారు. ఈ దారుణం సెపాహిజల జిల్లాలోని తూర్పు చంద్రపూర్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు చంద్రపూర్ గ్రామానికి చెందిన 41 ఏళ్ల నందు సర్కార్‌ను ఆవులు దొంగతనం చేస్తున్నాడని ఆరోపిస్తూ గురువారం ఉదయం 8 గంటల సమయంలో గోగూండాలు బలవంతంగా ఇంటి నుంచి లాక్కొని వచ్చారు. పశువుల ఈడ్చుకుని తీసుకుని వెళ్లి కరెంటు స్తంభానికి కట్టేశారు. వెంటనే కర్రలతో ఇష్టం వచ్చినట్టు దారుణంగా కొట్టారు. కొద్ది సేపటి తరువాత విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. తీవ్ర గాయాలతో ఉన్న నందు సర్కార్‌ను సమీపంలోని హెల్త్ సెంటర్‌కు తరలించారు. ఆ తరువాత కొద్ది సేపటికే ఆయన చనిపోయారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఇద్దర్ని అరెస్టు చేసినట్లు ఈస్ట్ అగర్తల పోలీస్ స్టేషన్ ఆఫీసర్ ఇన్ చార్జ్ (ఒసి) తెలిపారు. దర్యాప్తును ప్రారంభించినట్లు చెప్పారు. ఈ రాష్ట్రంలో రెండు నెలల క్రితం కూడా ఒకరిని ఇదే విధంగా గోగూండాలు అమానుషంగా పొట్టనపెట్టుకున్నారు.

అమెరికా సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించిన ఒబామా

వాషింగ్టన్ : జాతి లేదా స్వజాతీయత ఆధారంగా యూనివర్సిటీల్లో అడ్మిషన్లు కల్పించడాన్ని నిషేధిస్తున్నట్లు అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ అధ్యక్షుడు ఒబామా తీవ్రంగా స్పందించారు. జాతితో సంబంధం లేకుండా విద్యార్థులందరూ విజయం సాధించేందుకు అవకాశం ఉండేలా ఈ విధానాలు ఉండటం అత్యవసరమని ఒబామా వాదించారు. సమానత్వంతో నిండిన సమాజ నిర్మాణానికి నిశ్చయాత్మక చర్య ఎప్పుడూ పూర్తి సమాధానం కాదని పేర్కొన్నారు. అమెరికాలోని కీలకమైన విద్యాసంస్థలు, యూనివర్సిటీల్లో క్రమ పద్ధతి ప్రకారం మినహాయించబడిన తరాల విద్యార్థులకు... ఆ సీటును పొందేందుకు వారి అర్హత కంటే అదనంగా శ్రమించాల్సి వుందని ఒబామా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో తమ ప్రయత్నాలను రెట్టింపు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

యువత భవిష్యత్తు ఎలా ఉంటుందో, వారికి ఎలాంటి అవకాశాలు కల్పించబడతాయో ఆలోచిస్తుంటే తన హృదయం ముక్కలైపోతుందని మిచెల్ ఒబామా మరో ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు. అవే విద్యావకాశాలను పొందేందుకు ఎప్పుడూ కొంచెం ఎక్కువ శ్రమించాల్సిన విద్యార్థుల్లో ఉన్న బలం, ధైర్యం తనకు తెలుసునని, అమెరికాలోని మిగిలిన వారు కూడా అధికంగా శ్రమించడానికి సిద్ధంగా ఉన్నారని తాను ఆశిస్తున్నానని అన్నారు.

హార్వర్డ్ యూనివర్శిటీ మరియు ఉత్తర కరోలినా యూనివర్శిటీల్లోని అడ్మిషన్ల ప్రక్రియ అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణలోని సమాన రక్షణ నిబంధనను ఉల్లంఘిస్తున్నాయని అమెరికా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

ఈ తీర్పుని డెమొక్రాట్లు తిరస్కరించగా, అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ సహా రిపబ్లికన్లు స్వాగతించారు.

లిథియం పారిశ్రామికీకరణలోకి అడుగుపెట్టిన బొలీవియా

లాపాజ్ : బొలీవియా లిథియం పారిశ్రామికీకరణలోకి అడుగుపెట్టింది. ఈ మేరకు యురేనియం గ్రూప్‌లో ఒకటి, రష్యా అనుబంధ సంస్థల్లో ఒకటైన రోసాటమ్ గురువారం బొలీవియా ప్రభుత్వ సంస్థ లిథియం కంపెనీ వైఎల్‌బితో జరిగిన ఒప్పందంపై సంతకం చేసింది. బొలీవియాలోని పోటోసి నుండి లిథియం కార్బోనేట్ వెలికితీయడంతో పాటు ఉత్పత్తికి సంబంధించి పారిశ్రామిక సముదాయాన్ని నిర్మించడం కోసం ఒప్పందం చేసుకున్నట్లు రోసాటమ్ ప్రెస్ సర్వీస్ తెలిపింది. ఈ ప్రాజెక్టు దక్షిణ అమెరికా దేశంలో ప్రాజెక్టు పూర్తి ఉత్పత్తి గొలుసును సృష్టిస్తుందని రోసాటమ్ ప్రెస్ సర్వీస్ తెలిపింది. ఈ ఒప్పందం రష్యా, బొలీవియాల మధ్య దీర్ఘకాలిక సహకారానికి కొత్త అవకాశాలను సృష్టించిందని రష్యన్ కంపెనీ మొదటి డిప్యూటీ జనరల్ డైరెక్టర్ కిరిల్ కొమరోవ్ తెలిపారు. రోస్టమ్ కోసం లిథియం ఉత్పత్తి రంగంలో బొలీవియాలో ఇది మొదటి భారీస్థాయి ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. ఈ పారిశ్రామిక సముదాయం ఏడాదికి 25,000 టన్నుల లిథియం కార్బోనేట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని అన్నారు. భౌగోళిక, వెలికితీత పరిస్థితులను అనుసరించి ఈ సామర్థ్యం మరింత పెరగవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ముఖ్యమైన వనరు (లిథియం) పారిశ్రామికీకరణ పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామని బొలీవియా అధ్యక్షుడు లాయిస్ అర్సే పేర్కొన్నారు.

రాజీ'డ్రామా'

మణిపూర్‌లో బిజెపి పొలిటికల్ మైండ్‌గేమ్
సిఎం రాజీనామా అంటూ వార్తలు
అలాంటిదేమీ లేదని బీరేన్‌సింగ్ ట్వీట్

మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్

ఇంఫాల్: మణిపూర్‌లో కల్లోలాన్ని అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ శుక్రవారం రాజీనామా పేరుతో సరికొత్త డ్రామాకు తెర లేపారు. ఆయన రాజీనామా లేఖను టైపు చేయించి, గవర్నరుకు అందజేయడానికి రాజ్‌భవన్‌కు కారులో వెళ్తుండగా, విషయం తెలుసుకున్న ఆయన మద్దతు దారులు చుట్టుముట్టి రాజీనామా చేయొద్దని కోరడం, ఆ వెంటనే తాను రాజీనామా చేయడం లేదని ముఖ్యమంత్రి ప్రకటించడం అన్నీ నాటకీయ ఫక్కీలో చకచకా జరిగిపోయాయి. గవర్నర్ నివాసానికి 20 మంది ఎమ్మెల్యేలతో కలిసి మధ్యాహ్నం 2 గంటలకు బీరేన్‌సింగ్ బయలుదేరారు. అయితే, సిఎం రాజీనామా చేయొద్దంటూ బీరేన్‌సింగ్ ఇంటి బయట మహిళలు నిరసన చేశారని, దీంతో తాను వెనుదిరగాల్సి వచ్చిందని రాష్ట్ర మంత్రి ఒకరు తెలిపారు. రాజీనామా పత్రాన్ని పునరాలోచించుకోవాలని బీరెన్ సింగ్‌ను కోరామని, రాజీనామా చేయకుండా బీరేన్‌సింగ్ ఒప్పించి ఆ విషయాన్ని బయటకు వచ్చి ప్రజలకు చెప్పామని మంత్రి సపమ్ రంజన్ సింగ్ తెలిపారు. గవర్నర్‌కు సమర్పించాల్సిన రాజీనామా లేఖను నిరసనకారులకు చదివి వినిపించామనీ, దానిని వారు చించేశారని చెప్పారు. ఇటు బీరెన్ సింగ్ కూడా ప్రస్తుత కీలక తరుణంలో తాను రాజీనామా చేయబోవడం లేదని ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. చిరిగిపోయిన సిఎం రాజీనామా లేఖ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది.

అయితే, మరోవైపు ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా వార్త ఒక మైండ్‌గేమ్ అని సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు కొట్టిపారేశారు. మణిపూర్‌లో చోటు చేసుకున్న పరిస్థితుల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి బిజెపి ఇలా రాజీనామా అంటూ కొత్త నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. రాజకీయంగా ఆ పార్టీ మైండ్‌గేమ్ ఆడుతున్నదని విమర్శించారు. హింసాకాండకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి పౌర స్మృతి పేరుతో సాంస్కృతిక వైవిధ్యం దెబ్బతీయొద్దు

తిరువనంతపురం: బిజెపి ఎన్నికల ముందు ఉమ్మడి పౌర స్మృతిపై చర్చ లేవనెత్తడం దాని విచ్ఛిన్నకర రాజకీయ ఎజెండాను బయటపెడుతోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. ఆయన శుక్రవారం నాడిక్కడ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ఒకే దేశం ఒకే జాతి ఒకే సంస్కృతి అన్న బిజెపి ఎజెండాలో భాగంగా తీసుకొస్తున్న ఉమ్మడి సివిల్ కోడ్ దేశంలో బహుళత్వాన్ని నాశనం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక దేశం ఒకే సంస్కృతి అంటే మెజారిటీ మతతత్వ వాదాన్ని అమలు చేసే ప్రణాళికేనని అన్నారు. ఏక రూప పౌర నియమావళిని విధించే బదులు వ్యక్తిగత చట్టాల్లో వివక్షాపూరిత పద్ధతులను సంస్కరించేందుకు ప్రయత్నించడం మంచిదన్నారు. అలాంటి యత్నాలకు ఆ విశ్వాసాలకు సంబంధించిన సంస్థలు, సంఘాల నుంచి మద్దతు తప్పనిసరి అని ఆయన అన్నారు. అన్ని పక్షాలను కలుపుకుని చర్చల ద్వారా దీనిని పరిష్కరించుకోవాలి. దేశంలో చాలా సంస్కరణోద్యమాలు వారి లోంచి పుట్టుకొచ్చినవేనని విజయన్ తెలిపారు.భారత దేశంలో భిన్నాభిప్రాయాలను అణచిపెట్టడం ఏకరూపత అనిపించుకోదు. భిన్నాభిప్రాయాలను స్వీకరించి వైవిధ్యంతో కూడినదే భారతీయ తత్వమని ఆయన అన్నారు. నిర్దిష్ట ఎజెండాతో వ్యక్తిగత చట్టాలను ఏకీకృతం చేయడం తగదన్నారు. ఇది ప్రభుత్వం ఒక్కటే పరిష్కరించే సమస్య కాదని ఆయన అన్నారు. ఉమ్మడి సివిల్ కోడ్‌ను తీసుకురావడం ప్రస్తుత పరిస్థితుల్లో అంత మంచిది కాదని మునుపటి లా కమిషన్ 2018లో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ముఖ్యమంత్రి విజయన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

జీడి వ్యాపారుల కొత్త డ్రామా

- రూ.7,500 మద్దతు ధర ఖరారైందని ప్రచారం
- దళారుల ద్వారా గ్రామాల్లో జీడిపిక్కల కొనుగోలు

ప్రజాశక్తి - పలాస (శ్రీకాకుళం జిల్లా)

జీడి వ్యాపారులు కొత్త డ్రామాకు తెరతీశారు. ఇప్పటికే ఈనెల ఐదు నుంచి ఆగస్టు ఒకటో తేదీ వరకు పరిశ్రమల బంద్ ప్రకటించగా, తాజాగా జీడిపిక్కలకు రూ.7,500 మద్దతు ధర ఖరారైందని దళారుల ద్వారా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయిస్తున్నారు. అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళపరుస్తూ గ్రామాల్లో జీడిపిక్కలు కొనుగోలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో ధర మరింత పతనమవుతుందని మోసపూరిత ప్రచారం సాగిస్తున్నారు. దీన్ని నమ్మిన కొందరు రైతులు పంటను తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు విక్రయిస్తున్నారు. గ్రామాల్లో రైతుల ఆర్థిక దయనీయ పరిస్థితిని తెలుసు కుంటున్న దళారులు, వారి ఇళ్లకు వెళ్లి ధరలు పెరిగే పరిస్థితి లేదని చెప్తూ నచ్చిన ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఆర్థిక అవసరాలున్న వారు తప్పక తెగనమ్ముకుంటు న్నారు.

మోసపూరిత ప్రచారాలు నమ్మొద్దు

మార్కెట్ మాంద్యం పరిస్థితులు ఉంటే ఇప్పటికే వ్యాపారులు పరిశ్రమలు మూసివేసే వారని, అలాకాకుండా ఐదో తేదీ నుంచి బంద్ ప్రకటనలోనే వారి ఎత్తుగడ అర్థమవుతోందని జీడిరైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. మద్దతు ధర లభించే వరకు జీడిపిక్కలను విక్రయించవద్దని రైతులను కోరారు. జీడికి సరైన ధర ప్రకటిస్తామని చెప్పిన మంత్రి సీదిరి అప్పలరాజు స్పందించాలన్నారు. 80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలని, ప్రభుత్వమే రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తే తగిన బుద్ధి చెబుతాం

- అంగన్‌వాడీల పోరు యాత్రలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బేబిరాణి, సుబ్బరావమ్మ.

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, ఉండ్రాజవరం

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.బేబిరాణి, సుబ్బరావమ్మ హెచ్చరించారు. అంగన్‌వాడీల పోరుయాత్ర ముగింపు సభ శుక్రవారం రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేయాలని చూస్తే పాలకులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. అందులో భాగంగానే నూతనవిద్యా విధానం పేరుతో అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలల్లో విలీనం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కి బడ్జెట్‌లో నిధులు కేటాయింపు తగ్గించి వర్కర్లకు, ఆయాలకు ఇవ్వాల్సినవి కూడా తగ్గిస్తున్నారన్నారు.

పుతిన్‌కు మోడీ ఫోన్

- ద్వైపాక్షిక సంబంధాలు, ఉక్రెయిన్ సంక్షోభంపై చర్చ



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం రష్యా అధ్యక్షులు పుతిన్‌కు ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంపైనా, ఉక్రెయిన్ తో సంక్షోభంపై చర్చించారు. జులై 4న భారత్ అతిథ్యంలో షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఒ) సమావేశం జరగడానికి ముందు ఇరు దేశాల నాయకుల మధ్య ఈ ఫోన్ సంభాషణ జరిగింది. అలాగే మోడీ అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన తరువాత పుతిన్‌కు ఈ ఫోన్ చేశారు. ఈ సంభాషణలు అర్థవంతంగా జరిగాయని క్రెమ్లిన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల రష్యాలో జరిగిన తిరుగుబాటుపై రష్యా నాయకత్వం తీసుకున్న చర్యలకు మోడీ పూర్తి మద్దతు ప్రకటించినట్లు తెలిపింది. భారత ప్రభుత్వం కూడా ఈ ఫోన్ సంభాషణ గురించి ప్రకటించింది. ఉక్రెయిన్‌తో సంక్షోభం ముగింపు చర్చలు, దౌత్యమార్గంతో సాధ్యమవుతుందని మోడీ మరోసారి ఉద్ఘాటించినట్లు తెలిపింది.

రికవరీ ఆఫీసర్-II కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్)
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

ఫారం-17
(ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ నెం. 53 చూడండి)
సేల్ ప్రొక్లమేషన్ ప్రక్రియ పరిష్కారం కొరకు నోటీసు
R.P. No. 206 of 2018 in OA No. 43 of 2015
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచ్, విజయవాడ
వర్సెస్
కుందరవల్లి వెంకట రాజేష్

టు:
(CD-1) కుందరవల్లి వెంకట రాజేష్, తండ్రి: రాజేంద్ర ప్రసాద్, డి.నెం. 5-131, శివాలయం వీధి, వణుకూరు, పెనమలూరు, కృష్ణా జిల్లా-521155.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి జారీ చేసిన ఒ.ఎ. నెం. 43/2015 కు సంబంధించిన తేది 06.01.2018 నాటి రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ. 56,51,327/- మరియు తేది 12.01.2015 నుండి @13.50% భవిష్యత్తు వడ్డీతో పాటు వసూలు చేయుటకు చర్యలలో భాగంగా దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తుల అమ్మకం కొరకు ఆదేశించినారు.

పైన పేర్కొన్న సర్టిఫికెట్ డెటార్స్ / డిఫెండెంట్స్ అయిన మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు జారీచేసిన పదిహేను దినములు లేదా ఆ తరువాత ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ ప్రక్రియ ద్వారా పరిష్కరించబడును. సదరు దిగువ తెలిపిన ఆస్తులపై ఎటువంటి లేదా ఏవేని ఎన్‌కంబ్రెన్స్‌లు, ఛార్జీలు, క్లెయిమ్‌లు లేదా బకాయిలు ఉన్నట్లయితే దిగువ సంతకందారుని యొక్క దృష్టికి తీసుకురావల్సిందిగా కోరటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు:
షెడ్యూల్-బి: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్ డివిజన్, ఏలూరు ఎస్ఆర్ఒ, ఏలూరు టౌన్, మున్సిపల్ డబ్యూపి వార్డు, శాంతినగర్, టి.ఎస్. నెం. 98/2, మొత్తం 2710.40 చ॥గ॥లలో పశ్చిమం భాగంవైపు 910 చ॥గ॥ బహిరంగ స్థలం కుందరవల్లి వెంకట రాజేష్ పేరునగలదు. హద్దులు: తూర్పు: ఈ రోజు షేక్ లా గారికి అమ్మకందారు అమ్మిన ఆస్తి, పడమర: రోడ్డు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: దాసరి ఫ్యామిలీ భూమి.
నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.07-06-2023 న జారీచేయడమైనది
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

రికవరీ ఆఫీసర్-II కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్)
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

ఫారం-17
(ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ నెం. 53 చూడండి)
సేల్ ప్రొక్లమేషన్ ప్రక్రియ పరిష్కారం కొరకు నోటీసు
R.P. No. 208 of 2018 in OA No. 45 of 2015
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచ్, విజయవాడ
వర్సెస్
శ్రీ షేక్ లాల్

టు:
(CD-1) శ్రీ షేక్ లాల్, తండ్రి: మస్తాన్ వలీ, డి.నెం 75-14-32B, కరకట్ట సౌత్ రోడ్డు, భవానిపురం, విజయవాడ.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి జారీ చేసిన ఒ.ఎ. నెం. 45/2015 కు సంబంధించిన తేది 07.03.2018 నాటి రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ. 56,51,327/- మరియు తేది 12.01.2015 నుండి @13.50% భవిష్యత్తు వడ్డీతో పాటు వసూలు చేయుటకు చర్యలలో భాగంగా దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తుల అమ్మకం కొరకు ఆదేశించినారు.

పైన పేర్కొన్న సర్టిఫికెట్ డెటార్స్ / డిఫెండెంట్స్ అయిన మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు జారీచేసిన పదిహేను దినములు లేదా ఆ తరువాత ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ ప్రక్రియ ద్వారా పరిష్కరించబడును. సదరు దిగువ తెలిపిన ఆస్తులపై ఎటువంటి లేదా ఏవేని ఎన్‌కంబ్రెన్స్‌లు, ఛార్జీలు, క్లెయిమ్‌లు లేదా బకాయిలు ఉన్నట్లయితే దిగువ సంతకందారుని యొక్క దృష్టికి తీసుకురావల్సిందిగా కోరటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు:
షెడ్యూల్-బి: పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్ డివిజన్, ఏలూరు ఎస్ఆర్ఒ, ఏలూరు టౌన్, మున్సిపల్ డబ్యూపి వార్డు, శాంతినగర్, టి.ఎస్. నెం. 98/2, మొత్తం 2710.40 చ॥గ॥లలో మధ్య భాగం 900 చ॥గ॥ బహిరంగ స్థలం శ్రీ షేక్ లాల్, తండ్రి: షేక్ మస్తాన్ వలీ పేరునగలదు. హద్దులు: తూర్పు: అడబాల వెంకట కృష్ణారావు స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: కుందరవల్లి వెంకట రాజేష్ స్థలం, ఉత్తరం: దాసరి ఫ్యామిలీ భూమి.
నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.07-06-2023 న జారీచేయడమైనది
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలి

పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ సమీక్షలో సిఎం జగన్

ప్రజాశక్తి-కడప

కడప జిల్లాలో త్వరగతితన ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలని సిఎం వై.ఎస్. జగన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, జలవ నరుల శాఖ చేపడుతున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్‌రామరాజు సిఎంకు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. రూ. 5036 కోట్లతో హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి జిఎన్ఎస్ఎస్‌కు లిఫ్ట్ స్కీం పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వేంపల్లె మండలం గిడ్డంగివారిపల్లె వద్ద రూ. 1113 కోట్లతో చేపడుతున్న నిర్మాణ పనుల గురించి తెలియజేశారు. అలవల పాడులో రూ.56.83 కోట్లతో చేపడుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తవుతాయని చెప్పారు.

మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులలో భాగంగా రూ.1256 కోట్లతో చేపడుతున్న 900 సంపుల నిర్మాణ పనుల గురించి వివరించారు. కాలేటివాగు రిజర్వాయర్‌కు సంబంధించి జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, సర్వారాయసాగర్, వామికొండ సాగర్ డిస్ట్రిబ్యూటర్స్ కోసం ల్యాండ్ అక్విజేషన్ చేపట్టాలని అధికారులు తెలియజేశారు. పులివెందులలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల పనుల పురోగతిని వివరించారు.

స్కిల్ ట్రైనింగ్ అకాడమి, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స, నగరవనం, న్యూటెక్ బయో సైన్సెస్ పనులు పూర్తయి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. సమీక్షలో కడప ఎంపీ వై.ఎస్. అవి నాష్‌రెడ్డి, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, ప్లానింగ్ సెక్రటరీ విజయ కుమార్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవిచౌదరి, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ వి వినోద్ కుమార్, పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street,
Narayana Bhawan, Dabagardens, Visakhapatnam – 530020

Case No. : O.A. 275 / 2021
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993
UNION BANK OF INDIA (e-ANDHRA BANK)
Brodipet Branch, Guntur - 522003
Vs
To **M/s. Srinivasa Exports**
Def 1 : M/s. Srinivasa Exports, Sri Pasupuleti Kondala Rao, S/o. P. Ramulu, D.No. 2-14-121/12, Near Railway Track, 7th Line, Syamala Nagar, Guntur - 522006
Def 2 : Sri Pasupuleti Kondala Rao, S/o. P. Ramulu, D.No. 7-107/b, Lalpuram, Etukuru, Guntur - 522517
Def 3 : Sri Akkisetty Babu Rao, S/o. Venkaiah, D.No. 2-14-12/2, Near Railway Track, Pattabhipuram, Guntur - 522006
Def 4 : Sri Akkisetty Sujatha, W/o. Babu Rao, Flat No. 2, Lakshmi Vallabha Heights, 7th Line, Syamala Nagar, Guntur - 522006

PAPER PUBLICATION
Whereas OA : 275/2021 was listed before Hon'ble Presiding Officer / Registrar on 20-07-2023.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue Summons on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 2,80,24,426/- (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under :
(I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted:
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application:
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending and disposal of the application for attachment of properties:
(iv) You shall not transfer by way of sale, lease or otherwise except in the Ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal:
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the application and to appear before presiding Officer/ Registrar on 20-07-2023 at 10.30 A.M. failing the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of this Tribunal on this date 27-06-2023
Signature of the Officer
Authorised to issue Paper Publication

8న ముఖ్యమంత్రి రాక..?

- కళ్యాణదుర్గంలో పంటలబీమా పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదీన అనంతపురం జిల్లాకు రానున్నట్లు సమాచారం. ఆ రోజు పంటలబీమాకు సంబంధించి బటన్ నొక్కి ప్రారంభించనున్నారు. పంటలబీమాను గురువారం నాడు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో అనంతపురం జిల్లాకు రూ.2.11 కోట్లు బీమారానుంది. దీనిపై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. పంటలబీమా నామమాత్రంగానే వచ్చిందని పెదవి విరుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన అనంతపురం జిల్లా పర్యటన ఖరారైంది. జులై 8వ తేదీన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జన్మదినం రోజున అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో పంటలబీమాను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు చేసేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం అవుతోంది.

విహారయాత్ర.. విషాదాంతం..

- బిటి ప్రాజెక్ట్ స్పిల్ వేలో మునిగి ఇద్దరు మృతి

ప్రజాశక్తి-రాయదుర్గం (అనంతపురం జిల్లా)

బక్రీద్ పండుగ నేపథ్యంలో విహారయాత్రకు వెళ్లిన ఇద్దరు యువకులు సరదాగా నీటిలోకి దిగి మృత్యువాత పడిన సంఘటన శుక్రవారం అనంతపురం జిల్లా గుమ్మఘట్ట మండల పరిధిలోని భైరవానితిప్ప(బిటి) ప్రాజెక్టు వద్ద చోటుచేసుకుంది. గుమ్మఘట్ట మండల పరిధిలోని భైరవానితిప్ప(బిటి) ప్రాజెక్టు రిజర్వాయర్ స్పిల్ వేలో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. బక్రీద్ పండుగ అనంతరం బాసి ఈద్ విందు భోజనం కోసం రాయదుర్గం పట్టణంతో పాటు బళ్లారికి చెందిన ఆరుగురు యువకులు బిటి ప్రాజెక్టు వద్దకు వెళ్లారు. విందు భోజనం అనంతరం రిజర్వాయర్ కింద ఉన్న స్పిల్‌వే గుంతలోకి దిగగా ఇద్దరు నీట మునిగారు. దీంతో తోటి వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో గుమ్మఘట్ట పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని స్పిల్ వే నీటిలో గాలించి మృతదేహాలను బయటకు తీశారు. మృతులను రాయదుర్గం పట్టణంలోని వట్లకుంట ప్రాంతానికి చెందిన మహమ్మద్(25), బళ్లారి నగరానికి చెందిన ముస్తాక్(23)గా గుర్తించారు. మహమ్మద్ రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమలో కుట్టుపని చేస్తుండగా, బళ్లారికి చెందిన ముస్తాక్ పిండి మర పరిశ్రమను నడిపేవాడు. మృతిచెందిన యువకుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గుమ్మఘట్ట పోలీసులు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Andhra Corporation (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని,
విజయవాడ-520010. ఫోన్: 0866-2496647.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (యాక్ట్ 54 ఆఫ్ 2002 ప్రకారం) వారి నుండి
దిగువ వారికి

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

1) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ యడ్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **2) శ్రీమతి యడ్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యడ్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. & ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **3) శ్రీ యడ్ల వంశీ సాయి (దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: యడ్ల శ్రీను, **4) శ్రీ యడ్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: వై సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్.నెం.236, 2వ అంతస్తు, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర, న్యూ పి&టి కాలనీ, పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆర్.యస్.నెం. 18/5, ఆర్.ఎల్.పి.నెం. 96/2011, ఆర్.యస్.నెం.18/5(పి), ప్లాట్ నెం.11, 12, మొత్తం 476.66 చ.గ.లలో గల స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** యర్రంశెట్టి దేవి లలితాంబ గారి ఆస్తి-78 చ.అ.లు, **దక్షిణం:** కలిదిండి వెంకాయమ్మ గారి ఆస్తి-55 చ.అ.లు, **పడమర:** దేవరాజుగట్టు నాగ శివకుమార్ & ఇతరుల ఆస్తి-78 చ.అ.లు, **ఉత్తరం:** పంచాయతీ రోడ్డు-55 చ.అ.లు. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం 476.66 చ.గ.లు లేదా 398.54 చ.మీ.లలో గల 38 చ.గ.లు లేదా 31.77 చ.మీ.ల అవిభాజ్య మరియు అనిశ్చితపు ఉమ్మడి వాటా అన్ని సౌలభ్యం హక్కులతో కలదు. **షెడ్యూల్-బి:** యస్.ఆర్.ఓ పటమట, సేల్ డీడ్ నెం.7750/2012, తేది: 05-11-2012 ప్రకారం పైన పేర్కొన్న షెడ్యూల్-ఏ మొత్తం విస్తీర్ణంలో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్ 2వ అంస్తులో ఫ్లాట్ నెం.301, శ్రీ యడ్ల రామలింగేశ్వరి, భర్త: వై.శ్రీను గారికి చెందినది ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై (రోడ్డు వైపు). పై నాలుగు సరిహద్దుల మధ్య 746 చ.అ.ల ప్లింత్ ఏరియా, 157 చ.అ.ల కామన్ ఏరియా, & 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సౌలభ్య హక్కులతో.
రిజర్వు ధర : రూ. 25,00,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటిసు తేది: 02-03-2023, **స్వాధీనత నోటిసు తేది: 09-05-2023.**

2) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి దేవరపల్లి జ్ఞానశ్రీ,** భర్త: విద్యా సాగర్, **2) శ్రీ దేవరపల్లి విద్యా సాగర్,** తండ్రి. డి సుబ్రమణ్యం, ఫ్లాట్ నెం: యస్.ఏ-1, శ్రావ్య బ్లాక్, శ్రీరామ్ గోల్డెన్ నెస్ట్, చిన్నఅవుట్‌పల్లి గ్రామం, ఆత్కూర్ మండలం, కృష్ణాజిల్లా-521229.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, గన్నవరం సబ్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్, చిన్నఅవుట్‌పల్లి గ్రామం, చిన్నఅవుట్‌పల్లి గ్రామపంచాయతి ఏరియా, ఆర్.యస్.నెం.151/2, ఎకరం 1.07 సెంట్లు లేదా 5178.8 చ॥గ॥ల ఖాళీ స్థలం ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మద్దినేని వెంకయ్య గారి భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్.లంకా వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య గారి భూమి ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిశ్చితపు ఉమ్మడి వాటా గల భూమి మొత్తం 5178.8 చ॥గ॥లలో అన్ని సులభ హక్కులతో కలదు. **షెడ్యూల్-బి:** రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.7024/2013, తేది: 11-11-2013 ప్రకారం పైన వివరించిన షెడ్యూల్-ఏ లో శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్ అను పేరుతో గల ఆర్.సి.సి రూఫ్‌డ్ అపార్ట్‌మెంట్, శ్రావ్య బ్లాక్, క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.యస్.ఏ-1 శ్రీమతి దేవరపల్లి జ్ఞానశ్రీ, భర్త: విద్యా సాగర్ గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.
రిజర్వు ధర : రూ. 20,40,000/- (అక్షరాల ఇరవై లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటిసు తేది. 30-01-2023, **స్వాధీనత నోటిసు తేది: 19-04-2023,**

3) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ గర్నే విజయ్ కుమార్,** తండ్రి: జి.వెంకట కోటేశ్వరరావు, **2) శ్రీమతి గర్నే అనసూయ,** భర్త: జి.వెంకట కోటేశ్వరరావు, **3) శ్రీమతి గర్నే విజయ లక్ష్మీ,** తండ్రి: జి.వెంకట కోటేశ్వరరావు, ఫ్లాట్ నెం.యస్.ఏ-5, శ్రావ్య బ్లాక్, శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్, చిన్నఅవుట్‌పల్లి గ్రామం, ఆత్కూర్ మండలం, కృష్ణాజిల్లా-521229.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, గన్నవరం సబ్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్, చిన్నఅవుట్‌పల్లి గ్రామం, చిన్నఅవుట్‌పల్లి గ్రామపంచాయతి ఏరియా, ఆర్.యస్.నెం.151/2, ఎకరం 1.07 సెంట్లు లేదా 5178.8 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల ఖాళీ స్థలం ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మద్దినేని వెంకయ్య గారి భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్.లంకా వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య గారి భూమి ఆస్తి. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిశ్చితపు ఉమ్మడి వాటా గల భూమి మొత్తం 5178.8 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥లలో అన్ని సులభ హక్కులతో కలదు. **షెడ్యూల్-బి:** రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6047/2013, తేది: 08-08-2013 ప్రకారం పైన వివరించిన షెడ్యూల్-ఏ లో శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్ అను పేరుతో గల ఆర్.సి.సి రూఫ్‌డ్ అపార్ట్‌మెంట్, శ్రావ్య బ్లాక్, క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.యస్.ఏ-5 శ్రీమతి గర్నే అనసూయ, భర్త: జి.వెంకట కోటేశ్వరరావు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.
రిజర్వు ధర : రూ. 25,00,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటిసు తేది. 30-01-2023, **స్వాధీనత నోటిసు తేది: 19-04-2023,**

4) **ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ కణితి శివరామకృష్ణ, తండ్రి: కె.వి.వి.డి ప్రసాద్, 2) శ్రీమతి కణితి దుర్గా మల్లీశ్వరి, తండ్రి: కె.వి.వి.డి ప్రసాద్, డి.నెం. 6-10-16, పిల్లా కనకయ్య వీధి, కొత్తపేట, విజయవాడ-520001.**
స్థిరాస్తి వివరములు: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్, విజయవాడ 1 టౌన్, కొత్తపేట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మున్సిపల్ వార్డు నెం.6, రెవెన్యూ వార్డు నెం.4, బ్లాక్ నెం.1, యన్.టి.యస్.నెం.8/బి, సబ్ డివిజన్ యన్.టి.యస్.నెం.8/20బి, అసెస్మెంట్ నెం.4494, పాత అసెస్మెంట్ నెం.44392, తరువాత అసెస్మెంట్ నెం.4494/1, డి.నెం.6-10-29లో 51.45 చ॥గ॥లు లేదా 43.01 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో క్రింది అంతస్తు, మొదటి అంతస్తు & రెండవ అంతస్తు గల భవనం శ్రీ కణితి రామకృష్ణ, తండ్రి: కె.వి.వి.డి ప్రసాద్ గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు:** పిల్ల కనకయ్య వీధి పేరున గల మున్సిపల్ రోడ్డు 12.9 అ॥లు, **దక్షిణం:** గుమ్మల సీతరామయ్య, ఆస్థి యొక్క కాంపౌండ్ గోడ 37.5 అ॥లు, **పడమర:** పోకల చంద్రశేఖర్ రావు మరియు ఇతరుల ఆస్థి 12.0 అ॥లు, **ఉత్తరం:** కొయ్యని సుర్య నారాయణ గారి ఆస్థి 37.5 అ॥లు.
రిజర్వు ధర : రూ. 40,00,000/- (అక్షరాల నలభై లక్షల రూపాయలు మాత్రమే)
డిమాండ్ నోటిసు తేది. 17-10-2022, **స్వాధీనత నోటిసు తేది: 22-02-2023,**

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు తనఖా పెట్టిన మీకు చెందిన పైన వివరించిన ఆస్థి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.
పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద **డిమాండ్ నోటీసు** పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.
పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, పై ఆస్థిని స్వాధీనపరచుకోవడమైనది.ఆస్థిని స్వాధీనం చేసుకొన్నప్పటికీ, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ** కు మీరు బకాయి పడిన మొత్తమును చెల్లించలేదు.
అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 దినముల తర్వాత పై ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా **రిజర్వు ధర** కు గాని అంతకంటే ఎక్కువకు గాని విక్రయించబడును.
వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును.
ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును లెటర్ / ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను. మీరు అట్లు తెలియపరచినచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్తిని విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు **పైన తెలిపిన డిమాండ్ నోటీసు** తేదిలలో సూచించబడినవి. అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీ లోగా చెల్లించనిచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్థిపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది. (సెక్షన్ 13 (8) చట్టం ప్రకారం విడిపించుకునే హక్కు కలదు).

తేది : 27-06-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గోదావరి జిల్లాల్లో గెలుపెవరిదో చూద్దాం

- ఆడపడుచులు వద్దన్న ప్రాంతాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం
- భీమవరం బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- భీమవరం, భీమవరం రూరల్

బహిరంగ సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

గోదావరి జిల్లాల్లో గెలుపెవరిదో చూద్దామని వైసిపి అధినేత జగన్‌కు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సవాలు విసిరారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, అరాచకం పోవాలన్నా, జనాలు బాగుండాలన్నా జగన్ పోవాలని, ఆ దిశగా జన సైనికులు ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి లేకపోయినా వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. జనసేన అధికారంలోకి వస్తే విద్య, వైద్యం, ఉపాధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరంలో ప్రారంభమైన తొలి విడత వారాహి విజయ యాత్ర పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో శుక్రవారం రాత్రి ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. భీమవరంలో తన పోరాటం ఓడిపోలేదని, దాన్ని తాను ఓటమిగా భావించలేదని పేర్కొన్నారు. అది ఓటమి అయితే, ఈ రోజు ఇంతమంది జనం వచ్చి ఉండేవారు కాదన్నారు. జనసేనకు ఓటమి ఉండదని, ప్రయాణం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. క్లాస్ వార్ అంటే డబ్బు ఉన్న వాడు లేనివాడిని దోచుకోవడమని, రాష్ట్రంలో ఎవరు ఎవరిని దోచుకుంటున్నారని ప్రశ్నించారు. క్లాస్ వార్ చేసే వారు ఎవరూ పేరు చివర కులం పేరు పెట్టుకోరని విమర్శించారు. జనసేన అధికారంలోకి వచ్చాక పాత ధరలకే మద్యాన్ని అమ్ముతామన్నారు. ఆడపడుచులు వద్దన్న ప్రాంతాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తన వ్యక్తిగత జీవితం కోసం మాట్లాడితే ఊరుకోబోనని హెచ్చరించారు. దేశాన్ని నడిపే వ్యక్తులతో తనకు సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. జనసేన అధికారంలోకి రాగానే రాష్ట్ర పాలకుల బండారం బయటపెడతానని హెచ్చరించారు.

ప్రైవేటుకు ఆర్‌టిసి వర్క్‌షాపులు

- స్పెక్ట్రా కంపెనీకి కట్టబెట్టిన ఆర్‌టిసి
- డిపోలకు సిబ్బంది కేటాయింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసిని సాహసోపేతంగా ప్రభుత్వంలో విలీనం చేశామని ఆర్భాటంగా చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం ఆచరణలో ఆర్‌టిసిని పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తోంది. గత నాలుగేళ్ల కాలంలో ఒక్క సొంత బస్సునూ కొనుగోలు చేయని ఎపిఎస్ ఆర్‌టిసి అద్దె బస్సులను పెంచుకుంటూ పోతోంది. అలాగే ముందస్తు రిజర్వేషన్ ప్రక్రియను ప్రైవేటుకు కట్టబెట్టినట్లుగానే ఇప్పుడు ఆర్‌టిసిలో వున్న జోనల్ వర్క్‌షాపులను ప్రైవేటీకరించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల ఆర్‌టిసిలోని ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ జోనల్ వర్క్‌షాపుల నిర్వహణను జులై 1 నుంచి స్పెక్ట్రా అనే ప్రైవేటు కంపెనీకి ఇవ్వాలని ఆర్‌టిసి ఎమ్‌డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సుల నిర్వహణకు గానూ మూడు లేదా నాలుగు ఆర్‌టిసి రీజియన్‌లకు కలిపి ఒక వర్క్‌షాపు చొప్పున రాష్ట్రంలో నాలుగు వర్క్‌షాపులు ఉన్నాయి. విజయవాడ, కడప, నెల్లూరు, విజయనగరంలో వున్న వర్క్‌షాపుల్లో టైర్ రీట్రేడింగ్, స్టోర్స్, గ్యారేజీ వర్క్‌షాపుల్లో దాదాపు 800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. బస్సులకు సంబంధించి చిన్నచిన్న మరమ్మతులను డిపోల పరిధిలోనే చేస్తున్నా.. పూర్తి స్థాయి సర్వీసింగ్ బస్సులను వర్క్‌షాపులకు తరలిస్తారు. ఆర్‌టిసి బస్సులకు వినియోగించే టైర్ల రీట్రేడింగ్ ప్రక్రియంతా ఈ వర్క్‌షాపుల్లోనే జరుగుతుంది.

ఎపిఎస్ ఆర్‌టిసికి ఇంత క్రియాశీలకమైన వర్క్‌షాపులను అడ్డగోలుగా ప్రైవేటుకు కట్టబెడుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకూ ఆర్‌టిసి నిర్వహణలో వున్న వర్క్‌షాపులను స్పెక్ట్రా కంపెనీకి కట్టబెడుతూ జూన్ 13న ఆర్‌టిసి ఎమ్‌డి ఉత్తర్వులు జారీచేశారు. బస్సుల ఓవరాయిలింగ్, టైర్ రీట్రేడింగ్ పనులను ఇచ్చేశారు. ప్రైవేట్ కంపెనీ బస్సుకు ఏ రిపేర్ చేసినా ఆ మేరకు ఛార్జీలు చెల్లించేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నెల్లూరు జోనల్ వర్క్‌షాపులో ఎపిపిటిడి, ఎస్‌డబ్ల్యుఎఫ్ తీవ్రంగా ప్రతిఘటించాయి. విజయవాడ, కడప, విజయనగరంలలో వుండే జోనల్ వర్క్‌షాపులను స్పెక్ట్రా కంపెనీకి కట్టబెట్టారు. ఇప్పటి వరకూ ఆర్‌టిసి సిబ్బంది చేసే పనులను ఇప్పుడు అదే వర్క్‌షాపులో ప్రైవేట్ వ్యక్తులు వచ్చి చేస్తారు. ఈ మేరకు జోనల్ వర్క్‌షాపులో వున్న సిబ్బందిని మొత్తం డిపోలకు బదలాయించారు. జోనల్ వర్క్‌షాపులు ఆర్‌టిసి నిర్వహణలోనే వుండాలని ఎపిఎస్ ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య 'ప్రజాశక్తి'తో అన్నారు. ఆర్‌టిసిలో ఎన్నో దశాబ్దాలుగా సేవలు అందించిన జోనల్ వర్క్‌షాపులను ప్రైవేట్‌పరం చేయడం సరైంది కాదని, ఈ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

భారతీయుడు-2 సినిమా షూటింగ్ సందడి

ప్రజాశక్తి-పీలేరు (అన్నమయ్య జిల్లా)



అన్నమయ్య జిల్లా కెవిపల్లి మండలం జిల్లెళ్లమంద పంచాయతీ పరిధిలోని దేవాండ్లపల్లి సమీపంలో భారతీయుడు-2 సినిమా షూటింగ్ సందడి నెలకొంది. శంకర్ దర్శకత్వంలో ప్రముఖ కథానాయకుడు కమలహాసన్, కాజల్ అగర్వాల్ జంటగా నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ శుక్రవా రం పింఛానదిలో జరిగింది. శంకర్ దర్శకత్వంలో చిత్ర నిర్మాణం జరగనుంది.కమలహాసన్, కాజల్ అగర్వాల్‌ను చూడటానికి జనం ఎగబడ్డారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

గన్నవరం బ్రాంచ్ (6082)
1-183, మీ సేవ కేంద్రం ఎదురుగా, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): M/s. నవ్య దుర్గ ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ యండమూరి దుర్గారావు** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 5,04,088.19/- (అక్షరాల ఐదు లక్షల నాలుగు వేల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు పంతొమ్మిది పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **18.01.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **28-06-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి షయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 28.06.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ. 4,56,253.57** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
కృష్ణా జిల్లా, గన్నవరం ఎస్ఆర్ఒ, గన్నవరం మండలం, డి. నెం. 10-5, ఆర్.ఎస్. నెం. 424/5 లో ఎ. 0-03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥ లేదా 121.401 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు: తూర్పు: 8 గ॥ వెడల్పు బజారు - 33 ½ లింకులు, దక్షిణం: ఎగ్జిక్యూటెంట్ మరియు ఇతరుల భూమి - 86 లింకులు, పడమర: నర్రా సుబ్బారావు భూమి - 33 ½ లింకులు, ఉత్తరం: అవుటపల్లి సత్యనారాయణ భూమి - 95 లింకులు.

తేది: 28.06.2023
ప్రదేశం: గన్నవరం

సం/- అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

కేంద్రానిదీ అప్పుల కుప్పే

2022-23లో రూ.17.55 లక్షల కోట్ల లోటు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రతిసారీ రాష్ట్రాలు చేసే అప్పులపై సుద్దులు చెప్పే కేంద్రం మాత్రం భారీ స్థాయిలో అప్పులు చేస్తోంది. ఆదాయం కన్నా వ్యయం భారీగా నమోదుకావడం, అందులో పెట్టుబడి వ్యయం నామమాత్రంగానే ఉండడం కూడా సుస్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా రిజర్వ్‌బ్యాంకు నుంచి వచ్చిన పత్రాలు గమనిస్తే.. 2022-23 ఆర్థిక సంవత్సరంలోనే కాదు... తాజాగా ఆర్థిక సంవత్సరంలోని తొలి నెల్లో కూడా అప్పుల కుప్పగానే కనిపిస్తోంది. 2022-23లో రూ.24 లక్షల కోట్లు వరకు ఆదాయం సమకూరింది. వ్యయం మాత్రం ఏకంగా రూ.42 లక్షల కోట్ల వరకు ఉండడం గమనార్హం. దాదాపు రూ.17 లక్షల కోట్ల వరకు లోటుగా రిజర్వ్‌బ్యాంకు చూపించింది. ఈ మొత్తాన్ని రుణాల రూపేణా సమీకరించి పలు అవసరాలకు ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. ద్రవ్య లోటు, ఆదాయ లోటు కూడా ఆందోళన కలిగించేవిగానే ఉన్నాయి. ఇక ఈ ఏడాది ఏప్రిల్‌లోనే రూ.1.33 లక్షల కోట్లు లోటుగా నమోదైంది. ఈ తొలి నెల్లోనే మొత్తం ఆదాయం రూ.1.70 లక్షల కోట్లు రాగా, వ్యయం రూ.3.04 లక్షల కోట్లుగా రికార్డయ్యింది. దీంతోనే భారీ లోటు కనిపించింది. ఒకవైపు కేంద్ర ఆర్థికశాఖ ద్వారా, మరోవైపు కాగ్, ఇంకొకవైపు రిజర్వ్‌బ్యాంకు వంటి కేంద్ర సంస్థల ద్వారా రాష్ట్రాలపై ఒత్తిడి చేయడం జరుగుతోంది. అప్పులు తగ్గించుకోవాలంటూ ప్రతినెలా రిజర్వ్‌బ్యాంకు, కాగ్‌ల నుంచి రాష్ట్రాలకు లేఖలు అందుతూనే ఉన్నాయి. అయితే కేంద్రం చేస్తున్న అప్పులు మాట ఏమిటంటూ రాష్ట్రాల ఆర్థికశాఖ అధికారుల నుంచి ప్రశ్నలు వ్యక్తమవుతున్నప్పటికీ, బాహాటంగా కేంద్రానికి చెప్పలేని పరిస్థితి అధికారుల్లో నెలకొంది.

కేంద్ర ఆర్థిక వార్షిక వివరాలు (రూ.కోట్లలో)

విభాగం	2022-23	2023-24 (ఏప్రిల్)
ఆదాయం	24,31,913	1,70,501
వ్యయం	41,17,232	3,04,096
ఆదాయ లోటు	11,10,546	55,780
ద్రవ్యలోటు	17,55,319	1,33,595

4న భీమవరంలో అల్లూరి జయంత్యుత్సవాలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్ (పశ్చిమగోదావరి జిల్లా)

ఈనెల నాలుగో తేదీన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతోత్సవాలను అల్లూరి సీతారామరాజు సేవా సమితి, క్షత్రియ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు తెలిపారు. శుక్రవారం భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా అల్లూరి సీతారామరాజు కాంచన విగ్రహం వద్ద గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరంలో గతేడాది అల్లూరి 125వ జయంతోత్సవాల్లో 30 అడుగుల విగ్రహాన్ని ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని, ఈ ఏడాది హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మా, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌లు అల్లూరి విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు శృతివనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్ష కార్యదర్శి గాదిరాజు సుబ్బరాజు, చెరుకువాడ సుబ్రహ్మణ్యరాజు మాట్లాడుతూ భీమవరంలో 400 బైక్‌లతో ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్దరాజు వేణు గోపాల రాజు, నారాయణరాజు, అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షుడు కె.వెంకటరాజు పాల్గొన్నారు.

పదవీ విరమణ వయసు పెంపు పిటిషన్ డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి

విద్యుత్ పంపిణీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపుపై ఉత్తర్వులు జారీకి హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేలా రాష్ట్రానికి ఉత్తర్వులు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు సర్వీసులో కొనసాగేలా ఆదేశాలివ్వాలని కోరుతూ ఎపిఎస్‌పిడిసిఎల్ నంద్యాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన చెన్నమ్మ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలివ్వలేమని జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల తీర్పు చెప్పారు. తనకు 62 ఏళ్లు వచ్చే వరకు సర్వీస్‌లో కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలన్న పిటిషనర్ అభ్యర్థనను తోసిపుచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62కు పెంచే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోనంత వరకు ఈ విషయంలో తాము ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని పిటిషన్‌ను కొట్టేశారు.

బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు : సిఎస్

ప్రజాశక్తి - రాయచోటి (అన్నమయ్య జిల్లా)

బాల్య వివాహాలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్‌ఒ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపే పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు కూడా నేరస్థులు అవుతారని వివరించాలని చెప్పారు. జిల్లాల్లో బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న విద్య, వైద్యం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్నకు చెబుదాం వంటి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో గర్భిణుల్లో రక్తహీనతను నివారించే విధంగా ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్లు తమ సందర్శనలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మన బడి నాడు నేడు కింద పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాలలో సిగ్నల్ అందకపోవడంపై ఆ ఏరియాలలో ఫోర్ జి టవర్స్ ఏర్పాటుకు సంబంధించి వచ్చే శుక్రవారంలోగా స్థలం అప్పగించాలని సూచించారు. ఎన్‌సిడిసిడి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులు సంతృప్తి స్థాయి పెంచేలా నాణ్యతతో సత్వరం పరిష్కరించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా జిల్లాలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఓ కృష్ణ నాయక్, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, డిఎంహెచ్ ఓ డాక్టర్ కొండయ్య, డిఇఓ పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No. 918 of 2019 in OA No.97 of 2019
Canara Bank(e-Syndicate Bank), Bhaktavatsala Nagar, Nellore
Versus
M/s Sai Daya Enterprises & others

To
(CD-1) M/s Sai Daya Enterprises, Rep by its Managing Partner Sri Kothapalli Bharath Sai and Partner Smt Davuluri Suhasini, Flat No 28, Ganesh Gardens, Kasumur Road Centre, Venkatachalam Mandal, Nellore-524323.
(CD-2) Sri Kothapalli Bharath Sai, S/o Late Venkateswara Rao, H.No.3-29-39/32A, 7th Lane, Krishna Nagar, Opp Old RTO Office, Kundul Road, Pattabhipuram, Guntur-522006.
(CD-3) Smt Davuluri Suhasini, W/o Venkata Koteswara Rao, D.No.8-5-8/1, 6th line, Zym Centre, Nehru Nagar, Guntur-520001.
(CD-4) Sri Pathakota Ravi Chandra Reddy, S/o Bhaskar Reddy, D.No.1/87, Dorasanipalli Village, Proddatur Mandal, Kadapa District-516360.

Whereas in execution of Recovery Certificate dated 20.03.2021 in O.A.No.97/2019 for Rs.92,00,092/- with future interest @ 12.70% p.a, with monthly rests from 11.02.2019 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

Property covered under Registered Sale Deed dt: 02-01-2014 vide doc No:94/2014 belonging to 3rd defendant: Guntur district, Guntur SRO District, Guntur Municipal Corporation Area, Guntur city, Kothapet, Immanuel Colony, Municipal old Wad No: 5, Block no:3, TS No:57 an extent of 178.8/9 Sq yards covering Plot no: 52 along with sheeted house bearing Assessment No:17016/B situated nearer Door No.12-13-29 being bounded by: East: Site in Plot Nos 8,9 and 10 - 70.0 Ft, South: Wall of Children's Hospital - 22.6 Ft, West: Wall of Children's Hospital - 70.0 Ft, North: 25 feet Wide Road - 23.6 Ft.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 7th June, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU), Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

కీలక రంగాల మందగమనం

మేలో 4.3 శాతానికి తగ్గిన వృద్ధి

న్యూఢిల్లీ : మౌలిక వసతుల రంగంలో అత్యంత కీలకమైన ఎనిమిది రంగాల వృద్ధి మందగించింది. ముడి చమురు, సహజ వాయువు, విద్యుత్ రంగాల ఉత్పత్తి తగ్గడంతో ప్రస్తుత ఏడాది మేలో కీలక రంగాల వృద్ధి 4.3 శాతానికి పరిమితమై.. ఆరు మాసాల కనిష్టాయికి పడిపోయింది. 2022 మేలో ఈ రంగాలు రికార్డ్ స్థాయిలో 19.3 శాతం పెరుగుదలను సాధించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మేతో కాలంలో ఎనిమిది కీలక రంగాల వృద్ధి 4.3 శాతానికి పడిపోగా.. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో ఈ రంగాలు ఏకంగా 14.3 శాతం వృద్ధిని కనబర్చాయి. గడిచిన మేలో సిమెంట్, ఎరువులు, స్టీల్, రిఫైనరీ ఉత్పత్తులు వరుసగా వృద్ధిని నమోదు చేశాయి. 2022 మేతో పోల్చితే గడిచిన మే మాసంలో బొగ్గు ఉత్పత్తిలో 7.2 శాతం, ఎరువులు, స్టీల్, సిమెంట్, పెట్రోలియం ఉత్పత్తులు వరుసగా 9.7 శాతం, 9.2 శాతం, 15.5 శాతం, 2.8 శాతం చొప్పున వృద్ధిని కనబర్చాయి. మరోవైపు ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి వరుసగా 1.9 శాతం, 0.3 శాతానికి పడిపోయింది. విద్యుత్ రంగం కూడా 0.3 శాతానికి దిగజారింది. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఈ ఎనిమిది రంగాలు ఏకంగా 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

గెలుపునకు చేరువలో నార్త్, సెంట్రల్ జోన్ జట్లు

దులీప్ ట్రోఫీ

బెంగళూరు: దులీప్ ట్రోఫీ గెలుపుకు చేరువలో నార్త్, సెంట్రల్ జోన్ జట్లు నిలిచాయి. చిన్నస్వామి స్టేడియంలో నార్త్‌జోన్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6వికెట్ల నష్టానికి 259పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. దీంతో నార్త్ ఈస్ట్‌జోన్ జట్టు 666పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి నార్త్ ఈస్ట్‌జోన్ జట్టు 3వికెట్ల నష్టానికి 58పరుగులు చేసింది. కిషన్(14), జోసెఫ్(7), కిషాంగ్బామ్(13) ఔటయ్యారు. క్రీజ్‌లో ఫల్జోర్(13), నీలేశ్(5) ఉన్నారు. చివరిరోజు నార్త్ ఈస్ట్‌జోన్ జట్టు 608పరుగులు చేయాల్సి ఉండగా.. నార్త్‌జోన్ జట్టు మరో 7వికెట్లు పడగొడితే విజయం ఖాయం కానుంది.

ఆలూరు కస్కా క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న మరో మ్యాచ్‌లో సెంట్రల్ జోన్ జట్టు గెలుపుకు చేరువలో నిలిచింది. ఈస్ట్‌జోన్ జట్టు 300పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగి మూడోరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్లు కోల్పోయి 69పరుగులు చేసింది. క్రీజ్‌లో రియాన్ పరాగ్(6), మణిశంకర్(0) ఉన్నారు. సౌరభ్ కుమార్‌కు నాలుగు, కెప్టెన్ శివమ్ మావి, ఆవేశ్ ఖాన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు (సంక్షిప్తంగా)..

నార్త్ జోన్ 540/8డిక్లేర్డ్, 259/6డిక్లేర్డ్
నార్త్ ఈస్ట్‌జోన్ 134, 58/3

సెంట్రల్ జోన్ 182, 239
ఈస్ట్‌జోన్ 122/9, 69/6

ఛెత్రీపైనే ఆశలు..

- నేడు లెబనాన్‌తో సెమీస్
- శాఫ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

బెంగళూరు: శాఫ్ ఛాంపియన్‌షిప్ భారతజట్టు సెమీస్‌లో నేడు పటిష్ట లెబనాన్ జట్టుతో తలపడనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ తొమ్మిదో టైటిల్‌ను చేజిక్కించుకోవాలంటే నేటి అడ్డంకిని అధిగమించాల్సిందే. అద్భుతమైన ఆటతీరుతో భారత జట్టును శాఫ్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్‌కు చేర్చడంలో కెప్టెన్ సునీల్ ఛెత్రి కీలక పాత్ర పోషించాడు. గ్రూప్-ఏ నుంచి రెండో స్థానంతో భారత్ సెమీస్‌కు చేరిన భారత్.. గ్రూప్-బిలో టాప్‌లో ఉన్న లెబనాన్‌తో శనివారం జరిగే రెండో సెమీస్‌లో తలపడనుంది. భారత్ ఆడిన మూడు మ్యాచుల్లో కెప్టెన్ సునీల్ ఛెత్రి ఐదు గోల్స్ కొట్టాడు. ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాడు కూడా ఛెత్రీనే. గ్రూప్ లీగ్‌లో భాగంగా పాకిస్తాన్‌పై హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగాడు. సహల్ అబ్దుల్ సమద్, మహేశ్ సింగ్, ఉదాంత సింగ్‌లు కెప్టెన్ ఛెత్రీకి అండగా నిలిచారు. ఇదే దూకుడును సెమీస్‌లోనూ ప్రదర్శిస్తే లెబనాన్‌ను చిత్తు చేయడం కష్టమేమీ కాదు. అయితే లెబనాన్‌ను తక్కువగా అంచనా వేయకూడదని, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా భారీ మూల్యం తప్పదని క్రీడా నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత డిఫెన్స్‌ను ఛేదించడం కూడా కష్టమే. గత తొమ్మిది మ్యాచుల్లో కేవలం ఒకే ఒక్కగోల్‌ను మాత్రమే ప్రత్యర్థులకు ఇవ్వడం విశేషం. భారత్, లెబనాన్ ఇప్పటివరకు 8 మ్యాచుల్లో ముఖాముఖిగా తలపడ్డాయి. ప్రస్తుతం 3-2తో భారత్‌పై లెబనాన్ ఆధిక్యంలో ఉంది. మరో మూడు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. చివరిసారిగా ఇంటర్ కాంటినెంటల్ కప్‌లో లెబనాన్ 2-0 తేడాతో భారత్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కు ముందు కువైట్-బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలి సెమీస్ మ్యాచ్ జరగనుంది.

HDB FINANCIAL SERVICES **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ : # 76-8-10/1, ఎఫ్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భవానిపురం వెనుక, విజయవాడ-520012

అనుబంధం - IV-స్వాధీనతా ప్రకటన - (రూల్ 8(1) చూడండి)

ఏదైతే, క్రింది సంతకందారుడు మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క ఆర్/డబ్ల్యూ రూల్ 8&9తో చదువగల సెక్షన్ 13(12) (3) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, డిమాండ్ నోటీసు తేదిన క్రింద విరించబడిన ఎకౌంట్ నం.దరఖాస్తుదారులు/సహ దరఖాస్తుదారులు/హామీదారులను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి పిలుస్తూ ఈ నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశిస్తూ నోటీసు జారీ చేయడమైనది. అయితే దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్ 8& 9తో చదవగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని క్ర.సం.1 మరియు 2 కొరకు 26.06.2023 తేదీన స్వాధీనంలోకి తీసుకోవడమైనది.దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ లిమిటెడ్ వారికి మొత్తం దానిపై వడ్డీ మరియు చార్జీలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర.సం.1 : దరఖాస్తుదారు/సహ దరఖాస్తుదారులు/హామీదారుల పేర్లు : 1. రాయల్ స్టీల్ ఫర్నీచర్ వర్క్స్, డో.నం.6-20-87, 7/1 లైన్, అరండల్‌పేట, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 2. మహేబ్ షేక్, డో.నం.18-5-6ఎ, అహ్మద్ నగర్, 2వ లైన్, బిఆర్ స్టేడియం రోడ్డు, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 3. షేక్ జరీన, డో.నం.18-5-6ఎ, అహ్మద్ నగర్, 2వ లైన్, బిఆర్ స్టేడియం రోడ్డు, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 4. షేక్ మహీబ్, కొత్త డో.నం.18-5-6/ఎ, పాత డో.నం.18-5-5/ఎ, అహ్మద్ నగర్, 2వ లైన్, బిఆర్ స్టేడియం రోడ్డు, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, 5. షేక్ జరీన, కొత్త డో.నం.18-5-6/ఎ, పాత డో.నం.18-5-5/ఎ, అహ్మద్ నగర్, 2వ లైన్, బిఆర్ స్టేడియం రోడ్డు, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్. లోన్ ఎకౌంట్ నం. 7491857, 17568597
డిమాండ్ నోటీసు : 23.11.2022, బకాయి మొత్తం : రూ.23,76,410/- (ఇరవై మూడు లక్షల డెభై ఆరు వేల నాలుగు వందల పది రూపాయలు మాత్రమే) 17.11.2022 నాటికి మరియు వడ్డీ మరియు దానిపై ఛార్జీలు, సెక్యూరిటీస్ యొక్క షెడ్యూల్ : గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ ఏరియాలో పెద్దకాకాని ఉపజిల్లా, అగత్తవరప్పాడు గ్రామం డో.నం.148/1, ప్లాట్ నం.3, దక్షిణం వైపు 250 చ.గ.లు. ఆస్తి హద్దులు: ఉత్తరం: సయ్యద్ బాష సైట్ 86-7 అ.లు., దక్షిణం: గ్రాంధీ సత్యవతి యొక్క ప్లాట్ నం.2 సైట్ 92-9 అ.లు., తూర్పు: 22 అ.లు. వెడల్పు రోడ్డు 24 అ.లు., పడమర : పోస్టల్ కాలనీ సైట్ 26-3 అ.లు.

క్ర.సం.:2 : దరఖాస్తుదారు/సహ దరఖాస్తుదారులు/హామీదారుల పేర్లు : 1. బాషా ఉడ్ వర్క్స్, డో.నం.5-58, మస్క్యూ తక్కెలపుడి పెద్దకాకాని మండలం, గుంటూరు-522509, ఆంధ్రప్రదేశ్. ఇక్కడ కూడా: షాప్ నం.4, భీమ శంకరరావు కాంప్లెక్ మెయిన్ రోడ్డు, పెద్దకాకాని, గుంటూరు-522001, ఆంధ్రప్రదేశ్. 2. షేక్ గౌసియ, డో.నం.5-58, తక్కెలపుడి వద్ద, మోస్క్యూ, గుంటూరు-522509, ఆంధ్రప్రదేశ్. 3. షేక్.కరీముల్ల, డో.నం.5-58, మస్క్యూ వద్ద, తక్కెలపుడి పెద్దకాకాని మండలం, గుంటూరు-522509, ఆంధ్రప్రదేశ్. లోన్ ఎకౌంట్ నం.: 13529656/5770925. డిమాండ్ నోటీసు : 16.02.2023, బకాయి మొత్తం : రూ.34,49,982/- (ముప్పై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) 14.02.2023 నాటికి మరియు వడ్డీ మరియు దానిపై ఛార్జీలు. సెక్యూరిటీల షెడ్యూల్ : గుంటూరు జిల్లా, పెద్దకాకాని సబ్ రిజిస్ట్రీ, తక్కెలపుడి గ్రామ పంచాయతీ ఏరియా, తక్కెలపుడి గ్రామం వద్ద ఉన్న స్థలం పై ఆస్తి డో.నం.44/బి లో కొలిచే 111.0 చ.గ.లు. ఉన్న హద్దులు: ఉత్తరం: 18 అ.లు. వెడల్పు పంచాయతీ బజార్, దక్షిణం: ఎన్.వెంకయ్య ఆస్తి, తూర్పు: 7 లింకుల వెడల్పు బజార్, పడమర: జాన్‌పీర ఆస్తి.

సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారులు/హామీదారుల శ్రద్ధను కోరుతున్నారు.

తేది : 30.06.2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

దక్షిణమధ్య రైల్వే

మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు. ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

No.GNT/C 79/కేటరింగ్/ఈ-వేలం/6-7/2023 తేదీ: 30.06.2023
ఇ-వేలం లీజింగ్ ద్వారా అందించే వాణిజ్య సంపాదన కాంట్రాక్టుల కోసం గుంటూరు డివిజన్ యొక్క సంయుక్త మాసపత్రిక జాబితా

PUB/0718

ఇ-వేలం లీజింగ్ ద్వారా గుంటూరు డివిజన్ కలిపి అందించే వాణిజ్య సంపాదన కొరకు నెలవారీ జాబిత భారత రాష్ట్రపతి మరియు ఎస్ఆర్. డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు తరపున ఇ-వేలం లీజింగ్ ఐరెప్స్ వెబ్ పోర్టల్ మోడ్యూల్ ద్వారా ఇ-బిడ్లను ఆహ్వానించడమైనది. ప్రచురించబడిన క్యాటరింగ్ జాబితా వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

19.07.2023న ఇ-వేలం క్యాటరింగ్ స్టాల్

క్ర. సం.	ఒప్పందం రకం	స్టేషన్/స్థానం	రిజర్వు కొరకు	ఒప్పంద పదవీకాలం	ఇఎమ్‌డి విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	జ్యూస్ బార్	కంబం (ప్లాట్‌ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
2	టీ స్టాల్	సత్తెనపల్లి (ప్లాట్‌ఫారం నం.2 మరియు 3)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
3	టీ స్టాల్	పిడుగురాళ్ల (ప్లాట్‌ఫారం నం.2)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
4	టీ స్టాల్	దొనకొండ (ప్లాట్‌ఫారం నం.2 మరియు 3)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
5	టీ స్టాల్	పేరేచర్ల (ప్లాట్‌ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
6	టీ స్టాల్	తర్లుపాడు (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
7	టీ స్టాల్	పెద్దకురపాడు (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
8	టీ స్టాల్	విష్ణుపురం (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
9	టీ స్టాల్	చిన్నరావూరు (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
10	టీ స్టాల్	పల్లికోన (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
11	టీ స్టాల్	భటిప్రోలు (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
12	టీ స్టాల్	గురుజాల గేట్ (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023
13	టీ స్టాల్	రెంటచింతల (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 19-07-2023

20.07.2023న ఇ-వేలం క్యాటరింగ్ స్టాల్

క్ర. సం.	ఒప్పందం రకం	స్టేషన్/స్థానం	రిజర్వు కొరకు	ఒప్పంద పదవీకాలం	ఇఎమ్‌డి విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	టీ స్టాల్	నరసారావుపేట (ప్లాట్ ఫారం నం.1)	జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 20-07-2023
2	టీ స్టాల్	నడికుడి ప్లాట్ ఫారం నం.1	ఎస్‌టి-జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 20-07-2023
3	టీ స్టాల్	నల్లపాడు ప్లాట్ ఫారం నం.2 మరియు 3	ఓబిసి-జనరల్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 20-07-2023
4	టీ స్టాల్	వేమూరు (ప్లాట్ ఫారం నం.1)	ఎస్‌టి-ఒమన్	5 సం॥లు	బిడ్ విలువ 5%	11:00 hrs of 20-07-2023

ఇ-టెండర్‌లో పాల్గొనేందుకు డిజిటల్ సంతకం సర్టిఫికేట్ పొందడం మరియు ఐరెప్స్ 'ఇ' వేలం లీజింగ్‌లో తమను తాము నమోదు చేసుకోవడం టెండరర్ యొక్క బాధ్యత. ఐరెప్స్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు 'ఇ'వేలం లీజింగ్‌లో పాల్గొనడానికి ముందస్తు అవసరాలు www.ireps.gov.in పోర్టల్ యొక్క మాన్యువల్ మరియు మార్గదరశకాల క్రింద అందుబాటులో ఉన్నాయి. టెండరర్లు అవసరమైన పత్రాలను పిలిచినప్పుడు సంతకం చేసిన కార్యాలయంలో సమర్పించాలి. టెండర్‌కు సంబంధించి అవసరమైన పత్రాల చెల్లింపు లేదా అప్‌లోడ్ సమయంలో ఐరెప్స్ పోర్టల్‌లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండర్ ఫారంలో నిర్ధేశించిన అన్నీ షరతులను నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు తిరస్కరించబడతాయి. పై టెండర్ యొక్క పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్ యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో అందుబాటులో ఉన్నాయి.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

A1004

వివేకా హత్య కేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణకు సంబంధించి రెండు ఛార్జిషీట్లు సిబిఐ దాఖలు చేసింది. సిబిఐ న్యాయస్థానానికి శుక్రవారం మరో ఛార్జిషీట్ సమర్పించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిల ప్రమేయాన్ని పూర్తి వివరాలతో సిబిఐ ఈ ఛార్జిషీటులో పేర్కొనట్లు తెలిసింది. కాగా, వివేకా హత్య కేసులో నిందితుల రిమాండ్‌ను సిబిఐ కోర్టు పొడిగించింది. ఆరుగురు నిందితులు ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల రిమాండ్ ముగియడంతో పోలీసులు శుక్రవారం వారిని సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. జులై 14 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఎస్‌సిఓ ఆన్‌లైన్ సదస్సులో పాల్గొననున్న జిన్‌పింగ్

బీజింగ్ : వచ్చే వారం భారత్ ఆన్‌లైన్‌లో నిర్వహించే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పాల్గొంటారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి హువా చునియాంగ్ శుక్రవారం తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు జులై 4న ఎస్‌సిఓ దేశాధినేతల 23వ సమావేశంలో జిన్‌పింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటారని, ప్రసంగిస్తారని చునియాంగ్ తెలిపారు. మరో మీడియా సమావేశంలో చైనా విదేశాంగ శాఖ మరో ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ, ఇతర దేశాల నేతలతో కలిసి జిన్‌పింగ్ భవిష్యత్‌లో ఎస్‌సిఓ అభివృద్ధికి కార్యాచరణను రూపొందిస్తారని చెప్పారు. అన్ని పక్షాల సంఘటిత కృషితో ఎస్‌సిఓ మరింత గొప్ప పురోగతిని సాధిస్తుందని, ప్రాంతీయ దేశాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని పెంపొందిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఎస్‌సిఓను ఏర్పాటు చేసినప్పటి నుండి సభ్య దేశాల మధ్య పరస్పర రాజకీయ విశ్వాసం నెలకొనేలా, సత్సంబంధాలు వుండేలా కృషి చేస్తూనే వచ్చిందన్నారు. వివిధరంగాల్లో విస్తృత సహకారం కూడా వుందన్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ వ్యవహారాల్లో కీలకమైన, నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తోందన్నారు.

పాక్‌కు 300 కోట్ల డాలర్ల ఐఎంఎఫ్ రుణం

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకై ఆ దేశంతో 300 కోట్ల డాలర్ల మేరకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) తెలిపింది. స్టాండ్ బై అరెంజ్‌మెంట్ (ఎస్‌బిఎ) ద్వారా మద్దతివ్వగలిగే విధానాలపై సిబ్బంది స్థాయిలో ఒప్పందం కుదిరినట్లు ఐఎంఎఫ్, పాక్ అధికారులు తెలిపారు. దాదాపు 300 కోట్ల డాలర్ల మొత్తానికి 9 మాసాల ఎస్‌బిఎపై కుదిరిన సిబ్బంది స్థాయి ఒప్పందాన్ని జులై మధ్యలో ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదించాల్సి వుందని ఒక ప్రకటనలో ఐఎంఎఫ్ తెలిపింది. ఈ కొత్త స్టాండ్ బై అరెంజ్‌మెంట్ వల్లల్ల ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించే చర్యలు చేపట్టడానికి వీలవుతుందని ఆ ప్రకటన తెలిపింది.

గవర్నర్ లేఖను పట్టించుకోనక్కర్లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రివర్గంలో కొనసాగడం వలన ఇడి, రాష్ట్ర పోలీసుల విచారణపై ప్రభావం చూపుతుందన్న గవర్నర్ వాదనను మంత్రి తెన్నరసు కొట్టిపారేశారు. సెంథిల్ బాలాజీ ఇప్పటికే జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నారనే విషయం మరచిపోరాదని ఆయన అన్నారు. . పోర్ట్‌ఫోలియో లేని మంత్రిపై చర్య తీసుకోవడం వెనుక 'రాజకీయ దురుద్దేశాలు' ఉన్నాయని అన్నారు. . ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలోని మంత్రులపై 'కనీసం 11 కేసులు' పెండింగ్‌లో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. అయినా వారంతా మోడీ క్యాబినెట్‌లో కొనసాగుతున్నారని ప్రస్తావించారు. అలాగే ముఖ్యమంత్రి తనకు రాసిన లేఖలో 'అసహజమైన భాష'ను ఉపయోగించారని గవర్నర్ చేస్తున్న ఆరోపణలను తెన్నరసు ఖండించారు. స్టాలిన్ చాలా మర్యాదగా ఉండే మనిషని, ఎల్లప్పుడూ గవర్నర్ పదవికి గౌరవం ఇస్తారని చెప్పారు. అలాగే సెంథిల్‌పై న్యాయవిచారణకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదని తెన్నరసు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెన్నరసుతో పాటు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎస్ రేగుపతి, డిఎంకె ఎంపి (రాజ్యసభ) పి. విల్సన్ కూడా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదం : ఎన్‌సిపి

మంత్రిని తొలగిస్తూ తమిళనాడు గవర్నర్ జారీ చేసిన ఆదేశాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనవని ఎన్‌సిపి శుక్రవారం వ్యాఖ్యానించింది. తమిళనాడు గవర్నర్ చర్య నియంతృత్వపు పోకడలతో వుందని ఎన్‌సిపి కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుప్రియా సూలె వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పదవిని నిర్వహించే గవర్నర్, రాష్ట్ర సంరక్షకుడిగా తటస్థంగా వ్యవహరించాల్సిన అవసరం వుందని ఎన్‌సిపి జాతీయ ప్రతినిధి స్లైడ్ క్రాస్టో ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోషియారీ కూడా తన రాజ్యాంగ విధులను ఉల్లంఘించి ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా మాత్రమే వ్యవహరించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సలహాపై మాత్రమే గవర్నర్, మంత్రిని తొలగించడం లేదా నియమించడం చేయగలరని క్రాస్టో పేర్కొన్నారు. కానీ ఇక్కడ తమిళనాడు గవర్నర్ ఆ విషయాన్ని పట్టించుకోకుండా రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు.

గిరిజన రైతులకు 'పోడు' పట్టాలు

- తెలంగాణలో 1,51,146 మందికి భూమి హక్కులు
- 75 ఏళ్లకు పైగా పోడు సాగు చేసే గిరిజనేతరులకూ హక్కులు కల్పిస్తాం
- అటవీశాఖ అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేత
- ముఖ్యమంత్రి కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గిరిజన రైతులు సాగుచేసుకుంటున్న పోడు భూములపై వారికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి హక్కులు కల్పించింది. గతంలో ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల మేరకు.. అర్హులైన గిరిజన రైతులకు పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారం కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలో ప్రారంభించారు. ఆదివాసీలకు పోడు పట్టాలు పంపిణీ చేశారు. పోడు పట్టాలు పొందిన ఆదివాసీలకు రైతుబంధు చెక్కులను సైతం అందజేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, పోడు పట్టాలన్నింటినీ మహిళల పేరు మీదే అందిస్తున్నామని.. రాష్ట్ర వ్యాప్తంగా రెండు మూడు రోజుల్లో పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని సిఎం తెలిపారు. గతంలో అడవులను ఆక్రమించారని కొంతమంది గిరిజనుల మీద అటవీశాఖ అధికారులు నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేస్తామని ప్రకటించారు. అందుకోసం అనుసరించాల్సిన ప్రక్రియపై సిఎస్, డిజిపికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న పోడు భూములకు ఇకపై 3ఫేజ్ విద్యుత్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామనీ, 'గిరివికాసం' పోడు భూముల్లో బోర్లు వేసుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు.

పోడు భూములను సాగుచేసుకునే గిరిజన రైతులకు పట్టాలివ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గిరిజన రైతులతో పాటు, ఎన్నో ఏళ్లుగా పోడు సాగుచేసే గిరిజనేతర రైతులకూ ప్రభుత్వం అవకాశమిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 11.55లక్షల ఎకరాలకు సంబంధించి 3.94,996 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో గిరిజన రైతులు 2,23,416 మంది (7,19,704 ఎకరాలు) కాగా, గిరిజనేతరులు 1,71,580 (4,36,145 ఎకరాలు) మంది ఉన్నారు. దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం..1,51,146 మంది గిరిజన రైతుల స్వాధీనంలో ఉన్న 4,06,369 ఎకరాల భూమికి పట్టాలివ్వాలని నిర్ణయించింది. అయితే, పోడు సాగు చేసే గిరిజనేతర రైతుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 75 ఏళ్లుగా వారు ఒకే చోట నివాసముంటున్నట్లు రుజువు చేసుకుంటేనే వారికి కూడా ప్రభుత్వం పట్టాలివ్వనుంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఒక ప్రక్రియను తీసుకురానుంది. కాగా, ఆర్‌ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం తెలంగాణలో ఇప్పటికే 3.08 లక్షల ఎకరాలకు సంబంధించి గిరిజన రైతులకు ప్రభుత్వాలు పట్టాలిచ్చాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణలో మొత్తంగా 7.14 లక్షల పోడు భూములకు పట్టాలిచ్చినట్లయింది. ఉత్తర ప్రదేశ్ (9.02లక్షల ఎకరాలు), ఛత్తీస్‌ఘడ్ (8.98లక్షల ఎకరాలు) రాష్ట్రాల తర్వాత అత్యధిక పోడు భూములకు పట్టాలిచ్చిన రాష్ట్రంగా తెలంగాణ (7.14లక్షల ఎకరాలు) రికార్డులకెక్కింది.

హృదయవిదారకం

- మణిపూర్‌లో పరిస్థితులపై రాహుల్

ఇంఫాల్ : హింసాకాండతో అట్టుడికిన మణిపూర్‌లో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ రెండో రోజూ పర్యటించారు. హింసతో ప్రభావితమైన ప్రజలను తాను కలిసిన తర్వాత అక్కడి పరిస్థితి గుండెను కలచివేసిందని అన్నారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఆయన పోస్టు చేశారు. "మణిపూర్‌లో హింస కారణంగా తమ ప్రియమైనవారిని, ఇండ్లను కోల్పోయిన బాధితుల వేదన వినటం, వారి పరిస్థితిని చూస్తే హృదయవిదారకంగా ఉన్నది. నేను కలిసిన ప్రతి ఒక్క సోదరుడు, సోదరి, చిన్నారి ముఖంలో సాయం కోసం ఏడుపు కనిపించింది" అని రాహుల్ పేర్కొన్నారు. శుక్రవారం బిష్ణుపూర్ జిల్లాలోని మొయిరాంగ్‌లో గల రెండు సహాయ శిబిరాలను రాహుల్ సందర్శించారు. ఈ రెండు శిబిరాల్లో దాదాపు వెయ్యి మంది ప్రజలు ఆశ్రయం పొందుతున్నారు. ఇంఫాల్ నుంచి మొయిరాంగ్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్న రాహుల్.. బాధిత ప్రజలను కలిసి వారి బాధను విన్నారు.

రాహుల్ తన పర్యటనలో మణిపూర్ సివిల్ సొసైటీ సంస్థల సభ్యులను కలిసి వారి సమస్యలను విన్నారు. కోఆర్డినేషన్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటీగ్రిటీ, యునైటెడ్ నాగా కౌన్సిల్ ప్రతినిధులు, షెడ్యూల్ ట్రైబ్ డిమాండ్ కమిటీ, జేఎన్‌యూ ప్రొఫెసర్ బిమోల్ ఎ వంటి ముఖ్య నాయకులను రాహుల్ కలిశారు. రాహుల్ పర్యటనలో ఆయనతో పాటు మణిపూర్ మాజీ సీఎం ఓక్రమ్ ఇబోబి సింగ్, పార్టీ జనరల్ సెక్రెటరీ (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్, పీసీసీ అధ్యక్షులు కెశం మేఘచంద్ర, ఇతర నాయకులు ఉన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా మణిపూర్‌కు గురువారం చేరుకున్న రాహుల్.. అల్లర్లకు కేంద్ర స్థానమైన చురాచాంద్‌పూర్‌నకు తన వాహనశ్రేణితో వెళ్లడానికి యత్నించిన విషయం విదితమే. అయితే, బిష్ణుపూర్ ప్రాంతంలో ఆయన కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకోవటం.. అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొనటం.. ఆ తర్వాత రాహుల్ ఇంఫాల్‌కు తిరిగి వచ్చి అక్కడి నుంచి ప్రభుత్వం కల్పించిన హెలికాప్టర్‌లో చురాచాంద్‌పూర్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అక్కడ సహాయ శిబిరాల్లో తలదాచుకుంటున్న ప్రజలతో రాహుల్ కలిసి మాట్లాడారు.

మణిపూర్ గవర్నర్‌తో సమావేశమైన రాహుల్

మౌనమెందుకు?

- ప్రధానిని ప్రశ్నించిన ఈశాన్య విద్యార్థుల సంఘం
- హింస వెనక కేంద్రానికి రహస్య అజెండా ఉన్నదని ఆరోపణ

ఇంఫాల్ : మణిపూర్‌లో కొనసాగుతున్న హింస విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వహించడాన్ని ఈశాన్య విద్యార్థుల సంస్థ (ఎన్‌ఈఎస్‌ఓ) ప్రశ్నించింది. మోడీ తీరును విమర్శించింది. మణిపూర్ హింస వెనకాల కేంద్రానికి ఒక రహస్య అజెండా ఉన్నదని ఆరోపించింది. రాష్ట్రంలో రెండు నెలలుగా అల్లకల్లోల పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ.. ప్రధాని స్పందించకపోవటం పట్ల ఎన్‌ఈఎస్‌ఓ చైర్మెన్ శామ్యూల్ జైర్వా ఆశ్చర్యాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఏ విషయం జరిగినా వాటిపై మాట్లాడటానికి క్రియాశీలంగా ఉండే ప్రధాని.. మణిపూర్ విషయంలో మౌనంగా ఉన్నారని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలనీ, హింసను ఆపడానికి, సమస్యలను పరిష్కరించడానికి క్రియాశీల చర్యలు తీసుకోవాలని జైర్వా.. ప్రధానిని కోరారు. రాష్ట్రంలోని పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. శాంతి కోసం పిలుపునిచ్చారు.

ఉక్రెయిన్ వైఫల్యంతో బైడెన్ భవితకు తిప్పలు

న్యూయార్క్ : ఉక్రెయిన్ రష్యాపై చేస్తున్న ప్రతిదాడి విఫలం కావటంతో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రాబోయే ఎన్నికల్లో ఓటమిపాలయ్యే అవకాశం ఉన్నట్టు ప్రముఖ జర్నలిస్టు సేమౌర్ హెర్ష్ అభిప్రాయపడ్డారు. డోనెట్స్క్, లుగాన్స్క్, ఖేర్సన్, జపోర్జియా ప్రాంతాలపైన రష్యా పట్టు ఏమాత్రం సడల లేదని ఆయన ఓ పత్రికకు రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. రష్యాలో 24 గంటల పాటు జరిగిన తిరుబాటు ఉక్రెయిన్ ప్రతిదాడి వైఫల్యం నుంచి కాసేపు అందరి దృష్టిని మరల్చినా ఉక్రెయిన్ ఘోర పరాజయం పాలవటం ఖాయమనిపిస్తున్నది. ఉక్రెయిన్‌లో అమెరికా పోషిస్తున్న పాత్రను తన విదేశాంగ విధాన విజయంగా ప్రకటించుకుని 2024లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించాలన్న ఆశతోవున్న బైడెన్ రాజకీయ భవితను ఉక్రెయిన్ పరాజయం దెబ్బతీస్తుందని హెర్ష్ విశ్లేషించారు. ఇప్పటివరకు అమెరికా ఉక్రెయిన్‌కు 150బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను అందించింది. ఉక్రెయిన్ ఓడిపోతే దాని ప్రభావం బైడెన్ భవితపైన తీవ్రంగా ఉంటుంది.

ఉక్రెయిన్ ప్రతిదాడి ముందుకు సాగకపోవటానికిగల కారణం అది కేవలం ప్రారంభం మాత్రమేనని, పశ్చిమ దేశాల్లో శిక్షణ పొందిన సైన్యాన్ని ఇంకా రంగంలోకి దింపలేదని ఉక్రెయిన్ రక్షణ మంత్రి అలెక్సే రెజనికోవ్ ప్రకటించారు. ఉక్రెయిన్ విజయం గురించి మీడియాలో ఎంతగా ప్రచారం చేసినా యుద్ధరంగంలో ఫలితాలు అంతగా ఆశాజనకంగా లేవు. అమెరికాలో బైడెన్ కున్న జనామోదం రోజురోజుకూ క్షీణిస్తున్న స్థితిలో డెమోక్రాట్లు అప్రమత్తం కావాలని హెర్ష్ హెచ్చరించారు. ఉక్రెయిన్ సైన్యం ఎంతగా ముందుకు తోసుకొచ్చినా తమ రక్షణ రేఖలను అధిగమించటం అటుంచి కనీసం వాటి సమీపంలోకి కూడా రాలేకపోతున్నాయని రష్యన్ రక్షణ శాఖ ప్రకటించింది. అంతేకాకుండా జర్మనీ సరఫరా చేసిన లియోపర్డ్2 భారీ ట్యాంకులు, అమెరికా సరఫరా చేసిన బ్రాడ్లే యుద్ధ శకటాలు రష్యా దాడుల్లో కుప్పయిపోతున్నాయి.

ఇదిలావుండగా నాటో దేశాలకు చెందిన అధికారులు కూడా ఉక్రెయిన్ చేస్తున్న ప్రతిదాడి సజావుగా సాగటంలేదని తమ ప్రయివేటు సంభాషణల్లో అంగీకరిస్తున్నారు. తత్ఫలితంగా ఉక్రెయిన్‌కు చేస్తున్న సహాయంలో కోతపడే అవకాశం ఉంది. రష్యాపైన ఉక్రెయిన్ చేస్తున్న ప్రతిదాడిలో చెప్పుకోదగిన విజయాలు ఏమీలేవని నాటో కమాండర్, క్రిష్టోఫర్ కవోలి ఒక ప్రయివేటు సమావేశంలో చెప్పారు. దీని ప్రభావం ఉక్రెయిన్‌కు అందిస్తున్న ధన సహాయంపైన, మద్దతుపైన, అన్నింటికంటే ముఖ్యంగా రానున్న శాంతి చర్చలపైన ఉంటుందని అన్నాడు. ఇటువంటి అవగాహన ఉన్నప్పటికీ పైకి మాత్రం రష్యాను ఓడించేవరకు ఉక్రెయిన్‌కు తమ మద్దతు ఉంటుందని పశ్చిమ దేశాల అధికారులు భీరాలు పలుకుతున్నారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని, అందుకు ఉక్రెయిన్ సంసిద్ధంగా లేదని, పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌కు చేస్తున్న ఆయుధ సరఫరా యుద్ధాన్ని పొడిగిస్తుందే తప్ప తమ దేశాన్ని కదిలించలేదని రష్యా పదేపదే ప్రకటిస్తున్నది.

మూడో రోజూ నిరసనల హోరు

- ఫ్రాన్స్‌లో కొత్త ప్రాంతాలకు విస్తరించిన ఆందోళనలు
- విధ్వంసానికి పాల్పడుతున్న ఆందోళనకారులు

పారిస్ : పోలీసుల దుందుడుకు చర్యతో 17 ఏళ్ళ యువకుడు మరణించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌వ్యాప్తంగా పలు నగరాల్లో గత మూడు రోజుల నుండి నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్జాతీయంగా కూడా ఈ నిరసనలు విస్తరించాయి. ఫ్రాన్స్ పోలీసుల కాల్పుల్లో మరణించిన నహేల్ కుటుంబానికి సంఘీభావంగా బ్రస్సెల్స్‌లో యువత నిరసన చేపట్టింది. వారిని చెదరగొట్టేందుకు బెల్జియం పోలీసులు జల ఫిరంగులను ఉపయోగించారు. 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, మూడు రోజులుగా ఫ్రాన్స్‌లో కొనసాగుతున్న నిరసనల్లో ఇప్పటివరకు 600 మందికి పైగా అరెస్టు చేశారు. 200 మంది పోలీసు అధికారులు గాయపడ్డారు. ఆందోళనలను అణచివేసేందుకు దేశవ్యాప్తంగా 40 వేల మంది పోలీసు బలగాలను మోహరించినా ఫలితం కనిపించడం లేదు. అల్లర్లు, ఆందోళనలు ఇంకా పెచ్చరిల్లుతునే వున్నాయి. కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి

కాల్పుల్లో చనిపోయిన నహేల్ కుటుంబం ఇచ్చిన పిలుపు మేరకు నాన్‌టెర్రెలో గురువారం దాదాపు 6 వేల మందికి పైగా ప్రజలు ప్రదర్శన నిర్వహించారు. నాన్‌టెర్రెలో గురువారం రాత్రి బ్యాంక్‌ను ఆందోళనకారులు దగ్ధం చేశారు. పోలీసులు బాష్పవాయు గోళాలను, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. లిలె, లియాన్, మార్షలె, స్ట్రాస్‌బర్గ్, నైస్, రెనెస్, పారిస్ ఏరియాలతో సహా పలు నగరాల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. స్థానిక ప్రభుత్వ భవనాలను, పోలీసు స్టేషన్లను నిరసనకారులు తగలబెడుతున్నారు. పలు కార్లను కూడా ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఫ్రాన్స్‌లో రెండవ అతిపెద్దదైన మెట్రోపాలిటన్ ఏరియా లియాన్‌లో ఆందోళనకారులు అనేక శివారు ప్రాంతాల్లో బస్సులకు, ట్రామ్‌వేలకు నిప్పంటించారు. సిటీసెంటర్‌లో పోలీసులతో ఘర్షణ పడ్డారు. రీమ్స్, మాంట్‌పెలియర్, ఆర్లియన్స్ నగరాల్లో పోలీసు స్టేషన్లను తగలబెట్టారు. పారిస్‌కు దక్షిణంగా 12, 14వ జిల్లాల్లో ఘర్షణలు తలెత్తాయి. ఆందోళనకారులు కూడా పెద్ద దుకాణాల్లోకి చొరబడి లూటీ చేసి, తగలబెడుతున్నారు. పలు నగరాల్లో, శివార్లలో పోలీసులతో తీవ్రంగా ఘర్షణ పడుతూ, చేతికందినవాటిని ధ్వంసం చేస్తున్నారు. కాగా, గురువారం రాత్రి సంఘటనలను 'అరుదైన హింస'గా హోం మంత్రి గెరాల్డ్ డార్మానిన్ అభివర్ణించారు. న్యాయ వ్యవస్థ తన పని తాను చేస్తోందని, ప్రజలందరూ శాంతంగా వుండాల్సిందిగా ప్రధాని ఎలిజబెత్ బార్నె కోరారు.

రష్యాకు ఆప్త మిత్రుడు మోడీ !

- ఎఎస్ఐ సమావేశంలో పుతిన్

మాస్కో : ప్రధాని నరేంద్ర మోడీ రష్యాకు ఆప్త మిత్రుడని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు. వివిధ వార్తా సంస్థల కథనం ప్రకారం.. మోడీ చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం భారత దేశ ఆర్థిక వ్యవస్థపై అద్భుతమైన ప్రభావాన్ని కనబరిచిందని పుతిన్ అన్నారు. రష్యా వ్యూహాత్మక చొరవల సంస్థ (ఎఎస్ఐ) నిర్వహించిన కార్యక్రమంలో గురువారం పుతిన్ పై వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌లో మా ఆప్త మిత్రుడు నరేంద్ర మోడీ కొన్నేళ్ళ క్రితం మేక్ ఇన్ ఇండియా చేపట్టారు. భారత ఆర్థిక వ్యవస్థపై అది అద్భుతమైన ప్రభావాన్ని కనబరిచింది. మనం కాకపోయినా మన స్నేహితులే దాన్ని సృష్టించినా, అది బాగా పనిచేస్తున్నపుడు దాన్ని అనుకరించడంలో ఎలాంటి హానీ వుండదు.' అని పుతిన్ వ్యాఖ్యానించినట్లు ఆర్‌టి న్యూస్ పేర్కొంది.

పశ్చిమ దేశాలు అనుసరిస్తున్న ఆంక్షల విధానాల కారణంగా రష్యా కంపెనీలకు భారత్‌లో గల అవకాశాలపై పుతిన్ చర్చించారు. మన కంపెనీలు తమ ఉత్పత్తులను మరింత సమర్థవంతంగా మార్కెట్ చేసుకోవడానికి సాయపడేలా మాస్కోకు సపోర్ట్ టూల్స్ (మద్దతు సాధనాలను) అందచేయడం ప్రస్తుత అవసరంగా వుందన్నారు. స్థానిక తయారీరంగ సామర్థ్యాలను అభివృద్ధిపరుచుకోవడానికి, విదేశీ పెట్టుబడుదారులను ఆకర్షించడానికి సమర్థవంతమైన నమూనాను సృష్టించిన ఘనత భారత నాయకత్వానిదేనని అన్నారు. దేశీయ వ్యాపారాన్ని అభివృద్ధిపరచడానికి పారిశ్రామిక, ఉత్పత్తి నమూనా అనేది అత్యంత ముఖ్యమైన వనరుగా మారిందని పుతిన్ పేర్కొన్నారు. వాగ్నర్ చీఫ్ తిరుగుబాటుకు విఫల ప్రయత్నం చేసిన నేపథ్యంలో పుతిన్ ఇలా బహిరంగంగా కనిపించిన కార్యక్రమాల్లో ఇదొకటి. రష్యాలో తాజా పరిణామాల నేపథ్యంలో రష్యా భద్రతా మండలి కార్యదర్శి నికొలాయ్ పాత్రుషెవ్ బుధవారం భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాట్లాడి దేశంలోని పరిస్థితులను వివరించారు. 140 కోట్ల మంది ప్రజలతో, 3.7లక్షల కోట్ల డాలర్లతో ఐదవ అతిపెద్ద జిడిపిగా భారత్ ఇటీవలి కాలంలో లైసెన్స్ తయారీకి ప్రత్యామ్నాయ కేంద్రంగా ఆవిర్భవించడమే కాకుండా విదేశీ పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున వినిమయ మార్కెట్‌గా కూడా తయారైందని ఆ వార్తా సంస్థ పేర్కొంది.

ప్రధాని భద్రత పేరుతో... ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థుల గృహనిర్బంధం..!

న్యూఢిల్లీ : ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులను ఢిల్లీ పోలీసులు గృహాల్లో నిర్బంధించారు. శుక్రవారం ఢిల్లీ యూనివర్శిటీ శతాబ్ది వేడుకలకు ప్రధాని మోడీ హాజరయ్యారు. విద్యార్థులతో ముచ్చటించారు. అయితే ఈ కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూసేందుకు పోలీసులు ఈ దుర్చర్యకు పాల్పడ్డారు. మోడల్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కి చెందిన కొందరు కానిస్టేబుల్స్ ఉదయం 9.30 గంటల సమయంలో అఖిల భారత విద్యార్థి సంఘం (ఎఐఎస్ఎ) అధ్యక్షురాలు అభిజ్ఞాన్ దేవయాని గాంధీ, ఎఐఎస్ఎ డియు కార్యదర్శి అంజలి శర్మ నివాసాలకు చేరుకున్నారు. ఎటువంటి వారెంటులు, సంబంధిత పత్రాలు లేకుండా వారి ఇళ్లలోకి ప్రవేశించి, వారిని ఇంటి నుండి బయటకు రాకుడా అడ్డుకున్నారు. ప్రధాని హాజరయ్యే కార్యక్రమంలో గొడవలు సృష్టించే అవకాశం ఉందని ఆరోపిస్తూ... తమని ఉదయం నుండి బయటకు రాకుండా అడ్డుకున్నట్లు అంజలి శర్మ తెలిపారు. తమ వద్ద కొంతమంది విద్యార్థుల (నిరసనలలో పాల్గొనే విద్యార్థులు, క్యాంపస్‌లో గొడవలు సృష్టించే విద్యార్థులు) జాబితా ఉందని, ప్రధాని భద్రత దృష్ట్యా వారిపై గృహ నిర్బంధం విధించినట్లు పోలీసులు వెల్లడించారని అన్నారు. కానిస్టేబుల్స్ వారి బ్యాడ్జీలను దాచిపెట్టారని, ఏ పోలీస్ స్టేషన్ నుండి వచ్చిందీ పేర్కొనలేదని అన్నారు. ప్రధాని హాజరయ్యే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యేలా చూసేందుకు రాష్ట్ర యంత్రాంగం కూడా పనిచేసిందని, ఈ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు అదనపు హాజరును అందిస్తామని కూడా హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ ప్రశ్నలకు ప్రధాని సమాధానలివ్వాలంటూ ఎఐఎస్ఎ గురువారం యూనివర్శిటీ క్యాంపస్‌లో ఓ పోస్టర్‌ను అంటించింది.

- ప్రతి ఏడాదీ మా కాలేజీ ఫీజులు ఎందుకు పెరుగుతున్నాయి?
- ఏ కోర్సులు చదవాలో తామే ఎందుకు ఎంచుకోకూడదు?
- అంబేద్కర్, గాంధీ, కులం సంబంధిత చాప్టర్‌లను ఎందుకు తొలగించారు?
- కేంద్ర ప్రభుత్వం విద్యకు అందించే నిధుల్లో ఎందుకు కోత విధిస్తోంది?
- నిరుద్యోగం రేటు 8.1 శాతానికి ఎందుకు పెరిగింది?
- అవసరమైన నిధులను ఎందుకు కేటాయించడం లేదు?
- ఇన్నేళ్లుగా విద్యను బోధించిన అధ్యాపకులను యూనివర్శిటీ నుండి ఎందుకు తొలగిస్తున్నారు? అంటూ పలు ప్రశ్నలను సంధించారు.

అలాగే ప్రధాని హాజరుకానున్న సందర్భంగా యూనివర్శిటీలు విధిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన, అణచివేత నిబంధనలను కూడా ఎఐఎస్ఎ ఖండించింది. నల్ల దుస్తులను ధరించకూడదని, అదనపు హాజరు కేటాయిస్తామని, కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాల్సిందేనంటూ విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని ఎఐఎస్ఎ పేర్కొంది.

గ్రీస్ కార్మికలోకానికి సిఐటియు అభినందనలు

ఇండియా న్యూస్ నెట్‌వర్క్ - న్యూఢిల్లీ

గ్రీస్ పార్లమెంట్ ఎన్నికల్లో అక్కడి కమ్యూనిస్టు పార్టీ (కెకెఇ)కి ఓటు వేసినందుకు ఆ దేశ కార్మిక లోకానికి 70 లక్షల మందికిపైగా కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గ సంఘంగా, డబ్ల్యుఎఫ్‌టియుకు అనుబంధంగా ఉన్న సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) జేజేలు తెలియజేసింది. ఈ నెల 25న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ 7.7 శాతం ఓట్లతో 20 ఎంపి స్థానాలను గెలుచుకుంది. రద్దయిన పార్లమెంట్‌లో కెకెఇకి 15 మంది ఎంపీలు ఉన్నారు. 2023 మేలో జరిగిన ఎన్నికల్లో కెకెఇకి 26 ఎంపీ స్థానాలు వచ్చాయి. ఎలాంటి పొత్తులు లేకుండా ఈ ఎన్నికల్లో కెకెఇ స్వతంత్రంగా పోటీ చేసింది. గ్రీక్ పార్లమెంట్‌లో మొత్తం స్థానాలు 300 కాగా, భారత పార్లమెంట్‌లో మొత్తం 543 స్థానాలు ఉన్నాయి. ఈ నిష్పత్తి ప్రకారం చూసుకుంటే భారత్ పార్లమెంట్‌లో కమ్యూనిస్టు పార్టీకి 36 స్థానాలు ఉన్నట్లు అని సిఐటియు తెలిపింది. గ్రీస్‌లో ఈ ఎన్నికలు ఎంత అధ్వానంగా జరిగాయో జూన్25న కెకెఇ చేసిన ప్రకటన బట్టి తెలుస్తోంది. ఎన్నికల్లో రిగ్గింగ్ పెద్దయెత్తున చోటు చేసుకోవడం ఒక ఎత్తు అయితే, ఎక్కువ ఓట్లు సాధించిన మొదటి పార్టీకి 50 సీట్లు అదనంగా బోనస్ రూపంలో కట్టబెట్టడం మరో ఎత్తు. గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ పేర్కొన్నట్లు కొత్తగా ఏర్పడే ఫాసిస్టు-నాజీ ప్రభుత్వాన్ని కేవలం చట్ట సభల ద్వారానే ఎదుర్కోలేం, కార్మిక, ప్రజా ద్యుమాలే మార్గం అని కెకెఇ పేర్కొనడాన్ని సిఐటియు గుర్తు చేసింది. కెకెఇ ఇంతకుముందు ఇదే చేసింది. ఇక ముందు కూడా అదే దిశగా పోరాటాలు చేస్తుందని సిఐటియు ఆశిస్తోంది. గ్రీస్ ఎన్నికల్లో గణనీయమైన ఫలితాలు సాధించినందుకు పామేకు, గ్రీస్ కార్మిక వర్గానికి సిఐటియు తన సౌహార్ద్ర అభినందనలు తెలియస్తోంది. గ్రీస్‌లోని పచ్చి మితవాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపల, వెలుపలా గట్టిగా పోరాడడమొక్కటే పరిష్కారమని ఆ ప్రకటనలో సిఐటియు తెలిపింది.

ఏ ఊరో.. ఏ తల్లి బిడ్డలో..

- నెల రోజులైనా 52 మృతదేహాలు అనామకమే
- ఒడిశా ప్రమాదంలో బాధితుల గుర్తింపులోనూ అలక్ష్యం

భువనేశ్వర్ : ఒడిశాలో మూడు రైళ్ల ఢీకొన్న ఘోర ప్రమాదం జరిగి నెల రోజులవుతున్నా..52 మృతదేహాలను ఇంకా గుర్తించలేదు. ఎయిమ్స్ భువనేశ్వర్‌లో భద్రపరిచిన ఈ మతదేహాల కోసం ఎవరూ ముందుకు రావడం లేదు. జూన్ 2న బాలాసోర్ సమీపంలో లూప్ లైన్‌లో ఆగి ఉన్న గూడ్స్ రైలును చెన్నై వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. దాని బోగీలు మెయిన్ లైన్‌పై పడగా హౌరా వెళ్తున్న షాలిమార్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో 291 మంది మరణించగా వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. మూడు రైళ్ల ప్రమాదంపై రైల్వే కమిటీతోపాటు సిబిఐ కూడా దర్యాప్తు చేస్తున్నది. కాగా, ప్రమాదం తర్వాత వందలాది మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. వాటిలో 81 మృతదేహాలు ఇంకా అక్కడ ఉన్నాయి. మృతదేహాలు తమ వారివే అని పలువురు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారి నుంచి డిఎన్ఎ నమూనాలు సేకరించారు. చనిపోయిన వారిని గుర్తించేందుకు ఆయా నమూనాలను డిఎన్ఎ పరీక్ష కోసం ఢిల్లీ పంపారు. మరోవైపు 29 నమూనాలకు సంబంధించిన డిఎన్ఎ రిపోర్టులు అందినట్లు భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సులోచనా దాస్ శుక్రవారం తెలిపారు. దీంతో మృతుల బంధువులకు ఈ సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. గుర్తించిన 29 మృతదేహాల్లో ఐదింటిని వారికి అప్పగించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

3 నుండి ఎన్నికల బాండ్ల విక్రయాలు

న్యూఢిల్లీ : 27వ దఫా ఎన్నికల బాండ్ల జారీకి ప్రభుత్వం శుక్రవారం ఆమోదం తెలిపింది. వీటి అమ్మకాలు జులై 3 నుండి ప్రారంభం కానున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, తెలంగాణా, మిజోరాంల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. కొద్ది నెలల్లో ఎన్నికల తేదీలు ప్రకటించే అవకాశం వుంది. రాజకీయ పార్టీలకు నగదు విరాళాలు ఇవ్వడానికి ప్రత్యామ్నాయంగా తీసుకువచ్చినవే ఈ ఎన్నికల బాండ్లు. రాజకీయ పార్టీలకు అందే నిధుల విషయంలో పారదర్శకతను తీసుకురావడానికి జరుగుతున్న కృషిలో భాగంగా వీటిని తీసుకువచ్చారు. ఈ బాండ్ల జారీకి, నగదుగా మార్చుకోవడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అనుమతి ఇచ్చారు. జులై 3-12 తేదీల్లో దేశవ్యాప్తంగా గుర్తించిన 29 ఎస్‌బిఐ శాఖల ద్వారా బాండ్ల లావాదేవీలు జరపవచ్చని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 2018 మార్చి 1-10 తేదీల్లో మొట్టమొదటి దఫా ఎన్నికల బాండ్ల విక్రయాలు జరిగాయి. బెంగళూరు, లక్నో, సిమ్లా, డెహ్రాడూన్, కోల్‌కతా, గువహటి, చెన్నై, పాట్నా, న్యూఢిల్లీ, చండీఘడ్, శ్రీనగర్, గాంధీనగర్, భోపాల్, రాయ్‌పూర్, ముంబయిల్లో అనుమతించిన ఎస్‌బిఐ బ్రాంచీలు వున్నాయి. బాండ్ జారీ అయిన తేదీ నుండి 15రోజులు చెల్లుబాటులో వుంటుంది. గడువు తీరిన తర్వాత బాండ్‌ను డిపాజిట్ చేసినట్లైతే ఏ రాజకీయ పార్టీకీ చెల్లింపులు జరగవని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. భారతీయ పౌరులు లేదా దేశంలోని సంస్థలు మాత్రమే ఈ బాండ్లను కొనుగోలు చేయగలవు. రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలు, గత లోక్‌సభ లేదా అసెంబ్లీ ఎన్నికల్లో ఒక శాతానికి తక్కువ కాకుండా ఓట్లు సాధించిన పార్టీలు మాత్రమే ఎన్నికల బాండ్ల ద్వారా నిధులు అందుకునేందుకు అర్హత గలవి.

కేజ్రీవాల్ కేబినెట్‌లో భారీ మార్పులు

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేబినెట్‌లో శుక్రవారం భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆప్ నేత అతిషికి అదనంగా ఆర్థికం, ప్రణాళిక, రెవిన్యూ శాఖల బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం అతిషి విద్యుత్, విద్య, ఆర్ట్, సాంస్కృతిక మరియు భాష, పర్యాటకం, ఉన్నత విద్య, శిక్షణ మరియు సాంకేతిక విద్య, ప్రజా సంబంధాల శాఖలను నిర్వహిస్తున్నారు. అదనపు శాఖలతో కలిపి అతిషి వద్ద ఉన్న పోర్ట్‌పోలియోల సంఖ్య 10కి చేరింది. ఈ ఏడాది మార్చిలో మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లు మంత్రి పదవులకు రాజీనామా చేయడంతో.. అతిషి, సౌరభ్ భరద్వాజ్‌లను ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తన క్యాబినెట్‌లోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

మీ కోసం

ఇంట్లో చిన్నపిల్లలు ఉన్నవారు ఇంటి ఫ్లోర్‌ను ముందుగా వేడినీళ్లతో శుభ్రం చేయాలి. తర్వాత నూలు వస్త్రంతో లేదా స్పాంజ్‌తో తుడవాలి. అప్పడే క్రిములు తొలగి రోగాలు రావు.

జీవన సౌరభం

జీవితంలో ప్రతిరోజూ నిన్నటి కన్నా ఎక్కువ విషయాలు నేర్చుకుంటూ ఉండాలి.

బడికి పోతాము

బడి ఈడు పిల్లలం
మేము బడికి పోతాము
పలక బలపం పట్టుకొని
అక్షరాలను నేర్చేస్తాము
గుణింతాలు చక్కగా నేర్చి
పదాలు అన్ని చెప్పేస్తాము

గేయాలను పాడుకుంటూ
ఆనందంగా గడిపేస్తాము
పదం పదం కలుపుకుంటూ
వాక్యాలను నిర్మిస్తాము

పాఠాలలో బొమ్మలు చూస్తూ
వాటి గురించి మాట్లాడేస్తాము
గురువులు చెప్పే తరగతులన్నీ
శ్రద్ధగా వింటాము

ఇంటి పనిని చక్కగా చేస్తూ
క్రమశిక్షణగా పయనిస్తాము
చదువుల ఒడిలో చక్కగా ఉంటాం.
విజ్ఞానం పెంచుకుంటాం

బడికి పోతాము
మేము బడికి పోతాము
చదువుల గుడిలో అన్నీ నేర్చి
భవితను చక్కగా తీర్చిదిద్దుకుంటాము!

- మొర్రి గోపి
88978 82202



చుక్కలు కలపండి

చిన్నారులూ, ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ

- ఎస్. సూర్యతేజ ఆచారి, 9వ తరగతి, ఎం. తిమ్మాపురం ఆదర్శ పాఠశాల, మహానంది, నంద్యాల జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అవమానించిన చోటే గెలిచి ...

ట్రాన్స్ జెండర్లను సమాజం చాలా చిన్నచూపు చూస్తుంది. వారిపట్ల చూపే ఏహ్య భావం వారిలో న్యూనతాభావానికి లోనయ్యేలా చేస్తుంది. దాంతో ఎక్కువ మంది బిక్షాటన వైపు నడుస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో కొంత మార్పు వస్తోంది. ఆత్మగౌరవంతో చదువుకొని, ఉన్నతస్థాయికి చేరుకుని గుర్తింపు సంపాదిస్తున్నారు. అటువంటి కోవకే చెందుతారు ఛవి. తనని చూసి అవమానించిన వారే ఇప్పుడు గౌరవిస్తున్నారు. చావు వరకూ వెళ్లిన ఆమె ధైర్యంగా వేసిన అడుగే తనని ఉన్నత అధికారుల చేత ప్రశంసలు అందుకునేలా చేసింది. ఛవి జీవితంలో సాధించిన విజయాన్ని తన మాటల్లో....

"మాది ఒడిశాలో ధెంకనల్ జిల్లాలోని బన్మాలి ప్రసాద్ గ్రామం. పేద కుటుంబం. అమ్మ, నాన్నలకు నేను ఒక్కదాన్ని. అబ్బాయినని బాగా చూసుకున్నారు. పదకొండేళ్ల వయస్సులో నా శరీరంలో మార్పులు మొదలయ్యాయి. నాకు ఏమీ అర్థమయ్యేది కాదు. ఎవరికైనా చెప్పాలన్నా భయమేసింది. నాన్న నా ప్రవర్తన చూసి చీదరించుకునేవాడు. ఏడ్చేవాడిని. దాంతో అమ్మ నన్ను దగ్గరకు తీసుకుని ఓదార్చేది. టీవీల్లో హీరోయిన్లను చూసి వారిలా కనిపించాలని మేకప్ వేసుకునేవాడిని. వారిలా డైలాగులు చెప్పేవాడిని. చీరకట్టుకుని, తోటి అమ్మాయిలతో కలిసి ఆడుకునేవాడిని. అది చూసి నాన్నకు బాగా కోపం వచ్చి కొట్టారు. బయటకు గెంటేసే పరిస్థితి వచ్చింది. కాని అమ్మ అడ్డుకుంది. అసలు నాలో ఏం జరుగుతుందో నాకే అర్థం అయ్యేది కాదు. పిచ్చిపట్టినట్లు అనిపించేది. నా మానసిక పరిస్థితి అమ్మ అర్థం చేసుకుని, అమ్మాయిల వస్త్రాలు తీసుకొచ్చి ఆడపిల్లలా నన్ను మార్చింది. అప్పుడు నాకు మా అమ్మ ఆశాకిరణంగా కనిపించింది.

అమ్మా, నాన్నల మరణం

కొంచెం పెద్దయ్యాక నా చుట్టూ ఉన్న జనం నన్ను ఎగతాళి చేయడం ప్రారంభించారు. నా కుటుంబాన్ని అవమానకరంగా మాట్లాడారు. దూషించారు. ఒక రకంగా వెలివేశారు. దాంతో అమ్మ తట్టుకోలేక పోయింది. గుండెపోటుతో మరణించింది. దాంతో నాన్న మరో పెళ్లి చేసుకున్నారు. ఆమె నన్ను ఇబ్బందులు పెట్టింది. భరించలేక ఏడ్చేదాన్ని. అది చూసి నాన్న బాధతో కుంగిపోయారు. రెండు సంవత్సరాలకు ఆయనా చనిపోయారు. ఇదే అదునుగా మారు తల్లి నన్ను ఇంట్లో నుంచి బయటకు నెట్టింది. ఎనిమిదో తరగతికే నా చదువు ఆగిపోయింది. పొట్టకూటి కోసం కూలి పనులకు వెళ్లా. అక్కడా పనివాళ్లు నన్ను పేరుతో పిలవకుండా అవమానకరంగా పిలిచి ఏడిపించేవాళ్లు. ఎందుకు బతుకుతున్నానో తెలియక ఏడ్చేదాన్ని. చుట్టూ ఉన్న వాళ్ల మాటలు భరించలేక చనిపోదాం అని నిర్ణయించుకుని దెంకనల్ రైల్వే స్టేషన్‌కి వచ్చా. కన్నీళ్లతో చూసిన ఓ తల్లి నా దగ్గరకు వచ్చింది. నా తల నిమిరి ఎందుకు ఏడుస్తున్నావు? అని మా అమ్మలా అడిగింది. నా పరిస్థితి అంతా చెప్పా. అప్పుడు ఆమె 'జీవితం అంటే ఇదేనమ్మా. ఏం జరిగినా స్వీకరించాలి. భయాలన్నీ వదిలిపెట్టి ధైర్యంగా ముందుకు నడవాలి. సమస్యలను ఎదుర్కోవాలి. చనిపోవాలనుకోవడం తప్పు. స్వయంగా నువ్వు స్వంత పని చేసుకొని బతుకు' అని చెప్పింది. ఆమె మాటలు కొండత బలాన్ని ఇచ్చాయి. ఎక్కడైతే అవమానాలు పడ్డానో... అక్కడికే తిరిగి వచ్చా.

స్వయం సహాయక బృందంతో ...

మునిసిపాలిటీల్లో చెత్తను సేకరించే కాంట్రాక్టు పని ఒప్పుకున్నా. వాటిలో ప్లాస్టిక్‌ను, వ్యర్థాలను వేరుచేసే పనిని 'బుద్ధి దేయ్ సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్' పేరుతో స్వయం సహాయక సంస్థను ప్రారంభించా. అందులో నాలాగే ఇబ్బందులు పడ్డ ఐదుగురు ట్రాన్స్‌జండర్లకు ఉపాధి కల్పించా. వారితో ఈ పని మొదలుపెట్టా. దాంతో కొన్నేళ్లకు మునిసిపాలిటీ నుంచి ఓ పెద్ద కాంట్రాక్టు వచ్చింది. ఆదాయమూ కనిపించింది. మేము చేస్తున్న ఈ కృషిని గుర్తించి ప్రభుత్వ అధికారులు ఇందులోనే ఉద్యోగ అవకాశం కల్పించారు. వ్యర్థ పదార్థాల శుద్ధి కర్మాగారం అయిన మహిసాపత్ వెల్త్ సెంటర్‌లో మాకు ఉద్యోగాలు లభించాయి. నా ప్లాంట్‌కు ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తున్నా, వ్యర్థ పదార్థాల నిర్వహణ ప్రక్రియలను పర్యవేక్షిస్తూ వ్యర్థాలను సంపదగా మారుస్తా. కార్యాలయంలో మా అంకితభావం, సమన్వయం గుర్తించి అధికారులు ప్రశంసించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సోషియో-స్పెసిఫిక్ ఆర్గనైజేషన్ నుంచి, దెంకనల్‌లోని మోడల్ డిస్ట్రిక్ట్ డిసేబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ నుంచి అవార్డుతో సత్కరించారు.

ఎక్కడైతే అవమానాలు ఎదుర్కొన్నానో అక్కడ నుంచే అభివృద్ధి చెందడం మొదలుపెట్టా. చివరికి గెలిచా. అందరూ నా దగ్గరకు వచ్చి ఫొటోలు దిగుతుంటే ఎంతో గర్వంగా ఉంది. మాకు మామూలు మనుషుల్లాగే బతకాలని ఉంటుంది. కానీ, సమాజంలో ట్రాన్స్‌జెండర్స్‌మని దూరం పెడుతుంది. అసలు ఈ మార్పుకు తొలి అడుగు ఇంట్లోనే పడాలి. పిల్లలు తమ లైంగిక, జెండర్ అస్తిత్వాన్ని బయటపెట్టినప్పుడు మొదట భయపడినా, తరువాత అంగీకరించాలి. అక్కున చేర్చుకోవాలి. అప్పుడే మాలాంటి వారికి మానసికస్థైర్యం కలుగుతుంది'. అంటారు ఛవి.

ఇవి థైరాయిడ్ లక్షణాలే!

దేశంలో ఎక్కువగా థైరాయిడ్‌తో బాధపడుతోంది మహిళలే అని వైద్య నిపుణులు అంటున్నారు. అందుకు కారణం వెంటనే దీని లక్షణాలను గుర్తించకపోవడమే. అసలు థైరాయిడ్ సమస్య వచ్చినప్పుడు శరీరంలో ఎటువంటి మార్పులు వస్తాయో తెలుసుకుంటే మంచిది. వెంటనే పరీక్షలు చేయించుకుని తగిన వైద్యం, మందులు తీసుకోవచ్చు.

- థైరాయిడ్ అనేది గొంతులో ఉండే ఒక గ్రంథి. ఇది టీ3, టీ4, టీహెచ్ఎస్ అనే హార్మోన్లను ఉత్పత్తిచేస్తుంది. ఈ గ్రంథి సరిగా పనిచేయకపోతే బరువు పెరగడం, జుట్టు రాలిపోవడం, తీవ్రమైన అలసట, శరీరం వెంటనే డిప్రెషన్ అవుతూ ఉంటుంది.
- గర్భం దాల్చకపోవడం, అబార్షన్లు కావడం, తీవ్ర రక్తస్రావం, మెనోపాజ్ సమయంలోనూ హార్మోన్లలో మార్పులు వస్తాయి. దీని కారణంగా థైరాయిడ్ గ్రంథి ప్రభావితం అవుతుంది. 30 ఏళ్లు దాటిన తరువాత ప్రతి అయిదేళ్లకొకసారి థైరాయిడ్ పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.
- హైపర్ థైరాయిడ్ లక్షణాలు: ఆకలి ఎక్కువ అవ్వడం, బరువు తగ్గడం, చెమటలు ఎక్కువ పట్టడం, చిరాకు, స్థిమితం లేకపోవడం, నిద్ర లేమి, నీరసం, ఎక్కువసార్లు విరేచనం అవ్వడం, నెలసరిలో రక్తస్రావం తక్కువగా అవ్వడం, వేడిని తట్టుకోలేక పోవడం, గొంతు ముందు వాపు, గుండె దడ అనిపించడం, కళ్ళు పెద్దవిగా అవ్వడం, చేతులు వణకడం వంటివి కనిపిస్తుంటాయి. అందుకే సరైన సమయంలో థైరాయిడ్ టెస్ట్ చేయించుకోవడం ద్వారా తీవ్ర అనారోగ్యానికి లోను కాకుండా జాగ్రత్త పడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

మనవరాలి పేరు ... క్లింకారా

హీరో రామ్‌చరణ్, ఉపాసన దంపతులు జూన్ 20న తల్లిదండ్రులయ్యారు. ఉపాసన పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. శుక్రవారం రోజున బారసాల వేడుక వైభవంగా జరిగింది. కాగా చిరంజీవి మనవరాలి పేరును ప్రకటించారు. క్లింకారా కొణిదెల అనే పేరును నామకరణం చేసినట్లు వెల్లడించాడు. "ఆ పేరు ప్రకృతి స్వరూపాన్ని, అమ్మవారి అత్యున్నత శక్తిని సూచిస్తుంది. మా చిన్న యువరాణి ఇలాంటి లక్షణాలతో ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను." అని చిరు ట్వీట్ చేశారు.

'బ్రో' టీజర్

పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'బ్రో'. వినోదయ్ సీతమ్ రీమేక్‌గా వస్తున్న ఈ చిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా మేకర్స్ టీజర్ విడుదల చేశారు. టైమ్ లైన్ విజువల్స్‌తో చిత్రాన్ని తెరకెక్కించారు. పవన్ కళ్యాణ్ స్టైలిష్ ఎంట్రీతో సాయిధరమ్ తేజ్ జీవితంలో మలుపులు చోటుచేసుకునేలా చూపించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. రోహిణి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, సుబ్బరాజు, రాజా చెంబోలు ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

నరేష్ కొత్త చిత్రం

హీరో అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా తాను తీస్తున్న కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. ఈ సందర్భంగా కోస్టార్లు, పరిశ్రమ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోలో బతుకే సో బెటర్ ఫేం సుబ్బు మంగాదేవి 'ఎన్62' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నరేష్‌కు కథను వినిపించేందుకు జరిగిన సంఘటనలను ఓ వీడియో రూపంలో తీసి మేకర్స్ విడుదల చేశారు. అందులో పనిచేసే టెక్నీషియన్స్ టీం సభ్యులను పరిచయం చేశారు. మూర్ఖత్వంతో బతికే ఓ వ్యక్తి కథను చిత్రంగా తీయబోతున్నట్లు హింట్ ఇచ్చారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుట్ట తెరకెక్కిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు.

సురేష్ ప్రొడక్షన్స్ పంపిణీ



దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం 'కీడా కోలా'. టీజర్, ట్రైలర్ విడుదలై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హాస్య బ్రహ్మ బ్రహ్మానందం ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు స్టేట్స్‌లో దిగ్గజ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ వారు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నట్టుగా మేకర్స్ ప్రకటించారు. చిన్న దర్శక, నిర్మాతలు తీసిన చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేసేందుకు ముందుకు వచ్చినందుకు తమకు చాలా సంతోషంగా ఉందంటూ సోషల్‌మీడియా వేదికగా ట్వీట్ చేశారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల చేయనున్నారు. వివేక్ సాగర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. విజి సైన్మా వారు నిర్మాణం వహిస్తున్నారు.

ఓటీటీలోకి 'విమానం'

శివ ప్రసాద్ యానాల రచన, దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'విమానం'. సముద్ర ఖని, మాస్టర్ ధృవన్, మీరా జాస్మిన్, అనసూయ భరద్వాజ, రాహుల్ రామకృష్ణ, ధన్ రాజ్, నాన్ కడవుల్ రాజేంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం థియేటర్లలో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. జీ5 లో డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చినట్లు మేకర్స్ ప్రకటించారు. జీ స్టూడియోస్ తో కలిసి కిరణ్ కొర్రపాటి నిర్మించిన ఈ చిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందించారు.



వచ్చే ఏడాదిలో 'హౌస్‌ఫుల్' ఐదో పార్టు

హిందీ నటుడు అక్షయ్ కుమార్ తన కెరీర్‌లో సినిమాలు చేసినా.. హౌస్‌ఫుల్ సిరీస్ మాత్రం ఎప్పుడూ ప్రత్యేకమే! ఈ సిరీస్‌లో ఇప్పటివరకు నాలుగు భాగాలొచ్చాయి. మంచి విజయాలను అందుకున్నాయి. ఇక ఈ సిరీస్ నిర్మాత నదియావాలకు మంచి లాభాలు వచ్చాయి. దాంతో హౌస్‌ఫుల్ సిరీస్‌లో ఐదో పార్టును మేకర్స్ ప్రకటించారు. దోస్తానా, డ్రైవ్ వంటి బ్లాక్‌బస్టర్ సినిమాల దర్శకుడు తరుణ్ మన్సుఖాని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తయిపోయింది. త్వరలో సెట్స్ మీదకు కూడా వెళ్లనుంది. రితేష్ దేశ్‌ముఖ్ మరో ప్రధాన హీరోగా నటిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది దీపావళి సందర్భంగా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

కబడ్డీలో స్వర్ణం

ఫైనల్లో ఇరాన్‌పై గెలుపు
11వ ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్

బూసాన్(దక్షిణ కొరియా): 11వ ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్-2023 టైటిల్‌ను భారత్ కైవసం చేసుకుంది. శుక్రవారం జరిగిన ఫైనల్లో భారత్ 42-32పాయింట్ల తేడాతో ఇరాన్‌ను చిత్తుచేసింది. కెప్టెన్ పవన్ షెహ్రావత్ సూపర్-10 పాయింట్లు సాధించి భారతజట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో భారతజట్టుకు స్వర్ణ పతకం ఖాయమైంది. రౌండ్ రాబిన్ లీగ్‌లో జరుగుతున్న టోర్నీలో లీగ్ దశలోనూ భారతజట్టు ఇరాన్‌ను చిత్తుచేసిన సంగతి తెలిసిందే. రైడింగ్‌లో భారత ఆటగాళ్లు సత్తా చాటారు. దీంతో మ్యాచ్ ముగిసేవరకు భారతజట్టు ఆరునుంచి ఏడు పాయింట్లు ఆధిక్యతలోనూ నిలుస్తూ వచ్చింది. ఇక ఇరాన్ జట్టులో సయీద్, మొయిన్ అమీర్, మహ్మద్ రాణించారు. ఇరాన్ రైడర్ల దాడులను ప్రతిసారి భారత ఆటగాళ్లు సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. మ్యాచ్ మొత్తమ్మీద భారత్ మూడుసార్లు ఇరాన్‌జట్టును ఆలౌట్ చేసింది.

ఆస్ట్రేలియాకు ఆధిక్యత
ఇంగ్లండ్ 325ఆలౌట్

లండన్: యాషెస్ సిరీస్ రెండోటెస్ట్‌లోనూ ఆస్ట్రేలియా జట్టు పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 416పరుగులకు ఆలౌటైన ఆస్ట్రేలియా.. అనంతరం ఇంగ్లండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 325పరుగులకే పరిమితం చేసింది. దీంతో ఆస్ట్రేలియా జట్టుకు 91పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు వర్షం కారణంగా మ్యాచ్ నిలిచే సమయానికి 45.4ఓవర్లలో 2వికెట్ల నష్టానికి 130పరుగులు చేసింది. దీంతో ఆసీస్‌కు ఇప్పటికే 321పరుగుల ఆధిక్యత లభించినట్లైంది. ఓవర్‌నైట్ స్కోర్ 4వికెట్ల నష్టానికి 278పరుగులతో శుక్రవారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఇంగ్లండ్ జట్టు మరో 47పరుగులు జతచేసి 6వికెట్లను చేజార్చుకుంది. స్టార్క్‌కు మూడు, హేజిల్‌వుడ్, హెడ్‌కు రెండేసి, కమిన్స్, లియన్, గ్రీన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

విండీస్ కెప్టెన్‌గా బ్రాత్‌వైట్
భారత్‌తో టెస్ట్ సిరీస్‌కు జట్టును ప్రకటించిన కరేబియన్ బోర్డు

ఆంటిగ్వా: రెడ్ బాల్ స్పెషలిస్ట్ బ్యాటర్ క్రెగ్ బ్రాత్‌వైట్ వెస్టిండీస్ జట్టు కెప్టెన్‌గా మరోసారి ఎన్నికయ్యాడు. భారత్‌తో టెస్ట్ సిరీస్‌కు క్రికెట్ వెస్టిండీస్(సిడబ్ల్యుఐ) శుక్రవారం 18మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ప్రకటించింది. ఆంటిగ్వాకు చెందిన బ్రాత్‌వైట్ సారథ్యంలోని విండీస్ జట్టు భారత్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడనుంది. జింబాబ్వేలో జరుగుతు ఐసిసి వన్డే ప్రపంచకప్ అర్హత టోర్నీలో ఆడుతున్న హోల్డర్, జోసెఫ్, మయర్స్ స్థానంలో హోడ్జ్, అథన్జె, మెక్ అలెస్టర్‌లకు విండీస్ బోర్డు చోటు కల్పించింది. ఇరుజట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌జులై 12నుంచి ప్రారంభం కానుంది. జులై 12నుంచి డొమినిక వేదికగా తొలిటెస్ట్, జులై 20నుంచి ట్రినిడాడ్ వేదికగా రెండోటెస్ట్ జరగనుంది. టెస్ట్ సిరీస్ ముగిసిన పిమ్మట ఇరుజట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జులై 27నుంచి, ఐదు టి20ల సిరీస్ ఆగస్టు 3నుంచి ప్రారంభం కానున్నాయి.

టెస్ట్ జట్టు: బ్రాత్‌వైట్(కెప్టెన్), అలిక్ అథనజె, బ్లాక్‌వుడ్, బోనర్, చంద్రపాల్, కార్న్‌వాల్, జోషువా-డిసిల్వ, గాబ్రియేల్, హోడ్జ్, జోర్డాన్, మెక్‌అలెస్టర్, మెకెన్జి, మిండ్లే, ఫిలిప్, రీఫెర్, కీమర్ రోచ్, సెలెస్, వారికన్.

లంకకు చెమటలు పట్టించిన నెదర్లాండ్స్
ఐసిసి వన్డే ప్రపంచకప్ అర్హత టోర్నీ

హరారే: ఐసిసి వన్డే ప్రపంచకప్ టోర్నీ సూపర్-6లో నెదర్లాండ్స్ జట్టు మాజీ ఛాంపియన్ శ్రీలంకకు చెమటలు పట్టించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను 213పరుగులకే పరిమితం చేసిన నెదర్లాండ్స్ ఛేదనలో గెలుపు తీరాలకు చేరి 21పరుగుల దూరంలో నిలిచి ఆలౌటైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు 34 పరుగులకే 4వికెట్లు, 131పరుగులకే 7వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో మిడిలార్డర్ బ్యాటర్ ధనుంజయ(93) స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్ ఆడాడు.లోయర్ ఆర్డర్స్ బ్యాటర్స్ హసరంగ(20), తీక్షణ(28)తో కలిసి జట్టు స్కోర్‌బోర్డును పెంచాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ కుమార(2) త్వరగా పెవీలియన్‌కు చేరడంతో శ్రీలంక జట్టు 47.4ఓవర్లలో 213పరుగులకు కుప్పకూలింది. వాన్ బీక్, లీడేకు మూడేసి, జుల్ఫికర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో నెదర్లాండ్స్ ఓపెనర్లు నిరాశపరిచినా.. బెర్రెసి(52), లీడే(41), ఎడ్వర్డ్(61) రాణించడంతో ఓ దశలో లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. ఈ ముగ్గురు ఔటయ్యాక నెదర్లాండ్స్ లోయర్స్ ఆర్డర్ బ్యాటర్స్ పెవీలియన్‌కు క్యూ కట్టారు. దీంతో నెదర్లాండ్స్ జట్టు 40ఓవర్లలో 192పరుగులకు ఆలౌటైంది. తీక్షణకు మూడు, హసరంగకు రెండు, కుమార, మధుశంక, శనకకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ధనుంజయకు లభించింది. మరో మ్యాచ్‌లో ఐర్లాండ్ జట్టు 6వికెట్ల తేడాతో అమెరికాను ఓడించి 7వ స్థానానికి పరిమితమైంది. అమెరికా 42.4ఓవర్లలో 196పరుగులకు ఆలౌట్ కాగా.. ఐర్లాండ్ జట్టు 34.2ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 197పరుగులు చేసి గెలిచింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68